
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

20-10-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 260, పేజీలు : 12 వెల : 6.50


## బాణాసంచాపై ఢిల్లీలో నిషేధం

9లో

## ఎన్నికల నిర్వహణలో అవకతవకలు: శశిథరూర్



బుధవారం ఖర్గేను అభినందిస్తున్న సోనియాగాంధీ

# ఖర్గేకే కాంగ్రెస్ పగ్గాలు

### 24 యేళ్ల తర్వాత మళ్లీ గాంధీయేతరునికి పార్టీ నాయకత్వం

### అభినందించిన సోనియా, రాహుల్

### ఖర్గే ఓట్లు-7897, శశిథరూర్-1072

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఊహించిందే జరిగింది. ఎఐసిసి ఎన్నికల్లో మల్లిఖార్జున ఖర్గే విజయం సాధించారు. నేడు కౌంటింగ్ అనంతరం వెలువడిన ఫలితాల్లో మల్లిఖార్జున ఖర్గేకు 7897 ఓట్లు రాగా శశిథరూర్‌కు 1072 ఓట్లు వచ్చాయి. దీంతో మల్లిఖార్జున ఖర్గే 6800 ఓట్ల మెజారిటీ సాధించారు. మొత్తం ఓట్లలో 415 చెల్లనివిగా అధికారులు గుర్తించారు. ఈ గెలుపుతో కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్లికార్జునఖర్గే వ్యవహ ≫2

## వివేకా హత్యకేసు విచారణ వేరే రాష్ట్రానికి బదలీ!

11లో



### అధికారం రాగానే ఏపికి

# ప్రత్యేక హోదా

### జోడో యాత్రలో రాహుల్ హామీ

**కర్నూలు,అక్టోబరు 19,ప్రభాతవార్త బ్యూరో :** కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని రాహుల్‌గాంధీ చెప్పారు. రాహుల్ జోడో యాత్ర కర్నూలు జిల్లాలో కొనసాగింది. ఆదోని నియోజకవర్గంలో రెండవ రోజు రాహుల్ పాదయాత్ర చాగి గ్రామం నుండి ప్రారంభమై ఆదోని చేరుకున్న రాహుల్ ఆదోనిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో విలేకర్లతో మాట్లాడారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టినవెంటనే రాష్ట్ర పునర్విభజన చట్టాలను అమలు ≫2

# ఆహారంపై అప్రమత్తం

### అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీచేసే ఆహారంపై నిఘా

### 1నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా పౌష్టికాహారం: సిఎం జగన్

### 57 వేల మంది సూపర్‌వైజర్లకు సెల్‌ఫోన్ల పంపిణి



**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యత, పౌష్టికతల విషయంలో కచ్చితంగా ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు. అంగన్‌వాడీల్లో నాడు,నేడు ద్వారా సమగ్రాభివృద్ధి చేయాలన్నారు. పాఠశాల విద్యా శాఖతో కలిసి స్త్రీ,శిశు సంక్షేమ శాఖలు సమన్వయం కావాలన్నారు. పిల్లలకు అందించే ఆహారం విషయంలో ఎటువంటి లోటుపాట్లు జరిగినా, నిర్దేశిత సమయంలో వారికి అందించకున్నా తీవ్రంగా పరిగణిస్తామని స్పష్టం చేసారు. మహిళా, శిశు సంక్షేమశాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి బుధవారం తన వ్యక్తిగత కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీలకు, సూపర్‌వైజర్లకు 57వేల మందికి సెల్‌ఫోన్ పంపిణీ కార్యక్రమాన్ని సీఎం జగన్ ప్రారంభించారు. గర్భిణీలు, బాలింతలు, ఆరు ఏళ్లలోపు పిల్లలకు అందించే పౌష్టికాహారం, ఇతర సేవలను మరింత సమర్ధవంతంగా అమలు చేయడం కోసం. సమగ్ర పర్యవేక్షణ కోసం అంగన్‌వాడీ సెంటర్లకు వర్కింగ్ సూపర్ వైజర్లుకు సెల్ ఫోన్లు అందిస్తారు.

ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ ప్రతి రోజు నిర్దేశించుకున్న ప్రమాణాల ప్రకారం ఆహారం అందుతుందా? లేదా? అన్న దానిపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులకు తెలిపారు. ఇందుకు కోసం దశాబ్దకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సూపర్‌వైజర్ల నియామకాలను ప్రారంభించినట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు ఈ పోస్టుల భర్తీని కోర్టుల ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేసారని ప్రస్తావించారు. వీలైనంత త్వరగా ఈ పోస్టులను భర్తీ పూర్తి చేయాలన్నారు. బాలింతలు, గర్భవతుల్లో రక్తహీనత, చిన్నారుల్లో పౌష్టికాహారం లోపం నివారించడానికి ప్రభుత్వం ≫2

### సిఎస్ సమీర్‌శర్మకు

# అస్వస్థత

### ఇన్‌ఛార్జి సిఎస్‌గా విజయానంద్

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) డాక్టర్ సమీర్ శర్మ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హృద్రోగ సమస్యతో ఆయన అనారోగ్యానికి గురయ్యారు. దాంతో ఆయన హైదారాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. చికిత్స నిర్వహించిన అనంతరం సీఎస్ సమీర శర్మ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. డిశ్చార్జ్ అయిన తరువాత సమీర్‌శర్మ విధుల్లో చేరతారని ప్రభుత్వ వర్గాలు తెలిపారు. ఆయన ఆరోగ్యం పట్ల సిఎం జగన్ ఆరా తీసినట్లు సమాచారం. ≫2



నాదెండ్ల గ్రామంలో రైతులు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న చంద్రబాబు

### జగన్ పాలనలో

# దగాపడ్డ రైతు

### పవన్‌కల్యాణ్‌కు విశాఖ వెళ్లే హక్కు లేదా?

### ప్రభుత్వ అక్రమ కేసులకు భయపడేది లేదు

### పల్నాడు జిల్లా పర్యటనలో చంద్రబాబు

**నాదెండ్ల (పల్నాడుజిల్లా),అక్టోబరు19,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతిపక్షాలు, విమర్శించేవారిపై కేసులు పెట్టే శ్రద్ధరాష్ట్రంలో అన్ని విధాలా నష్టపోయిన రైతులను ఆదుకోవటంలో లేదని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. బుధవారం చిలకలూరిపేట నియోజకవర్గంలోని నాదెండ్ల మండలంలో ఇటీవలకురుస్తున్న బారీవర్షాలకు దెబ్బతిన్న పత్తిపంటను, మిరపపంటను పరిశీలిం ≫2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Offer includes consumer offer, retail support, exchange bonus, and corporate/ ISL offer (wherever applicable). Finance scheme details mentioned in the advertisement are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. *Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Black glass shade on the vehicle is due to lighting effect. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer valid till 31st October 2022.

## వచ్చే ఎన్నికల్లో మంత్రులు కొట్టు, కారుమూరి గెలిస్తే

# రాజకీయాల నుంచి తప్పుకుంటా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు

### జడ్పీ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు సవాల్

**తాడేపల్లిగూడెం,అక్టోబరు 19, ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు కొట్టు సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావులు వచ్చే ఎన్నికల్లో గెలిస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని తెలుగుదేశం పార్టీ నాయకుడు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు సవాల్ విసిరారు. తాడేపల్లిగూడెం నుంచి ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి కొట్టు సత్యనారాయణ, తణుకు నుంచి ఎమ్మెల్యేగా ఉన్న మరో మంత్రి కారుమూరి నాగేశ్వరరావులు వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోను గెలిచే అవకాశాలే లేవన్నారు. అంతే కాకుండా 25 వేలకు పైగా ఓట్లు తేడాతో ఈ ఇద్దరు మంత్రులు ఓడిపోతారని బాపిరాజు జోస్యం చెప్పారు. లేనిపక్షంలో తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి వైదొలగుతానని టిడిపికి చెందిన మాజీ జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు ప్రకటించారు.

స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి తో కలిసి బాపిరాజు బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 4వ తేదీన అమరావతి రైతులు మహా పాదయాత్ర తాడేపల్లిగూడెం వచ్చిన సందర్భంలో తాను అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తనపై వైకాపా అధికార దుర్వినియోగానికి పాల్పడి తప్పుడు కేసులు బనాయించిందన్నారు. తానేమీ ఎవరినీ అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్‌తో దుర్భాషలాడ లేదన్నారు. జిల్లాలో ఏలూరు, దెందులూరు, గోపాలపురం నియోజకవర్గాలలో అమరావతి రైతుల మహా పాదయాత్ర ఎంతో శాంతియుతంగా జరిగిందని, ఆ నియోజకవర్గాలలో వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు ఎటువంటి వ్యతిరేక బ్యానర్లు ప్రదర్శించలేదన్నారు. తాడేపల్లిగూడెం వచ్చేసరికి ఇక్కడ ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాత్రం ముఖ్యమంత్రి జగన్ మెప్పు కోసం రైతుల మహా పాదయాత్రకు వ్యతిరేకంగా బ్యానర్లు కట్టి, నల్ల బెలూన్లు ఎగరవేయించి నిరసన వ్యక్తం చేయడంతో తాము మాట్లాడవలసి వచ్చిందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా నందమూరు గ్రామంలో వరద బాధితుల పునరావాస కేంద్రంలో బాధితులకు సేవలందించే విషయంలోను కొట్టు సత్యనారాయణ అక్కడకు వెళ్లి సేవలందిస్తున్న టిడిపి కార్యకర్తల పై దుర్భాషలాడి దురుసుగా ప్రవర్తించడంతో అప్పటి కలెక్టర్ స్వయంగా వచ్చి కేసు నమోదు చేయాలని ఆదేశించడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారన్నారు. ఆ సమయంలో జడ్పీ చైర్మన్ గా ఉన్న తాను అప్పటి పోలీసు అధికారులతో మాట్లాడి కేసు లేకుండా చేశానన్నారు. తాము ఎప్పుడు కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదన్నారు.

కాని ఇప్పుడు వైఎస్సార్సీ ప్రభుత్వంలో మాత్రం తమపై తప్పుడు కేసులు బనాయించి వేధిస్తున్నారన్నారు. ఎలాంటి కేసులకు భయపడేది లేదని, మరింత పోరాట పటిమను ప్రదర్శిస్తామన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ గతంలో కొట్టు సత్యనారాయణ పై కేసులు ఉపసంహరించుకుని తాము ఎంతో విజ్ఞతను ప్రదర్శించామని, మరి ఇప్పుడు బాపిరాజు పై పెట్టిన కేసులు విషయంలో విజ్ఞత ప్రదర్శిస్తారో లేక మూర్ఖత్వాన్ని చాటుకుంటారో వారి విచక్షణకే వదిలేస్తున్నామన్నారు.

రాజకీయాల్లో ప్రత్యర్థులమే కాని, శత్రువులంకాదని ఈ విషయాన్ని గ్రహిస్తే బాగుంటుందన్నారు. అలా కాకుండా ప్రత్యర్థులను శత్రువులుగా భావిస్తే వారిపతనం ప్రారంభ మయినట్లేనన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ కేసులకు భయపడేది లేదని, రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం ఎంతవరకైనా పోరాడతామని, ఎన్ని కేసులు అయినా ఎదుర్కొంటామన్నారు.



## భక్తులకు ఆహ్లాదకరంగా ఉద్యానవనాలు

### టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల, అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకు వచ్చే భక్తులకు మరింత ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుక ఉద్యాన వనాలను అభివృద్ధిచేసి పూర్వ వైభవం తీసుకు వస్తున్నట్లు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలో పలు ప్రాంతాల్లో దాతల సహకారంతో జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద ఉన్న గీతోపదేశం పార్కు, జిఎన్‌సి నుంచి బస్టాండ్ వరకు రోడ్డుకు కుడివైపు గల పార్కు, శంఖుమిట్టవద్ద నామాలపార్కు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1 లోపల, పద్మావతి విశ్రాంతి గృహం వద్ద రంగురంగుల పుష్పాలు, పచ్చని మొక్కలతో చక్కగా పార్కులను అభివృద్ధి చేశామన్నారు. స్పెషల్‌టైప్, నారాయణగిరిలో రెండు నెలల్లో ఉద్యానవనాలను పూర్తిగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. తిరుమల అటవీప్రాంతంలో అకేషియా చెట్ల స్థానంలో సాంప్రదాయ మొక్కలు పెంచాలని, ఔటర్ రింగు రోడ్డులో మొక్కల పెంపకం చేపట్టాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా నోడల్ గోశాలలను అభివృద్ధి చేయాలని ఇఓ ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. భక్తులకు మెరుగైన సేవలందించే దిశగా పనిచేయాలన్నారు.

# వెంకన్నకు విరాళాల వెల్లువ



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల దేవుడు...వడ్డీకాసుల వెంకన్నకు దాతలు తమ ఇష్టానుసారంగా, ఆత్మసంతృప్తిగా విరాళాల రూపంలో ఇచ్చే కానుకలు వెల్లువెత్తుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న అనేక పథకాలు,ట్రస్ట్‌లకు దేశవిదేశాల్లోని భక్తులు ఏదో ఒకరూపంలో విరాళాలు అందజేస్తున్నారు. ఏటా కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరుని వార్షిక ఆదాయం 3వేలకోట్లరూపాయలు పైమాటగానే ఉంటుంది. ఇది స్వామివారి హుండీద్వారా 1300కోట్ల రూపాయలు, ప్రసాదాల విక్రయాల ద్వారా మరో వెయ్యికోట్ల రూపాయల వరకు ఉంటుంది. ఇవిగాక అదనంగా పలురకాల ట్రస్ట్‌లకు దాతలు విరాళాల రూపంలో ప్రత్యేకంగా అందిస్తున్నారు. ఇలా గత సెప్టెంబర్‌నెలలో మాత్రమే దేవదేవుడు వెంకన్నకు వచ్చినవిరాళాలు రికార్డు స్థాయిలో వచ్చాయి. గతనెలలోనే విరాళాల వెల్లువ చేరడం విశేషం. సెప్టెంబర్‌నెలలో తమిళనాడు చెన్నైకు చెందిన సుబీనాబాను, అబ్దుల్‌ఘనీ దంపతులు 1.02కోట్ల రూపాయలు కానుకలు విరాళంగా అందించారు. విరాళాల చెక్కును దాతలు టిటిడి ఇ ఓ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. శ్రీవారికి టయోటా రైడర్ హైబ్రీడ్ పెట్రోల్, బ్యాటరీతో నడిచే 19లక్షల విలువైన కారును నెల్లూరుజిల్లాకు చెందిన హర్షటయోటాసంస్థ ఎండి హర్షవర్ధన్ అందించారు. హైదరాబాద్‌కు చెందిన దాత వెల్లంకి రాజరాజేశ్వరి దేవి విద్యా దానం, అన్నప్రసాదం, గోసంరక్షణ ట్రస్టులకు 15,1,116లక్షల రూపాయలు విరాళమిచ్చారు. టిటిడి బోర్డు సభ్యుడు నందకుమార్ 27లక్షలు విలువైన కారునువిరాళంగా ఇచ్చారు. అమెరికాకు చెందిన దేగావినోద్‌కుమార్, దేగా రాధిక రెడ్డిలు స్విమ్స్‌పథకానికి కోటి రూపాయలు విరాళమిచ్చారు. ఇంకా పలువురు ప్రముఖులు దాతలు ఏడుకొండలదేవునికి విరాళాలందించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

### పిల్లల సంరక్షణ సెలవులు పొడిగింపు

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు పిల్లల సంరక్షణ శెలవులను పొడిగించింది.ఇప్పటి వరకు 60 రోజులున్న ఈ వెలవులను 180 రోజులకు పెంచుతున్నట్లు ప్రకటించింది.అయితే ఈ సెలవులను వరుసగా కాకుండా పది విడతల్లో వినియోగించుకోవాలని స్పష్టం చేసింది.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఉద్యోగులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.పిల్లల పెంపక సమయంలోను, వారికి ఆరోగ్య విషయంలో సమస్యలు ఎదురైన సమయాల్లోను ఈ శెలవులు ఉద్యోగులకు ఉపయోగపడతాయి.ఇవి వేతనం కూడిన శెలవులని సమాచారం.పిల్లల సంరక్షణ శెలవులు పెంచాలని ఉద్యోగులు సుదీర్ఘకాలం నుంచి డిమాండ్ చేస్తున్నారు.60శెలవులే ఉండటం వలన వివిధ సందర్భాల్లో పిల్లల సంరక్షణకు తగిన అవకాశాలు లేకుండా ఇబ్బంది పడుతున్నట్లు వారు ఆ సందర్భంలో పేర్కొన్నారు.ఈ క్రమంలో పిల్లల సంరక్షణ శెలవులను 180 రోజులకు ప్రభుత్వం పెంచింది.

## తిరుపతిలో తమిళనాడు భక్తుడి హత్య

**తిరుమల, అక్టోబరు 19ప్రభాతవార్త ప్రతినిధి:** వెంకన్న దర్శనార్థం తిరుపతికి వచ్చిన ఇద్దరు భక్తుల మధ్య నెలకొన్న గొడవ ఓ భక్తుడి హత్యకు దారితీసింది. దూమపానం విషయంలో ఈ గొడవ ప్రాణాలు తీసింది. తమిళనాడు తంజావూరుకు చెందిన విఘ్నేశ్ ,మారయ్య తిరుపతికి చేరారు. తిరుపతి అలిపిరి పాత చెక్‌పోస్టు వద్ద మంగళవారం రాత్రి ఇద్దరూ బసచేశారు.అప్పటికే మద్యం మత్తులో మారయ్య బీడికోసం విఘ్నేశ్‌తో గొడవ పడ్డాడు. చిలికిచిలికి గాలివానలా ఇద్దరి మధ్య గొడవ పెరిగి బండరాయితో మారయ్య విఘ్నేశ్‌పై దాడిచేసి హతమార్చాడు. బుధవారం అలిపిరి పోలీసులు కేసు నమోదు చేశారు.

## 21న కేంద్ర మంత్రి శ్రీకాళహస్తి రాక

**శ్రీకాళహస్తి,అక్టోబరు 19 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి అతిధుల తాకిడి పెరుగుతుంది.ఈ నేపథ్యంలో దేశ నలుమూలల నుంచి అతిధుల తాకిడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి గాంచిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి శుక్రవారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సేవలో పాల్గొనన్నున్నట్లు శ్రీకాళహస్తి తహశీల్దార్ జరీనా బేగం, ఆలయ ఎసి మల్లికార్జున్ ప్రసాద్ ధృవీకరించారు.రాహుకాల సమయంలో ఆమె స్వామి అమ్మవార్లను దర్శించుకోనుటకు సమాచారం వచ్చింది. 2014లో ఎన్నికలకు ముందు స్వామి అమ్మవార్లను ప్రస్తుత ప్రధాని నరేంద్రమోదీ దర్శించుకున్నారు.

# మొదలైన కోడి కత్తి డ్రామాలు

### దాడికి గురైన వారిపై తిరిగి కేసులు

### నెల్లూరు జిల్లాలో దిగజారిపోతున్న పోలీసు వ్యవస్థ

### మాజీమంత్రి సోమిరెడ్డి, అబ్దుల్‌అజీజ్



బుధవారం విలేకరులతో మాట్లాడుతున్న మాజీమంత్రి సోమిరెడ్డి

**నెల్లూరు అక్టోబరు 19, ప్రభాతవార్త-వైద్యం:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిపై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయకుండా ఆయనపై దాడికి చేసిన వ్యక్తిని వదిలేసి దాడికి గురైన వ్యక్తికి తెలిసిన వారిపై కేసులు నమోదు చేయడం ఏమిటని ఇదంతా చూస్తూంటే గతంలో జగన్‌పై జరిగిన కోడికత్తి డ్రామా ఉదంతం గుర్తుకొస్తుందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్, నగర అధ్యక్షుడు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి విమర్శించారు. బుధవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు నగరంలో జిల్లా ఎస్పీ కార్యాలయంలో విజయరావుతో సోమిరెడ్డి, అబ్దుల్‌అజీజ్, కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డిలు భేటీ అయ్యారు. ఆయనకు నెల్లూరు రూరల్‌లో చోటు చేసుకున్న దాడులను గూర్చి వివరించారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ హరికుమార్ అనే వ్యక్తి గతంలో పడవల.సుధాపై దాడి చేసి తలపగలకొట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ దృశ్యాలు సిసి కెమెరాల్లో రికార్డ్ అయిందని దాంతో సుధా ఆ అక్రమ కేసు నుంచి బయటపడ్డాడని వెల్లడించారు. గతంలో సుధా, తిరుమలనాయుడులపై దాడి చేశారని నేడు మాతంగిపై దాడి చేశారని ఆరోపించారు. హరిపై దాడి చేశారని వైఎస్సార్సీ నేతలు చెపుతున్న రాజానాయుడు, జలదంకి.సుధాకర్, రమేష్, పెంచలనాయుడు, సాభిర్‌ఖాన్ తదితరులు అసలు గాంధీనగర్‌లోనే లేరని అందుకు సెల్ ఫోన్ సిగ్నల్స్ చెక్ చేసుకోవచ్చన్నారు. ఏవరి మీద కూడా అసభ్యకరమైన భాష వాడే సంస్కృతి తమ పార్టీలోని నాయకులకు లేదన్నారు. టిడిపి క్రమశిక్షణకు మారుపేరన్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి తల్లిదండ్రులని మరణించిన వారిని కూడా అసభ్యపదజాలంతో మాట్లాడిన విషయం ప్రపంచం మొత్తం తెలుసన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఇంకా ఏడుమంది అనుమానితులు ఉన్నారని ఉదయం మాట్లాడారని ఇంకా టిడిపి నాయకులు ఎవరెవరు మిగిలిపోయారో చూసుకుని అక్రమ కేసులు నమోదు చేసుకోవాలన్నారు. రాజకీయాల్లో ప్రజలకు సేవ చేయాలే తప్ప వారిపై తప్పుడు కేసులు బనాయించి వారిని భయభ్రాంతులకు గురి చేయడం మగాళ్ల లక్షణం అనిపించుకోదన్నారు.

జిల్లాలో రోజురోజుకి పోలీసు వ్యవస్థ దిగజారిపోతోందని మండిపడ్డారు. ఎవరో వ్యక్తి తానే కత్తితో కోసుకుని వచ్చి కుటుంబాలతో ఉన్నవారి పేర్లు చెపితే ఏ మాత్రం ఆలోచించకుండా వారిపై పోలీసులు ఐపిసి 307 పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో హరి చేసిన డ్రామాను పోలీసులు మరిచిపోయారాన్నారు. ప్రతి దాడులు చేయడం తమకు చేతకాక కాదని, ఇలాంటి సంప్రదాయాన్ని కొనసాగించడం సరికాదన్నారు.

మా కార్యకర్తలు కాని, నాయకులు కాని అభ్యంతర వ్యాఖ్యలు చేసి ఉంటే ఎస్పీకి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటారన్నారు. హరి ఆ సమయంలో ఎక్కడ ఉన్నాడనేది విచారించి బయటపెట్టాలన్నారు. కృష్ణతో ఉన్నవారిపై తప్పుడు కేసులు బనాయించడం పోలీసులకు సరికాదని పోలీసులు ఇలాగే చేస్తే తాము మీపై ప్రైవేటు కేసుల పెట్టడానికి వెనుకాడబోమని వారు హెచ్చరించారు. సెల్ ఆధారంగా నిందితులను శిక్షించాలని అన్నారు. వన్‌టౌన్‌లో రౌడీషీటర్‌గా ఉన్న హరికుమార్ డ్రామాలతో కేసులు నమోదు చేస్తారాని దుయ్యబట్టారు. గతంలో ఎమ్మెల్యే కాలేజీ రోజుల్లో జరిగే రాజకీయాలను మరలా తెరపైకి తీసుకువస్తున్నాడని ఆరోపించారు. ఏది ఏమైనా పోలీసులు ఇలాగే అక్రమ కేసులు బనాయిస్తూంటే చూస్తూ ఊరుకోబోమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెన్ని.రమణయ్య, ఊరందూరు.సురేంద్రబాబు, కనపర్తి. గంగాధర్, పనబాక.భూలక్ష్మి, కప్పిర.రేవతి, శివాచారి, రసూల్, అస్లామ్, సుబ్రమణ్యం ఆషిక్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ చంద్రబాబు దత్తపుత్రుడు

### కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



**కోవూరు, అక్టోబరు19 ప్రభాతవార్త :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ మంగళవారం విజయవాడలో మాట్లాడినభాష రాష్ట్ర ప్రజలంతా తీవ్రంగా చర్చించుకుంటున్నారని, ఇటువంటి సంస్కారహీనుడు రాజకీయాల్లో పనికిరాడని, కేవలం సినిమాలు చేసుకోవాలని, ముమ్మాటికీ చంద్రబాబు దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్ అని శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. బుధవారం పాటూరు గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పవన్ కల్యాణ్ సంస్కారహీనంగా వైఎస్సార్సీ నాయకులను కార్యకర్తలను నీచాతినీచంగా కొడకల్లారా.. సన్నాసుల్లారా.. రౌడీల్లారా అని తిట్టడం మంచి పద్ధతి కాదన్నారు. తాను కూడా అనుకుంటే ఇంతకంటే ఎక్కువగా మాట్లాడేవాడినని, సంస్కారం అడ్డువస్తుందన్నారు.

సినిమా డైలాగులు చెబితే ప్రజలెవ్వరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అదే విధంగా వైఎస్సార్సీ నాయకులను కార్యకర్తలను చెప్పుతో కొడతామని అనడం పవన్‌కల్యాణ్ రాజకీయ అజ్ఞానం అని విమర్శించారు. కుట్ర రాజకీయాలు వద్దు. చంద్రబాబు, నువ్వు కలిసినా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని ఏమీ చేయలేర న్నారు. ఇప్పటికైనా పవన్ కల్యాణ్ నోరు అదు పులో పెట్టుకోవాలన్నారు. అసలు పవన్ కల్యాణ్ రాజకీయాలకు పనికిరాడని ఎద్దేవాచేశారు.

ఆయనను ఏమైనా అనాలంటే వారి తండ్రి వెంకట్రావు, వారి సోదరుడు చిరంజీవి గుర్తుకు వస్తున్నారన్నారు. వారిరువురు ఎంతో హుందాగా వ్యవహ రించి వారి వారి పనులు చేసుకుంటే మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. అటువంటి వారి పేరును పవన్‌కల్యాణ్ తీసి పారేశారన్నారు. రెండు చోట్ల పోటీ చేసిన పవన్ కల్యాణ్‌ను ఇప్పటికే ప్రజలు ఛీకొట్టారని,రానున్న రోజుల్లో కూడా ఆయనకు అదే పరిస్థితి వస్తుందన్నారు.

## పామాయిల్ రైతుల ఆందోళన




**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలోని నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీ వద్ద బుధవారం ఆయిల్‌పామ్ రైతులు ఆందోళననిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా రైతుల నుంచి ఆయిల్‌పామ్ గెలలను సేకరించకుండా రైతులకు నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్న ఫ్యాక్టరీ యాజమాన్యం తీరును రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, నవభారత్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పరిధి రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆచంట సూర్యనారాయణ, నాయకులు వామిశెట్టి హరిబాబు విమర్శించారు. ప్రతీ నెలా మొదటి వారంలో ఆయిల్ పామ్ గెలల ధరను ప్రకటించాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిన్నమనేని మురళీ, తుమ్మూరి శ్రీనివాసరెడ్డి, బిక్కిన వెంకటేశ్వరరావు, కరాటం రెడ్డినాయుడు, ఉప్పల వెంకటసత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## 'ఇంటర్ సిటీకి అదనపు స్లీపర్‌క్లాస్ బోగీలను ఏర్పాటు చేయాలి'

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 19 ప్రభాతవార్త:** .ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, దక్షిణ మధ్య రైల్వే తాజా పునరుద్ధరించిన తిరుపతి-హుబ్లీ-తిరుపతి ఇంటర్ సిటీ పాసింజర్ రైళ్లకు అదనంగా మరో స్లీపర్‌క్లాస్ బోగిని ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రాణాంతక కోవిడ్-19 నేపథ్యంలో రద్దు చేసిన రైళ్లతోపాటు ఈ రైళ్లను కూడా రైల్వే శాఖ రద్దు చేసిన విషయం తెలిసిందే. తాజాగా రైల్వే శాఖ ఈరైళ్లను ఈ నెల 17 నుంచి 07657/58 నెంబర్లతో ఈ రైళ్లను పునరుద్ధరించిన విషయం పాఠకులకు విధితమే. ఈ రైళ్లకు ప్రయాణికుల నుంచి అధికంగా డిమాండ్ ఉన్నందున ఈ రైళ్లకు అదనపు స్లీపర్ క్లాస్ బోగీలతోపాటు, 3-ఏసి బోగీలను ఏర్పాటు చేయాల్సిందిగా ప్రయాణికులు కోరుతున్నారు.

**తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి పాసింజర్ రైళ్లకు సైతం..**

రాయలసీమ జిల్లాలతోపాటు, కర్ణాటక రాష్ట్రంలోని ప్రముఖ వాణిజ్య కేంద్రమైన బళ్లారి జిల్లాల మీదుగా దక్షిణ మధ్య రైల్వే నడుపుతున్న తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 07589/90 ప్రత్యేక పాసింజర్ రైళ్లకు సైతం అదనంగా మరో స్లీపర్ క్లాస్ బోగీలను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ రైళ్లకు ప్రయాణికుల నుంచి అధికంగా డిమాండ్ ఉన్నందున అదనంగా మరో స్లీపర్ క్లాస్ బోగీలతోపాటు, మరో 3 ఏసి బోగీలను కూడా ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే గుంతకల్లు-చిక్జాఆజూర్-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07587/85 పాసింజర్ రైళ్లసైతం అదనంగా స్లీపర్ క్లాస్ బోగీలను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# భూసేకరణ పనులను పరిశీలించిన సబ్‌కలెక్టర్



దూసరపాములో భూసేకరణ వివరాలను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ శుభం బన్సల్

**రాజవొమ్మంగి, అక్టోబరు 19, ప్రభాతవార్త:** రాజమహేంద్రవరం నుండి విజయనగరం వరకూ 406 కి.మీ. 516 ఈ జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ ఐ.పోలవరం నుండి రాజవొమ్మంగి మండలం శరభవరం వరకూ 516 ఈ జాతీయ రహదారి నిర్మాణానికి ఇప్పటికే సర్వే జరిగిన భూసేకరణ ప్రాంతాలను రంపచోడవరం సబ్‌కలెక్టర్ శుభం బన్సల్ బుధవారం పరిశీలించారు. ఐ.పోలవరం నుండి గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలంలో అన్ని ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మొదటి సర్వే, ఎలైన్‌మెంట్, ఎస్టిమేట్ పూర్తయ్యింది. భూసేకరణ(3డి)లో భాగంగా సబ్‌కలెక్టర్ చూసారు. రంపచోడవరం, గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో కలిపి 74 కి.మీ. పరిధిలో 34 గ్రామాలకు చెందిన 164 ఎకరాల ప్రవేటు భూములు, 350 ఎకరాల ప్రభుత్వభూములు, 2,700 వివధ రకాల చెట్లు రోడ్డు నిర్మాణంలో తొలగించాల్సి ఉంటుందని అన్నారు. జాతీయ రహదారి ప్రాంతంలో 7 కి.మీ. అటవీ ప్రాంతం ఉంది. జెడ్డంగి, దూసరపాము, రాజవొమ్మంగి గ్రామాల్లో సబ్‌కలెక్టర్ నడిచి రోడ్డు నిర్మాణం వలన ఎంత వరకూ ఇళ్ళు పోతాయని స్వయంగా చూసారు. చెరుకుంపాలెంలో పూర్తయిన నూతన సచివాలయ భవనాలు, జెడ్డంగిలో నెల్లిపూడి సత్యనారాయణ ఇంటిస్లాబ్ పైభాగానికి ఎక్కి పరిశీలించారు. దూసరపాములో రోడ్డు నిర్మాణంలో ఇల్లు కోల్పోతున్న వారి వివరాలతో బాటు ఆప్రాంతాన్ని సబ్‌కలెక్టర్ చూసారు. తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, జాతీయ రహదారి ఏఇ చక్రవర్తి రోడ్డు విస్తరణలో ఇళ్లకు జరిగే నష్టాన్ని సబ్‌కలెక్టర్‌కు వివరించారు.

రాజవొమ్మంగి తహాశీ ల్ధారు కార్యాలయం, జిసిసి కార్యాలయాలను సబ్ కలెక్టర్ చూడటం జరిగింది. అనంతరం సబ్‌కలెక్టర్ పాత్రికేయులుతో మాట్లాడుతూ జాతీయ రహదారి భూసేకరణ పరిశీలనకు రావడం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న మీ భూమి= మా హక్కులో భాగంగా ఏడు మండలాల్లో మండలానికి మూడు గ్రామాలు వంతున 21 గ్రామాలు ఎంపిక చేసారన్నారు. రహదారి నిర్మాణ పనులపై హైవే ఏఇ చక్రవర్తి మాట్లాడుతూ సర్వే, ఎలైన్‌మెంట్, రోడ్డు ఎస్టిమేట్ వరకూ పనులు పూర్తయ్యాయని ఏఇ చక్రవర్తి వెల్లడించారు. భూసేకరణలో ఏసర్వే నెంబరులో ఎవరు ఉన్నారో, భూమి, చెట్లు, స్థిరాస్తుల వివరాలుతో 3డి ప్రక్రియ జరుగుతుందని ఏఇ అన్నారు. టెండర్ ప్రక్రియ పని చివరిదశలో ఉందన్నారు. ఐదో దశ నష్టపోయిన వారికి ఇచ్చే పరిహారం (3 జి) జరగాలన్నారు. 74 కి.మీ జాతీయ రహదారికి నష్టపరిహారం, రోడ్డు నిర్మాణపనులకు కలిపి రూ.568.12 కోట్లు అంచనాతో ఎస్టిమేట్ వేయడం జరిగిందన్నారు. టెండర్ ఖరారు కావాల్సి ఉందన్నారు.

జాతీయ రహదారి ప్రాంతాల్లో అల్లూరి సీతారామరాజు స్మారక మందిరాలు, పాడేరు, అరకు వంటి పర్యాటక ప్రాంతాలను తిలకిస్తూ విజయనగరం చేరుకోవచ్చు. ఈకార్యక్రమంలో సబ్‌కలెక్టర్ శుభం బన్సల్, రాజవొమ్మంగి తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, డిప్యూటీ సర్వే ఇన్స్పెక్టర్ దేవేంద్రుడు, డిప్యూటీ తహాశీల్దారు అల్లి సత్యనారాయణ, హైవే ఏఇ చక్రవర్తి, మండల సర్వేయరు సురేష్, విఆర్వోలు నాగేశ్వరరావు, నానాజీ, ద్రాక్షాయణీరావు, సర్వేయర్లు అప్పన్నరెడ్డి, అప్పన్నబాబు, రాంబాబు, దుర్గాదేవి, శివ పాల్గొన్నారు.

వార్త

ఎంతగా ప్రచారం చేసినా
అధర్మం ధర్మం కాదు.
-మహాత్మాగాంధీ

# కాగితాల్లోనే నదుల అనుసంధానం!

సుదీర్ఘకాలంగా సమీక్షలు, సమావేశాలు, చర్చోపచర్చలకు పరిమితమైన నదుల అనుసంధానం వ్యవహారంలో కొంత కదలిక వచ్చినట్లు కన్పిస్తున్నది. గోదావరి, కావేరి నదుల అనుసంధానానికి సంబంధించి మంగళవారం నాడు ఉన్నతస్థాయి సమావేశం కర్ణాటక రాజధాని బెంగళూరు కేంద్రంగా నిర్వహించారు. పది రాష్ట్రాలకు చెందిన నీటి పారుదల శాఖ విభాగాలతో ఆన్‌లైన్‌లో ఈ సమావేశం ద్వారా చర్చలకు శ్రీకారం చుట్టారు. ఈ అనుసంధానానికి సంబంధిత రాష్ట్రాలు సహాయ సహకారాలు అందిస్తూ కలిసి రావాలని జాతీయ నీటి అభివృద్ధిసంస్థ డైరెక్టర్ జనరల్ భూపాల్‌సింగ్ అభ్యర్థించారు. మొదటిదశలో నదుల అనుసంధానంలో భాగంగా గోదావరి, కావేరి ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించినట్లు డిజి వెల్లడించారు. దీనిపై గతంలో వచ్చిన అభ్యంతరాలు అన్నీ పరిగణన లోకి తీసుకొని వాటిని అధిగమించే విధంగా గోదావరి నదిపై సమ్మక్క బ్యారేజీ నుంచి నాగార్జున సాగర్ సోమ శిల కావేరి పరివాహక ప్రాంతానికి గోదావరి నీటిని తరలించేందుకు నూతన ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆయన ఆ సమావేశంలో వెల్లడించారు. గతంలో గోదావరి నీటి లభ్యతను బట్టి రెండువందల టిఎంసిలు మళ్లించా లని ఆనాడు అనుకున్నా ప్రస్తుతం దానిని నూటనలభై ఒక్క టిఎంసిలు కుదించినట్లు ఆయన ఆ సమావేశంలో స్పష్టం చేశారు. ఈసమావేశంలో పాల్గొన్న అన్ని రాష్ట్రాలు అంగీకరిస్తే రాబోయే ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తా మని కూడా స్పష్టంచేశారు. అయితే గోదావరిలో ప్రాజెక్టుల వారీగా ఎక్కడెక్కడ ఏ మేరకు నీటి లభ్యత ఉందనే విషయం స్పష్టంగా తెలిసిన తర్వాత మళ్లింపు ఆలోచన చేయాలని తెలంగాణ అధికారులు కోరారు. అన్నింటికంటే ముందు దిగువన ఉన్న సీతారాం ప్రాజెక్టు అవసరాలను దృష్టిలో ఉంచుకొని గోదావరి, కావేరి అనుసంధానం ప్రక్రియ సవివర అలైన్‌మెంట్ ప్రతిపాదనను అందచేయా లని కోరారు. గోదావరి నీటిని కృష్ణాబేసిన్‌లోని నాగార్జున సాగర్‌లోకి తరలించిన తర్వాత ఆ నది పరిధిలోఉన్న రాష్ట్ర అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలని తెలంగాణ అధికారులు వివరించారు. ప్రస్తుతం జాతీయ నీటి అభివృద్ధి సంస్థ రూపొందించిన ప్రతిపాదనలో సమగ్రమైన వివరాలు లేవని, గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌లోకి మళ్లిస్తున్నందున కర్ణాటకలోని బేడితి వరద అనుసంధానం వచ్చే పద్దెనిమిది టిఎంసిల తెలంగాణ వాటాను చేర్చాలని కూడా స్పష్టం చేశారు. ఇక నదీ జలాలపై తమకు ప్రత్యేక హక్కులు ఉంటాయని తాజా ప్రతిపాదనను రాష్ట్రానికి ఉన్న అపోహలు నివృత్తి చేయా ల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ కోరింది. సమ్మక్క బ్యారేజీ నుంచి మళ్లింపునకు సంబంధించిన ప్రతిపాదిత అజెండాలో తెలంగాణ హక్కుల గురించి ప్రస్తావించారే కానీ దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ అధికారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పోలవరం నుంచి నీటిని తీసుకుంటే సహకరిస్తామని వైకుంఠపురం బ్యారేజ్, నాగార్జున సాగర్, శ్రీశైలం, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా సోమశిల నుంచి కావేరి పరివాహక ప్రాంతానికి అనుసంధానం చేస్తే శాశ్వత కరవుపీడిత ప్రాంతమైన రాయలసీమకు కొంతవర కైనా న్యాయం జరుగుతుందని అభిప్రాయంవ్యక్తంచేశారు. గోదావరి జలాలున్న తమ వాటా నీటిని మళ్లించవద్దని చత్తీస్‌గఢ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇక రెండువందల ముప్పై టిఎంసిలు ఇస్తామని ప్రకటించి ఇప్పుడు తమ రాష్ట్రానికి ముప్పైఎనిమిది టిఎంసిలు కేటాయించడం పట్ల తమిళనాడు ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. అంతేకాదు శ్రీశైలం నుంచి చెన్నైకి తాగునీటి అవసరాలను తీర్చే పదిహేడు టిఎంసిలు ఈ వాటా కింద చేర్చవద్దని కోరారు. ఇక కర్ణాటక అధికారులు జోక్యం చేసుకుంటూ తమ రాష్ట్రానికి కేవలం 9.8 టిఎంసిలు కేటాయించడం సరికాదని ఈక్విటీ వాటాను కేటాయించాలని కోరారు. మొత్తంమీద సమావేశం అభ్యంతరాలు, సూచనలతో ముగిసింది. కేరళ, పుదుచ్చేరి, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాలు కేంద్ర ప్రతిపాదనలకు దాదాపు సానుకూలంగా స్పందిం చాయి. నదుల అనుసంధానం విషయంలో దశాబ్దాలుగా చర్చలే తప్ప అడుగు ముందుకుపడలేదని చెప్పొచ్చు. అయితే ప్రస్తుతం తీసుకువచ్చిన నూతన ప్రతిపాదనలపై భాగస్వామ్య రాష్ట్రాలను మెప్పించి, ఒప్పించేందుకు కేంద్రం కృషి చేయాల్సి ఉంది. గతంలో ఎన్నో ప్రతిపాదనలు వచ్చినా అవన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. ఒడిశా లోని మహానది నుంచి తమిళనాడులోని గుండార్ డ్యామ్ వరకు మొత్తం తొమ్మిది అనుసంధానాలను జాతీయ జలాభివృద్ధి సంస్థ ఏనాడో ప్రతిపాదించింది. మహానది, గోదావరి నుంచి నీటిని మళ్లిస్తేకానీ ఈ అనుసంధానాలు కార్యరూపం దాల్చే అవకాశాలు లేవు. మహానదిలో మిగులు జలాలు లేవని ఒడిశా ఆనాడే స్పష్టం చేసింది. మరొకపక్క గోదావరిలో మిగులు జలాలులేవని, మహానది నుంచి మళ్లిస్తే తమకేమీ అభ్యంతరం లేదని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర విభజన తర్వాత కూడా రెండు తెలుగు రాష్ట్రాలు అదే కోణంలో అడుగులు వేస్తున్నాయి. ఇలా ఎన్నో నదుల అనుసంధానం ప్రతిపాదనలు దశాబ్దాల తరబడి చర్చలు, సంప్రదింపులు, అధ్యయనాలే తప్ప కార్యరూపం దాల్చడం లేదు. ఈ అనుసంధానాల్లో అత్యంత చిన్నదైన కెన్-బెట్వా ప్రాజెక్టు ఎన్నోచర్చల అనంతరం 2009లో కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. కాగితాల మీదనే తప్ప ఇప్పటికీ పూర్తికాలేదని చెప్పొచ్చు. ఇప్పటికైనా రాష్ట్రాలు, అటు కేంద్రం సమన్వ యంతో వ్యవహరించి ఆయా రాష్ట్రాలకు నష్టం జరగ కుండా మెప్పించి, ఒప్పించగలిగితేనే ఈ అనుసంధానం కార్యక్రమం వాస్తవ రూపం దాలుస్తుంది.

మంచి దేశాన్ని నిర్మించాలంటే ముందుగా మనం మంచి పౌరుల్ని తయారు చేయాలి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

పొరపాట్లు జీవితంలో ఒక భాగమే. విద్య, వ్యాపారం, క్రీడలు దేంట్లోనైనా మనం నేర్చుకునేది మన పొరపాట్లనుండే.



బెత్‌డే

## ప్రజావాక్కు



### ఆహారపదార్థాల కల్తీ

తెలుగురాష్ట్రాల్లో ఆహార పదార్థాల కల్తీ విపరీతంగా పెరిగి పోతూ ఉన్నది. ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్ల లో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తూ ఉన్నారు. ఆహార పదార్థాల్లో రుచికోసం రంగులుకలపడం, మసాలాలు అధికం గా వాడటం వల్ల అవి తిన్న వారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్ కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాత పడుతూ ఉన్నారు. సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడం వల్ల వారు ఇష్టాను సారం పదార్థాలు తయారుచేసి విక్రయిస్తూఉన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరిబారిన పడి అనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చుపెడుతూ ఉన్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు ఏకం కావాలి!

ప్రజా సమస్యలపై కలిసి పోరాటం చేయడానికి తెలుగుదేశం, జనసేన పార్టీలు ముందుకు రావడం శుభపరిణామం. రాష్ట్ర, కేంద్ర పాలకుల నిరంకుశఅప్రజాస్వామిక, ప్రజావ్యతిరేక విధా నా లపై పోరాటం చేయడానికి లౌకిక, ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకం కావాలి. ఎంతో రాజకీయ అనుభవం, పరిణితి ఉన్న తెలుగుదేశం అధినేత ఇందుకు చొరవ చూపాలి. ఆయా పార్టీల శ్రేణులు రాష్ట్రంలో, దేశంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఒకబృహత్తర ఆశయంకోసం ఎటువంటి అరమరి కలు లేకుండా కలిసి పనిచేయాలి. అలాగే నేతలు కూడా సమన్వయంతో ఎటువంటి విభేదాలు తలెత్తకుండా పరస్పర చర్చలతో ఐకమత్యాన్ని సాధించాలి. ఇది మరో స్వాతంత్ర్య పోరాటం. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. ప్రజాస్వామ్య పరిరక్షణే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### గుంతలను పూడ్చాలి

గ్రామాల్లో, పట్టణాల్లో ఎక్కడచూసినా రహదారులు గుంత లమయంగా ఉంటున్నాయి. గుంతలను పూడ్చేందుకు చాలా గ్రామాల్లో, పట్టణాల్లో తగిన చర్యలు తీసుకోవడం లేదు. గుంతల మయమైన రోడ్లపై వాహనాలను డ్రైవింగ్ చేయడం అనారోగ్య సమస్యలకుదారితీస్తుంది. వాహనాల విడిభాగాలు దెబ్బతింటున్నాయి. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా రహదారులపై గుంతలను పూడ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### రాయితీని పునరుద్ధరించాలి

జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులను ప్రోత్సహిస్తూ రైల్వేశాఖ ప్రయాణాలలో రాయితీని కల్పించేది. ఈ రాయితీ స్లీపర్ తరగతిలో 75 శాతం వరకు ఉండేది. కరోనా నేపథ్యంలో ఈ రాయితీని నిలిపివేశారు. అప్పట్లో క్రీడా పోటీలు జరగకపోవడంతో క్రీడాకారులు ఇబ్బందిపడలేదు. ఇప్పుడు అన్ని చోట్ల క్రీడాపోటీలు జరుగుతున్నా ప్రయాణంలో రాయితీ లేకపోవడంతో క్రీడాకారులకు ప్రయాణం భారంగా మారింది. గ్రామీణ, పేదవిద్యార్థులే క్రీడల్లో ఎక్కువగా రాణిస్తూ ఉంటారు. వీరికి క్రీడా సంఘాలు దాతల సహకారంతో క్రీడా దుస్తులు, ప్రయాణ, ఇతర ఖర్చులు ఏర్పాటు చేస్తుంటాయి. ఖర్చులు భరించలేక క్రీడాకారులు దూరప్రాంతాలలో జరిగే క్రీడాపోటీలలో పాల్గొనలేకపోతున్నారు. లాభాలబాటలో నడుస్తు న్న రైల్వేశాఖ క్రీడాకారులకుఇచ్చే రాయితీనిపునరుద్ధరిం చాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఫ్లెక్సీల నిషేధం తగదు

ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫ్లెక్సీలను నిషేధించడం తగదు. పర్యావరణం, పరిశుద్ధత పేరుతోఫ్లెక్సీల నిషేధంచేయడం హాస్యాస్పదంగా ఉంది. ప్లాస్టిక్ నిషేధం సరైనది కానీ ప్రజలు ప్రతిదినం ప్లాస్టిక్ వస్తువులను వినియోగించక తప్పదు. గృహోపకరణాలలో ప్లాస్టిక్ వినియో గం పెరగడం జరుగుతుంది. వాటన్నింటినీ నిషేధించాలని చూస్తే తగదు. వీలైతే ప్రభుత్వం ప్లాస్టిక్‌ను వేడి చేసి కరిగించి రీ సైక్లింగ్ చేస్తే బాగుంటుంది. తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ నిషేధం ఇప్పటికీ అమలులో ఉంది. కావున ఎందరికో ఉపాధి కల్పిస్తున్న ఫ్లెక్సీలను నిషేధం మానుకోవాలి.

-డి చాంద్‌బాషా, కర్నూలు

### మాట తప్పారు!

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆళ్లగడ్డ సభలో రైతులకు ఎంతో చేస్తు న్నట్లు చెబుతున్నారు. ఎన్నికల వాగ్దాన పత్రంలో ప్రతి సంవత్సరం మే మాసంలో ప్రతిరైతుకు 12,500 సహా యం అందిస్తామనిచెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రూ.7,500 మాత్రమే ఇస్తున్నారు. అదీ మే మాసంలో కాకుండా రెండు దఫాలుగా ఇస్తున్నారు. ఈ అరకొర సహాయంతో రైతుకు పెద్దగా ప్రయోజనం లేదు. మరోవైపు డీజిల్, ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందుల ధరలు రెట్టింపు అయ్యాయి. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల విషయంలో మడమ తిప్పినట్లే!

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పేదల విద్యకు పెద్ద పీట!

**ఏదేశమైనా, ఏప్రాంతమైనా భవిష్యత్తులో అభివృద్ధి పథంలో నడవాలంటే విద్యావిధానంలో సమూలమైన మార్పులు అవసరం. ఈ మార్పుల ద్వారానే పేద విద్యార్థులకు విద్యద్వారా గొప్ప మార్గాలను ఏర్పాటుచేయడానికి జగన్ సర్కార్ ముందుకువెళుతుంది. ఇందులో భాగంగానే నాడు- నేడు, అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతిదీవెన, తరగతుల విలీనం, ఎన్ఇపి అమలు, ప్లస్‌టు తరగతులు అమలుపరచ డం, ఇంగ్లీష్ మీడియం అమలుపరచడం, బైజూస్ ఒప్పందాలు, టాబ్ పంపిణీలాంటి అనేక సంస్కరణలు చేయడంద్వారా ఎపిప్రభుత్వం పేదవిద్యార్థుల విద్యకు పెద్దపీట వేసినట్లు భావించాలి.**

వివి రమణ

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేందుకు విద్యార్థులు చాలా ఆసక్తి కనబరిచే రోజులు వచ్చా యి. మధ్యతరగతి కంటే పైన ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ పిల్లలకు ప్రభుత్వ విద్యాలయాలలో చదివించేందుకు తపన పడుతున్నారు. అందుకే కొన్ని చోట్ల పాఠశాలల్లో హౌస్‌ఫుల్ బోర్డులు కూడా అడ్మిషన్స్ సమయాలలో చూశాం. వీటికి కారణం ఏపి ప్రభుత్వం చేస్తున్న విద్యాశాఖలో సమూలమైన మార్పులే. ప్రాథమిక స్థాయి నుండి కాలేజీ స్థాయి వరకు ప్రభుత్వ సంస్థలలో చదివేందుకు ప్రభుత్వం ఎన్నోరకాల మార్గాలను కల్పిస్తుంది. పేద రికంతో ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరంగా ఉండే పరి స్థితి లేకుండా ఉండటానికి ఎపి ప్రభుత్వం కృషి చేస్తున్నది. నిజం చెప్పాలంటే విద్యార్థులకు చదువుకోవాలనే తపన ఉండాలే కానీ వారి చదువుకు ఎటువంటి సమస్య కూడా లేకుండా సాఫీగా సాగి పోవుటకు మంచి అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని నిక్కచ్చిగా చెప్పవచ్చు. మొదటగా మనం గమనించినట్లయితే ఆంధ్రప్రదేశ్‌లో జగన్ సర్కార్ ఏర్పడిన వెంటనే పేదల విద్య అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే నాడు-నేడు కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బడులలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను కల్పించాలని పూనుకున్నారు. ఇందులో నీటిసదుపాయాలతో కూడిన మరుగుదొడ్లు, ఫ్యాన్లు, డ్యూయల్ డస్కులు, బెంచీలు, కుర్చీలు, బీరువాలు, టేబుళ్లు, గ్రీన్‌చాక్ బోర్డులు, టీవీలు అందమైన పెయింటింగ్, ఇంగ్లీష్ ల్యాబ్, డిజిటల్ తరగతులు, అన్నిరకాల సుదపాయాలతో కార్పొరేట్ హంగులతో ప్రభుత్వ పాఠశాలలో ఇంత సదుపాయాలు కల్పిం చడం అనేది పేద విద్యార్థులకు పెద్దపీట వేసినట్లే కదా. నాడు, నేడు తొలిదశ కింద 15,715స్కూళ్లలో సదుపాయాలను కల్పిం చగా గతేడాది ఆగస్టు16న సిఎం వీటిని జాతికి అంకితం చేశారు. ప్రస్తుతం రెండో విడత నాడు, నేడు పనులు జరుగుతున్నాయి. రెండవ భాగంలో స్కూళ్లతోపాటుగా కాలేజీలు, హాస్టళ్లు, భవిత కేంద్రాలు, డైట్‌తోపాటు శాటిలైట్ ఫౌండేషన్ స్కూళ్లు కూడా అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాయి. ఇవి తొలివిడతతో కలుపుకొని 61,661 విద్యాసంస్థలు అభివృద్ధివైపు పయనిస్తుంది. మరో విషయాన్ని గమనించినట్లయితే ప్రాథమిక తరగతి నుండి ఇంటర్ వరకు అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థులను పాఠశాలకు రప్పించి వారికి మంచి క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడానికి ప్రభు త్వం ఎంతో కృషి చేస్తుంది. ఈ సందర్భంలో విద్యార్థుల తల్లి దండ్రులు ఎక్కడా కూడా పేదరికంలో బాధపడి తమ పిల్లలను చదువుకు దూరం చేయడానికి వీలులేకుండా ప్రభుత్వం అమ్మఒడి పథకం తీసుకొచ్చింది. దీంతో ప్రతివిద్యార్థి తల్లికి 15వేల రూపా



యలను తమ ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. అంతేకా కుండా పాఠశాల ప్రారంభంలోనే జగనన్న విద్యాకానుక రూపంలో విద్యార్థులకు క్వాలిటీ బుక్స్, బ్యాగ్, మూడుజతల యూనిఫామ్‌లు, బూట్లు, టై, బెల్టులు, డిక్షనరీలు ప్రతివిద్యార్థికి ప్రభుత్వం అంది స్తుంది. మరిలాంటి గొప్పకార్యక్రమాలు చేస్తుంటే విద్యార్థులకు విద్య కోసం ప్రభుత్వం పెద్దపీట వేసినట్లే కదా. మరో విషయాన్ని గమ నించినట్లయితే ఉన్నతవిద్య చదవాలన్న ఆసక్తికలిగిన విద్యార్థులకు ప్రభుత్వం చేయూతనిస్తుంది. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ద్వారా ఆర్థికంగా వెనుకబడినవర్గాలకు ప్రభుత్వం సహాయం అంది స్తుంది. ఈ పథకాలు పొందేందుకు అర్హత ఉన్న విద్యార్థులు అన్ని కోర్సులకు చెల్లించేఫీజును తిరిగివిద్యార్థులకే చెల్లించాలన్న లక్ష్యం తో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ సంవత్సర కాలంలోజగనన్న విద్యాదీవెన ద్వారా 24.74 లక్షల మంది విద్యార్థులకు 8,365 కోట్ల రూపాయలు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లింపులు జరిగాయి. జగన్న వసతి దీవెన కింద 18.77 లక్షల మందికి 3349.57 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అమ్మఒడి పథకం ద్వారా ఈ మూడేళ్లలో 44.5 లక్షల మందికి వారి ఖాతాలో 19,617.60 కోట్ల రూపాయలు జమ చేశారు. ఈ పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో 98శాతం మందికి విద్య అందుబాటులోకి వచ్చిం దని నీతి ఆయోగ్ తన నివేదికలో పేర్కొంది. కేవలం రెండు శాతం కంటే తక్కువమంది మాత్రమే ప్రాథమికవిద్యకు దూరంగా ఉన్నా రని తేల్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదల విద్యకు పెద్ద పీట వేసినందు వల్లే కదా రాష్ట్రంలో మారుమూల ప్రాంతంలో ఉన్న విద్యార్థులు కూడా విద్యకు దగ్గరయ్యారు. విచిత్రం ఏమిటంటే ఇక్కడ క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడానికి తరగతులు విలీనం చేస్తుంటే దీన్ని కొంతమంది అడ్డుపడుతున్నారు. తరగతుల విలీనం వలన కలిగే ప్రయోజనాల విలువతెలియక కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు అడ్డుకోవడం చూస్తే వారిపిల్లల భవిష్యత్తుకు వారే అడ్డుతగులుతున్నారనిపించే పరిస్థితి కనబడుతుంది. ఒక మంచి పని వంద మంచి పనులు చేయిస్తుందనేది సత్యం. ఎపి ప్రభుత్వం పేద విద్యార్థులకోసం విద్యలో పెద్దపీట వేసిన క్రమంలో తాజాగా కేంద్రప్రభుత్వం కూడా విద్యావిధానంలో కొంతవసతులు చేకూర్చ బోతుంది. కేంద్రప్రభుత్వం ఐదేళ్ల కాల పరిమితిలో 14,500 పిఎంశ్రీ స్కూళ్లను దేశవ్యాప్తంగా ఏర్పాటుచేయాలని నిర్ణయిం చింది. ఇది కూడా శుభప్రదమే కదా. ఏదేశమైనా, ఏ ప్రాంతమైనా భవిష్యత్తులో అభివృద్ధి పథంలో నడవా లంటే విద్యావిధానంలో సమూలమైన మార్పులు అవసరం. ఈ మార్పుల ద్వారానే పేద విద్యార్థులకు విద్యద్వారా గొప్ప మార్గాలను ఏర్పాటుచేయడానికి జగన్ సర్కార్ ముందుకువెళుతుంది. ఇందులో భాగంగానే నాడు-నేడు, అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన, తరగ తుల విలీనం, ఎన్ఇపి అమలు, ప్లస్‌టు తరగతులు అమలుపరచ డం, ఇంగ్లీష్ మీడియం అమలుపరచడం, బైజూస్ ఒప్పందాలు, టాబ్ పంపిణీలాంటి అనేక సంస్కరణలు చేయడంద్వారా ఎపిప్రభుత్వం పేదవిద్యార్థుల విద్యకు పెద్దపీట వేసినట్లు భావించాలి. ●

# శబ్దకాలుష్య నివారణకు చర్యలేవి!



పూసాల సత్యనారాయణ

విలాసాలతో మనిషి తన మెడకుతానే ఉచ్చు బిగిం చుకొంటున్నాడు. పెరుగు తున్న నాగరికతకు విరుగుతున్న ఆరోగ్యాలు తోడైనాయి. మనిషికో కారుంటే రోడ్లపై తిరుగేదెట్లా? చివ రికి మిగిలేది మనిషి ప్రాణాలు కాదు కదా! వాహనాలు మాత్రమే. అది ప్రభుత్వాలు గమనించాలి. మనిషిలో మార్పురావాలి అప్పుడే మనిషి బతికి బట్టకట్టవచ్చు. శబ్దకాలుష్యంతో బిపి పెరగడం, వినికిడిలోపం మానసిక సమ స్యలు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించిన సం బంధిత అధికారులు చర్యలు చేపట్టకుండా ఉండడం వారి నిర్ల క్ష్యానికి నిలువుటద్దం. సరుకులను మోసుకొని వచ్చే భారీ వాహ నాలను ట్రావెల్స్‌బస్‌ల రాకపోకలను రాత్రిపూట అనుమతించ కుండా ఉంటే హారన్‌లు మ్రోగేనా! శబ్దం45 డిసిబుల్స్ ఉండా ల్సింది 68 శాతం మించి ఉండడం అత్యంత ప్రమాదకరం కాదా! రవాణా వాహనాలు పరిశ్రమలు నిర్మాణరంగ కార్యక్ర మాలు, లౌడ్‌స్పీకర్లు, డిజేహోర్లు, మొదలైన వాటిని నియం త్రించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది కాక మరెవ్వరిది? ఇంట గెలిచి రచ్చ గెలుపు అప్పుడే బంగారు తెలంగాణ అవుతుంది. మనిషి ఉంటేగా ప్రభుత్వం సంక్షేమ పథకాలతో లబ్ధి పొందేది! గ్రేటర్ నిర్మాణ రంగంశరవేగంగా విస్తరిస్తుండడంతో బోరుబావుల తవ్వకం లోడర్‌లో డంపర్లు లాంటి కాంక్రీట్ మిక్సింగ్ యంత్రా ల వినియోగం పెరిగింది. వీటినుండి అధిక శబ్దాలు కాలుష్యాన్ని సృష్టిస్తున్నాయి. ట్రాఫిక్ జంక్షన్‌లలో వాహనాలు ఆగినప్పుడు హారన్ల మోతలు పెరుగుతున్నాయి. ఉద్యోగులు రోడ్ల మీదనే ఎక్కువ సమయం గడపడం ద్వారా శబ్దకాలుష్యంతో ముప్పు పొంచి ఉందని పర్యావరణవేత్తలు వైద్యులు చెబుతున్నా అన్ని నివాస ప్రాంతాలలో శబ్దకాలుష్య నియంత్రణ అమలులో ఉన్నా దానిని పాటించకపోవడం వలన అనారోగ్యానికి గురికాకుండా తప్పడం లేదు. అవినీతి అధికారులపై ఉక్కుపాదం మోపాలి. సమూలంగా మార్పు రావాలి. హైదరాబాద్‌కు వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డ్ రావడం తెలంగాణకు గర్వకారణం. పచ్చదనం ఔటర్ రింగ్‌రోడ్ చుట్టూ పెంచి పోషించి శభాష్ అనిపించుకున్న ప్రభుత్వానికి శబ్దకాలుష్యం కూకటివేళ్లతో పీకేయడం ఒక లెక్క లోకి రాదు. ఇది గమనించదగిన విషయం. ఇంతవరకు రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏమి చేస్తున్నట్లు? తెలంగాణ



రాష్ట్రరాజధాని రోడ్లపై నిత్యం50లక్షల నుంచి 60లక్షల వాహ నాలు తిరుగుతున్నాయని పోలీసులు చెబుతున్నారు. రవాణా శాఖ నిబంధనల ప్రకారం 15ఏళ్లు దాటిన రవాణా వాహనాలను అధికారులు నియంత్రించాల్సి ఉంది. కాలం తీరిన వాహనాలను నియంత్రించడంలో అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. దీనికంతటికి అవినీతి అధికారుల నిర్వాకం కారణం అని చెప్ప వచ్చు. వాహన కొనుగోలు నిషేధం చేసి నెలకొక్కసారి లాక్‌డౌన్ విధించితే కాలుష్యం పోయి వాతావరణం కడిగిన ఆణిముత్యం కాదా! ఉరుకుల పరుగుల జీవితం చిన్నది మరింత చిన్నది చేసు కోవడం స్వయం కృతాపరాధం కాక మరేమిటి? దగ్గరి ప్రయా ణాలలో సైకిల్ ఉపయోగించితే ఇంధనం వ్యయం తగ్గించి కాలు ష్యం కాకుండా చేయవచ్చుకదా!చెప్పేవారే కానీ అమలుకు నోచు కోవడం లేదు. కాలం చెల్లిన ఆర్టీసీ డొక్కు బస్‌లు వేలాది పాత రవాణా వాహనాలు రోడ్లపై తిరుగుతుంటే రవాణా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎందుకు ఉన్నారు. అవినీతి అధికారులు పరోక్షంగా శబ్దకాలుష్యం పెంచిప్రజలకు అనారోగ్యానికి పరోక్షం గా కారణంఅవుతున్నారు అని ఘంటాపథంగాచెప్పవచ్చు. మరో విధంగా చెప్పాలంటే వారునేరస్తులుగా కూడా పరిగణించవచ్చు. అధికంగా నమోదవుతున్న శబ్దకాలుష్యం వలన కంటికి కనిపిం చని బ్యాక్టీరియా నేరుగా ఊపిరితిత్తులోకి పోయి అక్కడే స్థిరపడి అనారోగ్య సమస్యలు కారణమవుతున్నాయి. దుమ్ము, ధూళి నగరాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మాస్కులు ధరించడంబొత్తిగా మానేశారు. అయినప్పటికీకూడా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. రోడ్లపై చెత్తనునిర్మాణ పనులు తదితర కార్యకలాపాల వల్ల గాలిలోకి నిత్యం హైడ్రోజన్ ఆక్సైడ్లు కార్బన్ మోనాక్సైడ్ తదితర 45రకాల కాలుష్య ఉద్గా రాలు విడుదల అవుతున్నట్లు తెలుస్తుంది. కేంద్రకాలుష్య నియం త్రణ మండలినిర్దేశిత పరిమితుల ప్రకారం ఘనపుమీటర్ గాలిలో దీనితీవ్రత 40 మైక్రోగ్రాములు మించరాదు. నగరంలో ప్రాంతా ల్లో పిసిబి కాలుష్య నమోదు కేంద్రంలో ఈఏడాదిలో ఇప్పటి వరకు సిఎం 2.5 తీవ్రత ఎలా ఉందంటూ లెక్కతీయగా చాలా చోట్ల నిర్దేశిత మార్క్‌కంటే అధికంగా నమోదైనట్లు గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. దీనికి నివారణ చర్యలు చేపట్టవలసిన అవ సరం ఉంది. ఆస్పత్రులు పాఠశాలల గోడలను అధిక శబ్దాలను నిరోధించే జిప్సం బోర్డులు ఫైబర్ గ్లాస్ ఇన్సులేషన్లతో తప్పు చేస్తే దాని లోపలికి చేరకుండా ఉంటుంది. ఖచ్చితంగా ఏర్పాటు చేయాలి. గ్రీన్ బెల్ట్‌ను అధికంగా ఏర్పాటు చేయాలి. అధిక శబ్దాలను గ్రహించేందుకు హరిత వాతావరణం తోడ్పడుతుంది. నిర్మాణాలను కట్టడి చేయాలి. ఏవ్యక్తి అయినా 8గంటల పాటు 85 డేస్ మించిన శబ్దం వినకుండా జాగ్రత్తలు పాటించవలసిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవాలి. ●

# షర్మిల పార్టీ తెలంగాణలో హిట్టవుతుందా?



రమాప్రసాద్ ఆదిభట్ల

దివంగత వైఎస్సార్ తనయ షర్మిల తెలంగాణ రాష్ట్రం లో వైఎస్సార్ తెలంగాణ (వైఎస్సార్ టీపీ) పార్టీని స్థాపిం చేరు. వైఎస్సార్ ఆశయాలను తెలం గాణలో బతికించడమే తన పార్టీ అజెండా అని చెబుతున్నారు. తెలం గాణలో రాజన్న రాజ్యం మళ్లీ తీసు కురావడమే తన లక్ష్యమని నొక్కి వక్కాణిస్తున్నారు. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచే, ప్రస్తుత తెరాసా ప్రభుత్వాన్ని తూర్పారపడుతున్నారు. పేరుపెట్టి ఘాటుగా ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఎండగడుతున్నారు. కెసిఆర్‌ది కుటుంబ పాలనంటూ బాణాలు సంధిస్తున్నారు. నిరుద్యోగులకు సంఘీభావం గా, ప్రతి మంగళవారం షర్మిల దీక్షలు చేస్తున్నారు. పాదయాత్ర చేస్తున్నారు. నిజానికి ఓ కొత్త రాజకీయ పార్టీ విజయవంతం కావా లంటే, అక్కడ రాజకీయ శూన్యత ఉండాలి. మరో పార్టీ అవశ్య కతకు దోహదం చేసే సహజసిద్ధ రాజకీయ స్పేస్ ఉండాలి. ఆ శూన్యతను లేక స్పేస్‌ని భర్తీ చేయగలదనే నమ్మకాన్ని కొత్తగా వచ్చిన పార్టీ కలిగించగలగాలి. అందుకు తగ్గట్టు ఆ పార్టీ విధి విధానాలు ఉండాలి. పార్టీ నిర్మాణం జరగాలి. ముఖ్యంగా సదరు కొత్త పార్టీ వచ్చిన టైమ్ (సమయం), టైమింగ్ ( సందర్భం) పార్టీ విజయానికి సహాయకారి అయ్యేలా అనుకూలంగా ఉండాలి. అన్ని అనుకూలతలు చూసుకునే షర్మిల పార్టీపెట్టేరా? కొత్త పార్టీ ఆవి ర్భావానికి అవసరమైన రాజకీయ శూన్యత తెలంగాణలో ఉందా? పార్టీకి అవసరమైన సరకూ సరంజామా అంతా ఏర్పాటు చేసుకునే బరిలో షర్మిల పార్టీ పెట్టేరా? ఇత్యాది అంశాలు పరిశీలిద్దాం. ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలోని తెరాసా తెలంగాణలో చాలా బలంగా ఉంది. కెసిఆర్ నాయకత్వ పటిమతో తనదైన ముద్రతో పాలన కొనసాగిస్తున్నారు. లోపాలు ఏవైనా ఉంటే ఏదోరకంగా ప్రజల హృదయాలను గెలుచుకునే రాజకీయనైపుణ్యం, చతురత కెసిఆర్‌కు ఉంది. ఏ మాత్రం అవకాశం దొరికినా, చొచ్చుకుపోడా నికి, కాంగ్రెస్ బిజెపి నేనంటే నేనని పరుగులు పెడుతున్నాయి. ప్రణాళికలు రచించుకుంటున్నాయి. పోటీపడుతున్నాయి. పైగా కాంగ్రెస్ బిజెపిలు రెండూ జాతీయ పార్టీలు. పైగా బిజెపి కేంద్రం లో అధికారంలో కూడాఉంది. ఎంఐఎం తమ ఇలాఖాలోఎప్పుడూ పూర్తిపట్టు ప్రదర్శిస్తోంది. దానికితోడు తెరాసా, ఎంఐఎంల మధ్య రాజకీయ పొత్తు కూడాఉంది. ఎంత కాదన్నా, ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌కు, సపోర్ట్ ఇచ్చిన పార్టీగా బిజెపికి హిస్టరీ ఎంతో కొంత ఉండనే ఉంది. పైగా కాంగ్రెస్‌కు, బిజెపికి మంచి కేడర్, అనుభవం ఉన్న నాయకులుఉన్నారు. అవసరమైన లోపాయి కారీ ఒప్పందాలు ఉంటూనే ఉంటాయి. సహజమైన అంతర్గత కలహాలు కాంగ్రెస్‌లో షరామామూలే. ఇదీ తెలంగాణ ప్రస్తుత రాజకీయ ముఖచిత్రం. ఈ నేపథ్యంలో బలమైన ఓ ప్రాంతీయ పార్టీని, రెండు జాతీయపార్టీలను కాదని, మరో కొత్త ప్రాంతీయ పార్టీవైపు ప్రజల ఆసక్తి చూపుతారా? అంటే అవునని సమాధానం ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ఇంతవరకు షర్మిల పార్టీ నిర్మాణం అంత ఫలవంతంగా జరగలేదనే చెప్పాలి. పేరున్న నాయకులు



ఎవరూ షర్మిల పార్టీలో లేరు. వైఎస్సార్ మీద గౌరవం, అభిమా నం ఉన్నవారు ఎందరో తెలంగాణలో ఉన్నా, వారు షర్మిల పార్టీ లో చేరేందుకు ఆసక్తి చూడడం లేదు. పైగా అవగాహన, అనుభ వం, ఇమేజ్ ఉన్న ఇందిరా శోభన్ లాంటి ఒకరిద్దరు షర్మిల పార్టీ లోకి వెళ్లినా, కొద్దికాలంలోనే వారూ షర్మిల పార్టీకి రాజీనామా చేసేరు. వైఎస్సార్ సతీమణి విజయమ్మ ఏర్పాటు చేసిన వైఎస్సార్ సంస్మరణ సభకు, స్వయంగా విజయమ్మ ఆహ్వానించినా, కెవిపి రామచంద్రరావు, ఉండవల్లి అరుణకుమార్, రఘువీరా లాంటి నలుగురైదుగురు తప్ప ఇతర పార్టీల్లో ఉన్న పేరున్న వైఎస్సార్ సన్నిహితులు ఎవరూ హాజరు కాకపోవడం విశేషంగా చెప్పాలి. ఇక షర్మిల తెస్తానంటున్న 'రాజన్న రాజ్యం' రాజన్న రాజ్యం అనేది నిజానికి లాభం చేకూర్చే బ్రాండెడ్‌నేమే. అయితే ఆ బ్రాండ్ ఇమే జ్‌ను జగన్మోహన్‌రెడ్డి తెగువతో ఆంధ్రాలో ఉపయోగించేసుకు న్నారు. ఆంధ్రాలో తురుపు కార్డు అయిన వైఎస్సార్ కార్డును, షర్మిల ఓ దశాబ్దం తర్వాత, తెలంగాణలో ఉపయోగిస్తానంటే తెలంగాణ సమాజం ఆదరిస్తుందా? వైఎస్సార్ కార్డును జగన్ వాడిన తీరు, సమయం, సందర్భం, టైమింగు ఫేక్టర్ తదనంతర పరిణామాలు జగన్‌కు బాగా కలిసి వచ్చాయి కూడా. పన్నెండు సంవత్సరాల తర్వాత తెలంగాణలో 'రాజన్న రాజ్యం' అంటున్న షర్మిలకు టైమ్, టైమింగ్ ఫేక్టర్‌లు కలిసి వస్తాయా అనేదీ చెప్ప లేం. నిజానికి పార్టీ పెట్టేంత వరకు, తెలంగాణ కోసం షర్మిల ప్రత్యేకంగా మాట్లాడింది ఏమీలేదు. ఉన్నట్టుండి ఇప్పుడు రాజన్న రాజ్యాన్ని తలకెత్తుకుంటే ప్రజలు ఆదరిస్తారా? అన్నది మరో సందే హం. పైగా షర్మిలకున్న ఆంధ్రా ముద్ర ఆమెకి అడ్డంకిగా మారు తుందా? తెలంగాణ సమాజం షర్మిలను తెలంగాణ వ్యక్తిగా పరి గణిస్తుందా? ఆదరిస్తుందా? అనేవి మరికొన్ని ప్రశ్నలు. వైఎస్సా ర్‌ను తెలంగాణ ద్రోహి అని, అవసరమైన ప్రతిసారీ ఉద్దేశపూర్వ కంగా కావాలని ఆడిపోసుకునే ఇతర పార్టీలు ఈ అంశాన్ని తెలం గాణ సెంటిమెంట్‌కు ముడిపెట్టి షర్మిలకు వ్యతిరేకంగా వాడు కోవా? తెలంగాణ హక్కులను కాపాడుకోవడానికి, పక్క రాష్ట్రంతో తలపడవలసిన పరిస్థితులు భవిష్యత్తులో తలెత్తవచ్చు. ఆ సంద ర్భంలో అన్న జగన్ ఆంధ్రాలో అధికారంలో ఉండగా, తెలంగాణ లో చెల్లికి అధికారం అప్పగించడానికి, తెలంగాణ సమాజం సిద్ధ పడుతుందా? సందేహమే అంటున్నారు పరిశీలకులు. అంతేకాకుండా తెలంగాణలో వేళ్లలోంచి పాతుకుపోయిన కెసిఆర్‌ను పకడ్బందీ వ్యూహాలతో కట్టడి చేసే సత్తాషర్మిలకు ఉందా? షర్మిల అదృశ్య శక్తుల బాణం అనే అనుమానాలు, అపోహలు కొందరికి ఉన్నాయి కూడా. ఇక జన్మతహ వచ్చిన ఆమె మతం అంశాన్ని భర్త బ్రదర్ అనిల్ మత ప్రచారుకులు అనే అంశాన్ని, హిందూ అనుకూల శక్తులు వివాదం చేసి, హిందూ అనుకూల ఓట్లను ఆమెకి దూరం చేసే ఆస్కారమూ ఉంది. ఇదిలా ఉండగా మేం అధికారానికివస్తాం. ముఖ్యమంత్రి అవుతాం అని షర్మిల పదేపదే అంటుండటం, పదవీ కాంక్షే షర్మిలకు ముఖ్యమనే తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి వెళ్లే ప్రమాదమూ లేకపోలేదు. పైగా 'రాజన్నరాజ్యం' అనేఏకైక అజెండా తో యావత్తు తెలంగాణ సమాజాన్ని షర్మిల ఆకట్టుకోగలరా? ఇలా ఎన్నోప్రశ్నలు. ఎన్నెన్నో సందేహాలు. మరెన్నో ఛాలెంజ్‌లు. పైగా తెలంగాణలో పార్టీపెట్టే విషయంలో అన్న జగన్‌తో వచ్చిన అభి ప్రాయ బేధాలు ఉండనే ఉన్నాయి. వీటన్నింటినీ షర్మిల సరైన ఎత్తుగడలతో ఎదుర్కొని నిలవగలరా? అధిగమించగలరా? అంతటి రాజకీయ నైపుణ్యం, సమ్మోహన శక్తిసామర్థ్యం, ఓర్పు, నేర్పు షర్మి లకు ఉన్నాయా? వైఎస్సార్ టీపీ పార్టీని విజయ తీరాలకు షర్మిల చేర్చగలరా? ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి. ●

## పాఠశాలల్లో డిఇఒ ఆకస్మిక తనిఖీ

గుంటూరు విద్య, అక్టోబర్ 19, ప్రభాతవార్త : జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ బుధవారం ఫిరంగిపురం మండలంలోని పలు పాఠశాలలను తనిఖీ చేశారు.ఎంపిపిఎస్ (ఉర్దూ) వేములూరిపాడు,పాఠశాలను సందరి ్శంచి అక్కడ విద్యార్థుల సామర్థ్యాలను,విద్యార్థుల హాజరును పరిశీలించి సంతృప్తి వ ్యక్తంచేశారు.అమీనాబాద్‌లోని బిఆర్‌సి హైస్కూల్లో విద్యార్థుల హాజరు,రాత పుస్తకాలను,పరిశీలించారు.పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించి ఇంజనీరింగ్ సిబ్బందిని పిలిపించి పనుల నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలన్నారు.ఫిరంగిపురంలోని సెయింట్ పాల్స్ హైస్కూల్లో 3,4,5 తరగతులను బోధిస్తున్న ఉపాధ్యాయులకు జరిగే టీచింగ్ ఎట్ ది రైట్ లెవల్ శిక్షణా కేంద్రాన్ని పరిశీలించి,ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు నూతన ఒరవడులకు అనుగుణంగా విద్యార్థులకు బోధించేందుకు సిద్ధంగా ఉండాలని తెలియజేశారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సాల్మన్ రాజు,డిఆర్‌పిలు,సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## ప్రసాదంపాడు కారిడార్ పనులు నవంబర్‌లోగా పూర్తి చేయాలి

### కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 19,ప్రభాతవార్త: ప్రసాదంపాడు దగ్గర జరుగుతున్న కారిడార్ పనులను బుధవారం పరిశీలించిన మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వర్కర్స్‌ను,యంత్రాలను ఎక్కువగా పెట్టి నవంబర్ నెల చివరి లోగా పూర్తి చేయాలని అధికారులకు



ఆదేశాలు జారీ చేశారు. ఆయన బుధవారం జాతీయ రహదారి రామవరప్పాడు రింగ్ నుండి గన్నవరం ఎయిర్‌పోర్ట్ వరకు కారిడార్ నిర్మాణం జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం బందరు రోడ్డులో చెత్తను వేసుకెళ్తున్న క్లాప్ వెహికల్‌ను ఆపి పరిశీలించి తడి,పొడి వ్యర్థాలను వేరుచేస్తున్నారా,లేదా అడిగి తెలుసుకొని పలు ఆదేశాలిచ్చారు. అనంతరం కృష్ణలంక,రాణీగారితోట వారధి దిగువ రిటర్నింగ్ వాల్ వద్ద నివాసం ఉంటున్న ప్రజలు రిటర్నింగ్ వాల్ దగ్గర గేదెలను కట్టడంపై ప్రశ్నించగా, స్థానికులు తాము గేదెలను కట్టుకోవడానికి ప్రత్యామ్నాయంగా స్థలం ఏర్పాటు చేయమని కమీషనర్‌ను కోరారు.దానికి వెంటనే స్పందించిన ఆయన వెంటనే వారికి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించమని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అక్కడ నివాసితుల ఇళ్ళ నుండి వచ్చే మురికి నీటిని అండర్ గ్రౌండ్ డ్రైనేజిని కూడా నిర్మించమని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వి.చంద్రశేఖర్,ఏఎస్ఎన్ ప్రసాద్,కరీముల్లా,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

### సోము వీర్రాజు సమన్వయలోపంతోనే జనసేన దూరం

## ప్రతిపక్షాలను అణగదొక్కేందుకు సిఎం కుట్ర



గుంటూరు అర్బన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త : భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు సమన్వయ లోపం కారణంగా జనసేన పార్టీ తమ పార్టీకి దూరమవుతోందని ఆ పార్టీ జాతీయ

**--భాజపా బలోపేతంపై కేంద్ర పెద్దలు దృష్టి సారించాలి**
**--మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ**

కార్యవర్గ సభ్యులు,మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు.బుధవారం స్థానిక కన్నా నివాసంలో ఓ మీడియా చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సోము వీర్రాజు పై కన్నా ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ పొత్తులో ఉన్న జనసేనానిని సమన్వయం చేసుకోవడంలో భాజపా రాష్ట్ర అధినాయకత్వం ఉదాసీన వైఖరి అవలం భించిందని ఘాటుగా వ్యాఖ్యానించారు.వైజాగ్ ఘటనలో ప్రభుత్వ ప్రోద్భలంతో పోలీసులు జనసేనాని పవన్ కళ్యాణ్‌ను అడ్డుకోవడం అప్రజాస్వామికమని దుయ్యబట్టారు.వైకాపా ప్రభుత్వ అరాచక పాలనలో రాష్ట్ర ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఎద్దేవ చేశారు.జగన్ నియంతృత్వ శాడిస ్ట్,ప్యాక్షన్ పోకడలతో రాష్ట్రాభివృద్ధి సర్వనాశమైందని ఘాటుగా విమర్శించారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు.ప్రతిపక్షాలను అణగదొక్కేందుకు జగన్ పోలీసు వ్యవస ్థను పావుడగా వాడుకుంటున్నారని ఆరోపించారు.తాను రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో వైకాపా ప్రభుత్వ అవినీతి పాలనపై అనేక పోరాటాలు చేశామని గుర్తు చేశారు.

**కెనరా బ్యాంక్ Canara Bank**

**విజయవాడ ఎ.ఆర్.ఎం బ్రాంచ్**
గవర్నర్‌పేట, విజయవాడ-520002.
0866-2486566, 8331011695

**స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం. బ్రాంచ్ విజయవాడ బ్రాంచ్ వారికి ఋణగ్రహీతలు: మెస్సర్స్ సాయి రామ్ ట్రేడింగ్ కార్పొరేషన్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ వుగ్గిరాల శ్రీనివాసరావు, తండ్రి: కోటేశ్వరరావు గారు చెల్లించవలసిన బకాయి రూ. 207.01 లక్షలు మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్ బ్రాంచ్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 03.11.2022న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత(లు) & హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది & సమయం: 03.11.2022, ఉ॥ 10.30 గం.లకు**

రిజర్వు ధరలో 10% ధరావత్తును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, విజయవాడ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్ వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0006682 కు తేది: 01.11.2022, సా॥ 4.30 గం.ల లోపుగా చెల్లించవలెను.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

ఆస్తి నెం.1: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-జిల్లా, మంగళగిరి మున్సిపల్ లిమిట్స్, మంగళగిరి గ్రామం, డి నెంలు. 296/సి1, 296/బి2, డాక్యుమెంట్ నెం. 3486/2006 తేది: 09.06.2006 ప్రకారం శ్రీ వుగ్గిరాల శ్రీనివాసరావు, తండ్రి: కోటేశ్వరరావు పేరున గల ఎ. 0.60 సెంట్ల యావత్తు. హద్దులు: తూర్పు: ఎమ్.నరసమ్మ మరియు ఆర్ జానకిరామ్ యొక్క ఆస్తి, దక్షిణం: షేక్ జానీ యొక్క ఆస్తి, పడమర: డి.సాంబశివరావు యొక్క ఆస్తి, ఉత్తరం: నిడమర్రు రోడ్డు. ఈ హద్దులతో ఎ. 0.60 సెంట్లు ఖాళీ స్థలం.

రిజర్వు ధర: రూ. 157.60 లక్షలు | ధరావత్తు సొమ్ము: రూ. 15.76 లక్షలు

ఆస్తి నెం.2: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-డిస్ట్రిక్ట్, నవులూరు గ్రామం మరియు పంచాయితీ, డి.నెం. 350/డి(భాగం), సమీప డోర్.నెం.4-581,ప్లాట్ నెం.147, డాక్యుమెంట్ నెం.7689/2007 తేది: 10.08.2007 ప్రకారం శ్రీ వుగ్గిరాల శ్రీనివాసరావు, తండ్రి: కోటేశ్వరరావు పేరున గల 208 చ॥గ॥లు హద్దులు: తూర్పు: 33 అ॥లు వెడల్పు ఉమ్మడి రోడ్డు 36'-0", దక్షిణం: ప్లాట్ నెం.148: 52'-0", పడమర: ప్లాట్ నెం.120: 36'-0", ఉత్తరం: 33 అ॥లు వెడల్పు ఉమ్మడి రోడ్డు 52'-0". ఈ హద్దులతో 208 చ॥గ॥లు ఖాళీ స్థలం.

రిజర్వు ధర: రూ. 16.84 లక్షలు | ధరావత్తు సొమ్ము: రూ. 1.69 లక్షలు

ఆస్తి నెం.3: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-డిస్ట్రిక్ట్, బేతపూడి గ్రామం మరియు పంచాయితీ, డి నెం.372/ఎ2, సమీప డోర్.నెం.6-175, ప్లాట్ నెం.62, డాక్యుమెంట్ నెం.8698/2007 తేది: 18.07.2007 ప్రకారం శ్రీ వుగ్గిరాల శ్రీనివాసరావు, తండ్రి: కోటేశ్వరరావు పేరున గల 260 చ॥గ॥లు యావత్తు. హద్దులు: తూర్పు: టి. అనూరాధ యొక్క ప్లాట్ నెం.61: 70'-6", దక్షిణం: ప్లాట్ నెం.65: 36'-0", పడమర: ప్లాట్ నెం.63: 59'-0", ఉత్తరం: నిడమర్రు పోవు ప్రభుత్వ రోడ్డు: 36'-9". ఈ హద్దులతో 260 చ॥గ॥లు ఖాళీ స్థలం.

రిజర్వు ధర: రూ. 21.06 లక్షలు | ధరావత్తు సొమ్ము: రూ. 2.11 లక్షలు

ఆస్తి నెం.4: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-డిస్ట్రిక్ట్, మంగళగిరి మున్సిపాలిటీ, సమీప డోర్. నెం.7-583/9, డి.నెం.296/సి1, ప్లాట్ నెం.31,డాక్యుమెంట్ నెం.10153/2014 తేది: 19.09.2014 ప్రకారం శ్రీ వుగ్గిరాల శ్రీనివాసరావు, తండ్రి: కోటేశ్వరరావు పేరున గల 464 చ॥గ॥లు యావత్తు. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.70: 118'-0", దక్షిణం: సర్కార్ డొంక: 36'-0", పడమర: 20 అ॥లు వెడల్పు ఉమ్మడి రోడ్డు: 114'-0", ఉత్తరం: ప్లాట్ నెం.32: 36'-0". ఈ హద్దులతో 464 చ॥గ॥లు ఖాళీ స్థలం.

రిజర్వు ధర: రూ. 37.58 లక్షలు | ధరావత్తు సొమ్ము: రూ. 3.76 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 25.10.2022, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2:00 గం॥ల వరకు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో పొందుపరచబడిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం. బ్రాంచ్, ఛీఫ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 0866-2486566, 8331011695

తేది: 06.10.2022, ప్రదేశం: గుంటూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# విజయవాడ వార్త

## నేడు అవగాహన...లో హాస్యవల్లరి

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త : హాస్యప్రియులకోసం అవగాహన సంస్థ ప్రతినెలా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న హాస్యవల్లరి,నవ్వు-నవి ్వంచు కార్యక్రమం అక్టోబర్ 20వ తేది గురువారం సాయంత్రం 6గంటలకు అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వహించబడుతుందని సంస ్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.జోక్స్,కామెడీ కిట్స్,హాస్య,వ్యంగ్యపాటలు,కవితలు,పేరడీలు తదితరాలతో హాజరైన వారు అందర్ని అలరిస్తారని సంస్థ తెలియజేస్తుంది.ఈ కార్యక్రమంలో కడుపుబ్బ నవ్వించిన ఇరువురికి బహుమతులు అందజేయబడతాయని నిర్వాహకులు తెలిపారు.ఒత్తిడి లేకుండా హాయిగా,ఉల్లాసంగా ఉండేలా

# వైకాపా పాలనలో దగాపడ్డ రైతు

అమరావతి, అక్టోబరు19,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి ప్రతిపక్షాలు, విమర్శించేవారిపై కేసులు పెట్టే శ్రద్ధరాష్ట్రంలో అన్ని విధాలా నష్టపోయిన రైతులను ఆదుకోవటంలో లేదని టిడిపి జాతీయ అధ్యక్షుడు

**చంద్రబాబు నాయుడు**





నారా చంద్రబాబునాయుడు అన్నారు. బుధవారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని నాదెండ్ల మండలంలో ఇటీవల కురుస్తున్న బారీ వర్షాలకు దెబ్బతిన్న పత్తిపంటను, మిరపపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా తిమ్మాపురం జాతీయ రహదారివద్ద చంద్రబాబునాయుడికి మాజీమంత్రి ప్రత్తిపాటి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు క్రేన్ సహాయంతో భారీ గజమాలను వేసారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన పార్టీ మహిళలు చంద్రబాబుకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అక్కడనుంచి నాదెండ్ల గ్రామానికి వేలాదిమంది పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భారీ ప్రదర్శనగా వెళ్లారు. నాదెండ్ల గ్రామంలో పాల్గొన్న రైతులు, మహిళలు, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగిస్తూ భారీ వర్షాలకు రైతులు వేసిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వాటిని ఇప్పుడే పరిశీలించి వచ్చానని, ఆ రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చే వరకు వారి తరుపున తెలుగుదేశం పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తుందని చంద్రబాబు తెలిపారు.



## వైకాపా నియంత పాలనకు చరమగీతం పాడాలి

### --జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన

గుంటూరు అర్బన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేసీనా వైకాపా ప్రభుత్వ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ అన్నారు.బుధవారం జిల్లాపార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం పవన్ కళ్యాణ్ చేసిన ప్రసంగంతో వైసీపీ నేతలను జవజీవాలు కుంగిపోయాయన్నారు.రాష్ట్ర రాజకీయాల్లో జనసేన పార్టీ పెను సంచలనం కానుందన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో ముందుకెళ్తున్న



పవన్ కల్యాణ్ నాయకత్వం రాష్ట్రానికి చారిత్రాత్మక అవసరమని బోనబోయిన శ్రీనివాస్ అన్నారు.జనసేన పార్టీ కార్యదరిశ నాయబ్ కమాల్ మాట్లాడుతూ తన కుటుంబ సభ్యుల్ని ఎవరెన్ని రకాలుగా తిట్టినా సహించిన పవన్ కల్యాణ్ తన తోటి నాయకులను,జనసైనికులను ఇబ్బంది పెడితే మాత్రం సహించలేక పోయారన్నారు.ఉప ముఖ్యమంత్రి అంజాద్‌భాషా లాంటి నేతలుముస్ ్లం మైనార్టీలకు ప్రాతినిధ్యం వహించడం మా ఖర్మ అంటూ కమాల్ వ్యాఖ్యానించారు.రాష్ట్రాభివృద్ధి,సంక్షేమం విషయంలో చర్చించడానికి ఏనాడు ముందుకురాని మంత్రులు పవన్ కళ్యాణ్‌ని విమర్శించడానికి మాత్రం పోటీ పడుతూండడం సిగ్గుచేటన్నారు.జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడతూ పవన్ కళ్యాణ్ ఒక్క ప్రసంగం వైసీపీ నేతల రాజకీయ భవిష్యత్తుని అతలాకుతలం చేసిందన్నారు.మూడున్నరేళ్ళుగా వైసీపీ ప్రజాకంటక పాలనతో ప్రజల జీవితం త్రిశంఖు స్వర్గంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్ర చరిత్రలోనే ఇంత అసమర్థ క్యాబినెట్‌ని చూడలేదని,మంత్రులు రబ్బర్ స్టాంపులుగా మారి జగన్‌రెడ్డి ఆడమన్నట్లు ఆడుతూ జీవచ్చవాలుగా బ్రతుకుతున్నారని దుయ్యబట్టారు.ఇక నుంచి ప్యాకేజి,దత్తపుత్రుడు అంటూ పిచ్చి పిచ్చి వాగుడు వాగితే ప్రజాక్షేత్రంలో చెప్పుదెబ్బలు తప్పవని వైసీపీ నేతల్ని గాదె హెచ్చరించారు.విలేకరుల సమావేశంలో ఉపాధ్యక్షుడు అడపా మాణిక్యాలరావు,జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి,తన్నీరు గంగరాజు,దాసరి వెంకటేశ్వరరావు,నెల్లూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.5.76 లక్షలు విలువైన మద్యం ధ్వంసం

తుళ్లూరు, అక్టోబర్19, ప్రభాతవార్తః అక్రమంగా రవాణా చేస్తూ పోలీసులకు దొరికిన రూ.5.76 లక్షల విలువైన మద్యం సీసాలను పోలీసులను ధ్వంసం చేశారు. తుళ్లూరు మండల పరిధిలోని బొమ్మలరోడ్డు సమీపంలో బుధవారం గుంటూరు ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ ఆధ్వర్యంలో అక్రమ మద్యం సీసాలు ధ్వంసం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ మాట్లాడుతూ అక్రమ మద్యం నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారన్నారు. జిల్లా వ్యాప్తంగా, జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పలు కేసుల్లో సీజ్ చేసిన అక్రమ మద్యాన్ని బొమ్మలరోడ్డు సమీపంలో పొక్లెయినర్‌తో ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ధ్వంసం చేసిన వాటిలో తుళ్లూరు మండలం నుంచి రూ.3.9 లక్షల విలువైన 10,569 సీసాలు, తాడికొండ మండలం నుంచి రూ.1.2 లక్షల విలువైన 960 సీసాలు, మేడికొండూరు మండలం నుంచి రూ.66 వేలు విలువైన 434 సీసాలను ధ్వసం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ, జిల్లా ఎస్ఈబీ ఇంఛార్జి బింధు మాదవ్, ఎక్సైజ్ సూపరిండెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, తుళ్లూరు డీఎస్పీ పోతురాజు, తుళ్లూరు తహసీల్దార్ ప్రభాకర్‌రావు, తుళ్లూరు సీఐ ఆనందరావు, ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు, వీరేంద్ర, ఎస్ఐలు సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఒకే బిల్లుతో రోజంతా అక్రమ రవాణా !

### రహదారులపై ప్రమాదకరంగా తిరుగుతున్న లారీలు

### తాళ్లాయిపాలెం డంపింగ్ యార్డులో యథేచ్ఛగా ఇసుక దందా



తుళ్లూరు, అక్టోబర్19, ప్రభాతవార్తః రాజధాని ప్రాంతంలోని తాళ్లాయిపాలెం డంపింగ్ యార్డులో నిల్వ ఉన్న ఇసుక అమ్మకాల అనుమతులు పొందిన కంపెనీ మరో సంస్థకు సబ్‌లీజ్‌కు ఇచ్చి ఇసుక అమ్మకాలు జరుపుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. సదరు సంస్థ సిబ్బంది నిర్వాకం, అధికారుల ఉదాశీనతతో సామాన్యుల ఇసుక కష్టాలు తప్పటం లేదు. ప్రాధాన్యతా పనుల పేరుతో పలు లారీల యజమానులు ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని, సదరు లారీలు ఒకే బిల్లుతో రోజంతా అక్రమ రవాణా చేస్తున్నాయనే విమర్శలున్నాయి. తొలుత ఒక బిల్లుకు నగదు చెల్లించి సదరు ఇసుక ప్రాధాన్యతా పనులకు సంబంధించిన నిర్దేశిత ప్రాంతాలకు తరలింపు, మళ్లీ డంపింగ్ యార్డు నుంచి ఇసుకను లోడ్ చేసుకోని పాత బిల్లు అండతో వేరే ప్రాంతాల్లో అమ్మకాలు జరుపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి అక్కడ టన్ను రూ.625కు మాత్రమే అమ్మాల్సి ఉంది. కానీ అందుకు విరుద్ధంగా జరుగుతోందని, టన్నుకు పెద్ద మొత్తంలో వసూళ్ల చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా, మైనింగ్ అధికారుల మాత్రం ప్రాధాన్యతా పనులకు ప్రత్యేకంగా కూపన్లు జారీ చేస్తున్నట్టు తెలిపారు. తాళ్లాయిపాలెం డంపింగ్ యార్డులో కూపన్లు లేకుండానే ప్రాధాన్యతా పనుల పేరుతో లారీల్లో పెద్ద ఎత్తున ఇసుక తరలింపు జరుగుతోందని, స్థానిక అధికారపార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు పేర్లు చెప్పుకుంటూ పలువురు క్యూ లైన్‌తో సంబంధం లేకుండా నేరుగా డంపింగ్ యార్డులోకి వెళ్లి ఇసుక లోడ్ చేయించుకుంటున్నారని స్థానికులు అంటున్నారు. డంపింగ్ యార్డు వద్ద ఉన్న సిబ్బంది చేతివాటం చూపిస్తూ కావాల్సిన వారిని నేరుగా తీసుకొచ్చి అధిక ధరలకు ఇసుకను విక్రయాలపై అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**లింగాయపాలెంలో నిల్వ ఉన్న ఇసుక అమ్మకాలు కూడా అదే సంస్థకు!**

మరోవైపు అధిక లోడుతో లారీల్లో ఇసుకను నింపుకుని ప్రమాదకరంగా లారీలు రహదారులపై రాకపోకలు సాగించటంతో రాజధాని రహదారులు ధ్వంసం అవుతున్నాయి. అధిక లోడుతో తిరిగే వాహనాలపై అధికారులు చర్యలు తీసుకోవడంలేదు. శైవక్షేత్రం పీఠాధిపతి శివస్వామి తాళ్లాయిపాలెం డంపింగ్ యార్డు నుంచి వచ్చే లారీలు రహదారులను ధ్వంసం చేస్తున్నాయని గత శుక్రవారం రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. కరకట్టపై భారీ వాహనాలు తిరగడం వల్ల భారీ గోతులు పడ్డాయని.. స్కూల్ బస్సు కూడా ఒరిగి బోల్తా పడబోయిందని శివస్వామి తెలిపారు. ఏదేమైనా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, సీసీ కెమెరాలు ఉండకపోవడం తాళ్లాయిపాలెం ఇసుక రీచ్‌లో ఇసుక దందాకు కలిసి వస్తోందని ప్రజలంటున్నారు. అయితే ప్రస్తుతం తాళ్లాయిపాలెం డంపింగ్ యార్డులో ఇసుక తరలింపు పూర్తయింది. కాగా, లింగాయపాలెం ఇసుక డంపింగ్ యార్డులో నిల్వ ఉన్న ఇసుక అమ్మకాలు కూడా అదే సంస్థకే అప్పగించనున్నట్టు సమాచారు. లింగాయపాలెం డంపింగ్ యార్డులో అయినా ఇసుక అక్రమ రవాణా జరగకుండా అధికారులు కఠినంగా ఉంటారో లేదో చూడాలని ప్రజలుకోరుతున్నారు. ఈ వ్యవహారంపై మైనింగ్ ఏడీని వివరణ కోరగా, పాధాన్యత పనులకు సంబంధించి కూపన్లు జారీ చేస్తున్నామని, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడినా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాపై ఎస్ఈబీ అధికారుల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. కాగా, ఇసుక అమ్మకాలు చేపట్టిన సదరు సబ్‌లీస్ సంస్థ ప్రతినిధిని ఫోన్‌లో వివరణ అడిగేందుకు ప్రయత్నం చేయగా ఆయన స్పందించలేదు.

## జాతీయ ఆయుర్వేద దినోత్సవం అవగాహన సదస్సు

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త : స్థానిక పట ్నంబజారులోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకట నారాయణ కళాశాల వేదికగా జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా శ్రీ భాస్కర్ ఆయుర్వేదిక్ హాస్పటల్,పంచకర్మ సెంటర్ వైద్యులు,డాక్టర్ గోకవరపు వెంకటకుమార్, డాక్టర్




జి.వై.ఎస్.భాస్కర్,డాక్టర్ జి.లక్ష్మీ శ్రావణీల ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులకు,ఉపాధ్యాయులకు ఆరోగ్యం పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆరోగ్య నియమాలను తెలియజేస్తూ వారికి తగిన సూచనలు తెలియజేస్తూ,ఉచితంగా ఆయుర్వేద మందులను గత 37సంవత్సరాలుగా ఆయుర్వేద వైద్యంలో సేవలు అందిస్తున్న ధన్వంతరీ మెడికల్ షాప్ వారు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏం.శ్రీనివాసరావు, సుభద్ర, అరుణకుమారి , ఏ.రమాదేవి, ఆర్.సాంబ శివరావు,కార్యదర్శి కే.ఆర్.కే.ప్రభు పాల్గొన్నారు.

# సంక్షేమాంధ్రప్రదేశ్ వైకాపాతోనే సాధ్యం

**పొన్నూరు, అక్టోబరు 19,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంక్షేమ విప్లం సాగుతుందని, ఏపిని సంక్షేమాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పట్టణంలోని 25 వార్డులో బుధవారం గడప గడపకు



గడప గడపకు తిరిగి లబ్ధిపొందిన పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, నాయకులు

మనప్రభుత్వం కార్యక్రమం జరిగింది. వార్డు ఇన్‌చార్జి, వైకాపా ట్రేడ్ యూనియన్ పట్టణాధ్యక్షుడు వట్టిప్రోలు రంగారావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ఆయా కుటుంబాలకు జరిగిన లబ్ధిని వివరించారు. అందుకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నదే వైకాపా ప్రభుత్వ ఉద్దేశమన్నారు. తప్పనిసరిగా మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గతంలో జరిగిన నష్టాలు మళ్ళీ జరగకూడదన్నదే ఈ ప్రభుత్వం ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో సంక్షేమాన్ని అందించిన ఘనత జగన్‌కే చెల్లుతుందన్నారు. ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన అన్ని వాగ్దానాలను నెరవేర్చిన మాట తప్పని నాయకుడిగా ప్రజల హృదయాల్లో నిలిచారన్నారు. ఈ ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధిని చూపి రానున్న రోజుల్లో జగన్మోహనరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి హనుమాన్ ప్రసాద్, కోటా శ్రీనివాసరావు, ఆకుల వెంకటేశ్వరరావు, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), ముస్లీం మైనార్టీ నాయుడకు షేక్ సైఫుల్లా, కుర్రా పాములు, అమిరినేని సాంబశివరావు, దాసరి నారాయణరావు, యర్రంశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడమే ట్రస్ట్ ఆశయం

### - సంఘమిత్ర సమాజసేవా కేంద్రం ఛైర్మన్ ఆకుల

**పొన్నూరు, అక్టోబరు 19,ప్రభాతవార్త:** పేద రైతులకు చేయూతన్విడమే ప్రధాన ధ్యేయంగా సంఘమిత్ర సమాజసేవ కేంద్రం, ఆకుల సాంబశివరావు, సుభద్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రధానోద్దేశమని ఆ సంస్థ ఛైర్మన్ ఆకుల సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని కట్టెంపూడి గ్రామంలోని పేద రైతులకు ఒక్కో రైతుకు ఒక్కో యూరియా బస్తాను ఉచితంగా అందజేశారు. సుమారు 150మంది ఈ లబ్దిని చేకూర్చారు. సంపాదించిన దానిలో కొంత సొమ్మును సేవా కార్యక్రమాలకు ఉపయోగించేందుకే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో యక ౖటి రామయ్య, గ్రామస్తులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీ ప్రింటింగ్‌ను పూర్తిగా నిషేధించాలి

**పొన్నూరు, అక్టోబరు 19,ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఆదేశాల మేరకు పూర్తిగా ప్లాస్టిక్‌ను నిషేధించేందుకు రాజకీయపార్టీల నాయకులు, ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, క్యారీబ్యాగ్స్ తయారు చేసే నిర్వాహకులు సహకరించాలని మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ కోరారు. స్థానిక



మునిసిపల్ కార్యాలయంలో బుధవారం ఫ్లెక్సీ ప్రటింగింగ్ యజమానులు, పట్టణంలోని అన్ని పొలిటికల్ పార్టీల నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. నవంబర్ ఒకటో తేదీ నుంచి పట్టణంలో ఫ్లెక్సీ ప్రింటింగ్, ప్లాస్టిక్ ఫ్లెక్సీల ప్రింటింగ్‌ను పూర్తిగా నిలుపుదల చేయాలని ఆమె కోరారు. వర్తక, వ్యాపార యజమానులు పురపాలక సంఘ పరిధిలో ప్రభుత్వం నిషేధించిన ప్లాస్టిక్ వస్తువులను వాడవద్దని కోరారు.ప్రభుత్వం నిషేధించిన వస్తువులు వాడినట్లయితే వారి వద్ద నుంచి పెనాల్టీ వసూలు చేయడంతోపాటు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో మునిసిపల్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వర్తక, వ్యాపార యజమానులు పాల్గొన్నారు.

# నిషేధిత గుట్కా,ఖైనీలు చట్టరిత్యా నేరం

**రేపల్లె,,ఆక్టోబర్19,ప్రభాతవార్త:**

ప్రభుత్వ నిషేదిత గుట్కా ,ఖైనీల వి క్రయం చట్టరిత్యా నేరమని సెబ్ ఎస్ఐ వై.శ్రీనివాస్ తెలిపారు.అక్రమంగా గుట్కా,ఖైనీలు నిల్వ ఉంచిన నిందితుడ్ని బుధవారం అరెస్టు చేసి గుట్కా,ఖైనీలను సా ్వదీనం చేసుకున్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో సాయి కూల్ డ్రింక్స్ షాపును తనిఖీ చేయగా అ షాపులో సుమారు 722 వివిధ రకాల గుట్కా,ఖైనీల ప్యాకెట్లు ఉన్నాయన్నారు. వాటి విలువ సుమారు రూ.4,530 రూపాలయన్నారు.వీటన్నిటిని స్వాదీనం చేసుకుని అక్రమంగా గుట్కా,ఖైనీలు విక్రయిస్తున్న అలపాటి ఉమామహేశ్వరరావును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడం జరగిందన్నారు.

# వైకాపా ప్రభుత్వ నియంత పాలనకు చరమగీతం పాడాలి

### --జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన

**గుంటూరు అర్బన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేసినా వైకాపా ప్రభుత్వ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ అన్నారు.బుధవారం జిల్లాపార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం పవన్ కళ్యాణ్ చేసిన ప్రసంగంతో వైసీపీ నేతలను జవజీవాలు కుంగిపోయాయన్నారు.రాష్ట్ర రాజకీయాల్లో జనసేన పార్టీ పెను సంచలనం కానుందన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో ముందుకెళ్తున్న పవన్ కల్యాణ్ నాయకత్వం రాష్ట్రానికి చారిత్రాత్మక అవసరమని బోనబోయిన శ్రీనివాస్ అన్నారు.జనసేన పార్టీ కార్యదరిశ నాయబ్ కమాల్ మాట్లాడుతూ తన కుటుంబ సభ్యుల్ని ఎవరెన్ని రకాలుగా తిట్టినా సహించిన పవన్ కల్యాణ్ తన తోటి నాయకులను,జనసైనికులను ఇబ్బంది పెడితే మాత్రం సహించలేక పోయారన్నారు.ఉప ముఖ్యమంత్రి అంజాద్‌భాషా లాంటి నేతలుముస్లీం మైనార్టీలకు ప్రాతినిధ్యం వహించడం మా ఖర్మ అంటూ కమాల్ వ్యాఖ్యానించారు.రాష్ట్రాభివృద్ధి,సంక్షేమం విషయంలో చర్చించడానికి ఏనాడు ముందుకురాని మంత్రులు పవన్ కళ్యాణ్‌ని విమర్శించడానికి మాత్రం పోటీ పడుతూండడం సిగ్గుచేటన్నారు.జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లడతూ పవన్ కళ్యాణ్ ఒక్క ప్రసంగం వైసీపీ నేతల రాజకీయ భవిష్యత్తుని అతలాకుతలం చేసిందన్నారు.మూడున్నరేళ్ళుగా వైసీపీ ప్రజాకంటక పాలనతో ప్రజల జీవితం త్రిశంఖు స్వర్గంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్ర చరిత్రలోనే ఇంత అసమర్థ క్యాబినెట్‌ని చూడలేదని,మంత్రులు రబ్బర్ స్టాంపులుగా మారి జగన్‌రెడ్డి ఆడమన్నట్లు ఆడుతూ జీవచ్ఛవాలుగా బ్రతుకుతున్నారని దుయ్యబట్టారు.ఇక నుంచి ప్యాకేజి,దత్తపుత్రుడు అంటూ పిచ్చి పిచ్చి వాగుడు వాగితే ప్రజాక్షేత్రంలో చెప్పుదెబ్బలు తప్పవని వైసీపీ నేతల్ని గాదె హెచ్చరించారు.విలేకరుల సమావేశంలో ఉపాధ్యక్షుడు అడపా మాణిక్యాలరావు,జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి,తన్నీరు గంగరాజు,దాసరి వెంకటేశ్వరరావు,నెల్లూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# ఫ్యామిలి డాక్టర్ విధానాన్ని విజయవంతం చేయాలి

**బాపట్లరూరల్,ఆక్టోబర్19,ప్రభాతవార్త:** ఈ నెల 21వ తేది జిల్లా పరిదిలో జరుగనున్న ఫ్యామిలి డాక్టర్ విధానాన్ని విజయవంతం చేయాలి నోడల్ అధికారి డాక్టర్ సౌమ్య తెలిపారు. ఈ నెల 21వ తేదిన జరుగనున్న ఫ్యామీలీ డాక్టర్ విధానం నేపద్యంలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లు,104 వాహనాల పనితీరును పర్యవేక్షించడానికి డిప్యూటీ డైరెక్టర్ సౌమ్యను జిల్లా నోడల్ అధికారిగా నియమించారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని విజయవంతం చేసే



నేపద్యంలో కర్లపాలెం ప్రాధమిక ఆరోగ్యకేంద్రం పరిదిలోని యాజలి,వెదుళ్ళపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోని పాండురంగాపురం,నరసాయపాలెం ప్రాదమిక ఆరోగ్యకేంద్రం పరిదిలోని మూలపాలెం హెల్త్ సెంటర్‌ను సందర్శించి ఫ్యామిలి విదానం విజయవంతానికి తీసుకోవల్సిన మెలుకువలను తెలియజేసారు.హెల్త్ సెంటర్‌లో అందించే సేవలు మరింతగా మెరుగు పడాలని సూచించారు.ఒకరికోకరు పరస్పరం సహకరించుకుంటూ ప్రజల ఆరోగ్యం మెరుగు పర్చడంలో ఫ్యామిలీ డాక్టర్ విధానంలో గ్రామాలను సందర్శించి వైద్యాధికారికి పూర్తిగా సహకరించాలన్నారు.ఆరోగ్య శ్రీ కింద శస్త్ర చికిత ్సలు చేయించుకున్న రోగుల సమాచారాన్ని ఎప్పటికి అప్పుడు తెలుసుకోవాలన్నారు. మంచానికే పరిమితమైన వృద్దులకు అవసరమైన చిక్సిలు చేయడంలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాదికారి టి.వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# మండల స్ధాయి స్కూల్ గేమ్స్ 2వ రోజు ప్రారంభం

**కర్లపాలెం,ఆక్టోబర్19,ప్రభాతవార్త:**

మండలస్ధాయి రెండవరోజు స్కూల్ గేమ్స్ పోటీలను మండల విద్యాశాఖాధికారి పి.మనోరంజని ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎంఈవో మనోరంజని మాట్లాడుతూ మండల స్ధాయి స్కూల్‌గేమ్స్ ఎంవిరాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో రెండవరోజు పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు.రెండవ రోజు పోటీల్లో అండర్ 14,అండర 17 విభాగాల్లో వాలీబాల్,టెన్నికాయిడ్, యోగా పోటీలు నిర్వహించి



గెలుపోందిన విద్యార్ధులను ఎంపిక చేయడంజరిగిందన్నారు.ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరుగనున్న నియోజకవర్గస్ధాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ తిరుపతిరావు,పాఠశాల ప్రదానోపాధ్యాయులు సత్యనారాయణ,పిడిసుబ్బాఆరెడ్డి,ఎం గోపి,డి .కోటేశ్వరమ్మ,శ్రీనివాసరెడ్డి,జగదీష్,సాయి,విద్యార్దులు,తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల మహిళలు సామాజిక,ఆర్ధిక రంగాల్లో రాణించాలి

**బాపట్ల,ఆక్టోబర్19,ప్రభాతవార్త:**

స్వయం సహాయక సంఘాల మహిళలు సామాజిక,ఆర్ధిక రంగాల్లో రాణించాలని డిఆర్‌డిఎ పిడి డి.అర్జునరావు తెలిపారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో బుధవారం బాపట్ల జిల్లా మహిళా సమాఖ్య నూతన పాలక వర్గ ఎన్నికలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని 25 మండలాలల మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్ల సమవేశంలో పాల్గొని నూతన పాలక వర్గాన్ని ఎన్నుకున్నారన్నారు. చట్ట ప్రకారం ప్రభుత్వ నిభందనలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ విజయకష్ణన్ అధేశాలమేరకు ఎన్నికు నిర్వహించామన్నారు.బాపట్ల జిల్లా మహిళా సమాఖ్య నూతన వర్గంలో అధ్యక్షురాలిగా చెరుకుపల్లి మండలానికి చెందిన పి.ద్రాక్షావల్లి ఎన్నికయ్యారన్నారు.ఉపాధ్యక్షులుగా పంగులూరి మండలానికి చెందిన పి.గాయత్రి,కార్యదర్శిగా అమర్తలూరు మండలానికి చెందిన ఎన్ స్వర్ణకుమారి,సంయుక్త కార్యదర్శిగా వెటపాలెంకు చెందిన వై.సీతారావమ్మ,కోశాధికారిగా కర్లపాలెం మండలానికి చెందిన సిహెచ్ ధనలక్ష్మిలు ఎన్నికయ్యారన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ అధికారులు సమాఖ్య ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# అద్వాన్న పారిశుధ్యం పై కమీషనర్ ఆగ్రహం

**గుంటూరు నగరపాలక సంస్థ, అక్టోబర్ 19, ప్రభాతవార్త :**

నగరంలో ఎక్కడా గార్బేజ్ వల ్నరబుల్ పాయింట్స్ ఉండడానికి వీల్లేదని,సచివాలయాల వారీగా కార్యదర్శులు,శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని నగర కమీషనర్ కీరి్త చేకూరి ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు.బుధవారం కమీషనర్ కొత్తపేట,ఆర్టీసి కాలనీ,పాతగుంటూరు తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు,గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్‌ను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీచేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వ్యార్ధాలు రోడ్లమీద,కాల్వల్లో వేయడం



వలన అపరిశుభ్రంగా ఉండడంతో పాటు ప్రజారోగ్యానికి కూడా భంగం కలిగే ప్రమాదం ఉంటుందన్నారు.ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరిగితే ఆయా పాయింట్లలో చెత్త వేయరన్నారు.కమర్షియల్ సంస్థలు వ్యార్ధాలను మున్సిపల్ బిన్స్‌లో వేయకూడదని,వ్యర్థాలు సేకరించే కాంట్రాక్టు సంస్థకు నోటీసులు ఇవ్వాలన్నారు.ఆయా సంస్థలు వ్యర్థాలు సేకరించకుంటే కాంట్రాక్టు రద్దుచేస్తామన్నారు.ప్లాస్టిక్ కవర్లు వినియోగం నగరంలో కొనసాగుతుందని,టాస్క్‌ఫోర్స్ బృందాలను మరింత యాక్టివ్ చేసి,ప్రతివారి పనిని సమీక్షించాలని డిప్యూటీ కమీషనర్,ఎంహెచ్‌ఓలను ఆదేశించారు.నగర ప్రజలనుద్దేశించి కమీషనర్ మాట్లాడుతూ చెత్త సేకరణకు నగరపాలక సంస్థ ప్రజారోగ్య కార్మికులు ఇంటి ముందుకే వస్తున్నారని,వారికి డస్ట్ బిన్ల ద్వారా తడి పొడి వేరుగా చెత్త ఇవ్వాలన్నారు.కాల్వల్లో,రోడ్ల మీద వ్యరా ్ధలు వేసి చుట్టుపక్కలవారి అనారోగ్యానికి పరిసరాల అపరిశుభ్రానికి కారణం కావద్దని కోరారు.పర్యటనలో డిప్యూటీ కమీషనర్ వెంకట కృష్ణయ్య,ఎంహెచ్‌ఓ డాక్టర్ భానుప్రకాష్,ఎస్ఎస్ ఆనందకుమార్,శానిటరీ ఇన్‌స్పెక్టర్లు,సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రావీణ్యం సాంపాదించాలి

**పొన్నూరు, అక్టోబరు 19,ప్రభాతవార్త:** వర్క్‌షాపులో చెప్పే విషయాలను శ్రద్ధగా విని గుర్తుంచుకోవాలని చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ మాలెపాటి శ్రీనివాస్ చెప్పారు. చేబ్రోలు



ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఈ, డిఎస్,ఏఐఎంఎల్ గ్రూపులకు చెందిన 300మంది విద్యార్థులకు గగన్ పప్స్, చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా వారం రోజులపాటు వెబ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ యూజింగ్ ఓడ్‌ప్రెస్ అంశంపై వర్క్‌షాపు నిర్వహించారు. వర్క్‌షాపు ముగింపు సభలో పాల్గొన్న డైరెక్టర్ మాలెపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ వర్క్‌షాపుల్లో పాల్గొన్న విద్యార్థులు సులువుగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని సాధించవచ్చన్నారు. సాఫ్ట్‌వేర్ రంగంలో మారుతున్న అంశాలను వర్క్‌షాపుల ద్వారా సులువుగా గుర్తించవచ్చన్నారు. వర్క్‌షాపులో పాల్గొన్న విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్‌ను ఇచ్చారు సభలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ గొట్టిపాటి మస్తాన్‌చౌదరి, ప్రిన్సిపాల్ డాక్టర్ ముపాళ్ళ జనార్ధన్ ఫాల్గొన్నారు. గగన్‌పప్స్ టెక్నికల్ అర్కిటెక్ డి.వెంకట్ విద్యార్థులకు వారం రోజులపాటు వర్క్‌షాపులో అంశాలను వివరించారు.

# రాజధాని రైతులపై దాడి జరిగినతే సహించం

**పొన్నూరు, అక్టోబరు 19,ప్రభాతవార్త:** శాంతియుతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా, సమస్యల పరిష్కారానికి అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్రపై వైసీపి ఎంపి భరత్, అతని అనుచరలు దాడులు చేయడాన్ని సహింబోమని టిడిపి నాయకులు హెచ్చరించారు. రైతులపై జరిగిన దాడికి నిరసనగా టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎంపి మార్గాని భరత్ దిష్టిబొమ్మను



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

దగ్ధం చేశారు. పోలీసులు దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకొన్నప్పటికీ సాధ్యపడలేదు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాజధాని రైతులపై దాడి జరిగిన సహించేదిలేదని హెచ్చరించారు. మార్గాని భరత్‌లాంటి నేరస్తులను ఎన్నుకొంటే ప్రజా స్వామ్యం ఖూని అవుతుందన్నారు. రాజధాని రైతులపై దాడి ద్వారా భరత్ నిజస్వరూపం బయటపడిందన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరించిన మార్గాని భరత్‌లాంటి వారు వచ్చే ఎన్నికల్లో ఇంటికి పోవడం ఖాయమన్నారు. మూడు రాజధానులు వద్దని ఒకే రాజధాని ముద్దని చెప్పారు. మార్గాని భరత్ లాంటి వారిని వైకాపా ప్రోత్సహించడం సిగ్గుచేటన్నారు. మూడు రాజధానులకు ప్రజలు మద్దతుగా ఉంటే వైకాపా ఎమ్మెల్యేలంతా రాజీనామాలు చేసి ప్రజా స్వామ్యంలో తేల్చుకోవాలని టిడిపి నాయకులు సవాల్ విసిరారు. ఎప్పటికీ అమరావతే రాజధానిగా ఉంటుందన్నారు. 2024 ఎన్నికల్లో వైకాపా ఇంటికి పోవడం ఖాయమన్నారు. డిపాజిట్ కూడా ఆపార్టీకి గల్లంతయ్యే విధంగా ప్రజలు తీర్పు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, పిరోజ్‌ఖాన్, అహమ్మద్‌ఖాన్. బండారు వంశీ, మాదల వెంకటేశ్వరరావు, చలమశెట్టి సీతారామయ్య, తోట ప్రసాద్, ఆకుల సాంబశివరావు తదితరులున్నారు.

# పాలనలో పెనుమార్పులు తెచ్చిన ఘనత జగన్‌దే

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, అక్టోబరు 19,ప్రభాతవార్త:** పరిపాలనలో మార్పులు తెచ్చేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సచివాలయ వ్యవస్థ, జిల్లాల పెంపు వంటివి చేపట్టి ప్రజల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించారని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు రాజకీయాలను నేడు కలుషితం చేశారన్నారు. మూడు ప్రాంతాలు అభివృద్ధి పొందేందుకే మూడు రాజధానులు, పాలన వికేంద్రీకరణను ఓర్వలేని చంద్రబాబు, పవన్‌లు రాష్ట్రంలో ఎలాంటి అలజడులు సృష్టించారో రాష్ట్ర ప్రజలందరూ చూశారన్నారు. రాజకీయంగా తాను అనుభవజ్ఞుడని చెప్పుకొంటున్న చంద్రబాబు ఎప్పుడైనా ఇలాంటి వాటిపై ఆలోచన చేశారా? అని ప్రశ్నించారు. ప్రజలకు పాలన చేరువ చేసిన ఘనత జగన్‌దేనన్నారు. జగన్‌కు



వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేని చంద్రబాబునాయుడు జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దుష్ప్రచారం చేస్తున్నాడన్నారు. చంద్రబాబు డైరెక్షన్‌లోనే పవన్ కళ్యాణ్ నిన్న జరిగిన విలేకర్ల సమావేశంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాల్జేసే విధంగా వ్యవహరించారన్నారు. వంగవీటి మోహనరంగా హత్య, ము ద్రగడ పద్మనాభంపై చంద్రబాబునాయుడు చేసిన దాడులప్పుడు మాట్లాడలేని పవన్ కళ్యాణ్, నేడు అసభ్యకరంగా మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. కులంలేదు, మతం లేదని చెప్పిన పవన్ కళ్యాణం ఇప్పుడే ఏ సిద్దాంతో మాట్లాడారో చెప్పాలన్నారు. ప్రజా స్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు పవన్ కళ్యాన్‌కు లేదన్నారు. పవన్ కళ్యాణ్ ప్రవర్తించిన తీరు చూస్తుంటే రాష్ట్రంలో హింసను ప్రేరేపించే విధంగా ఉందన్నారు. వంగవీటి మోహనరంగా హత్య జరిగినప్పుడు, ముద్రగడ పద్మనాభంపై దాడులు చేసి ఆయన కుటుంబాన్ని వేదించినప్పుడు గుర్తురాని ప్రజాస్వామ్యం ఈ రోజు గుర్తుకు వచ్చిందా? అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడే మాటలను ప్రజలు విశ్వసించరన్నారు. గతంలో ఏమి మాట్లాడవో..ప్రస్తుతం ఏమి మాట్లాడుతున్నావో ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ప్రజాస్వామ్యంలో పవన్ కళ్యాణ్ మాట్లాడిన విధానం పూర్తిగా ఆక్షేపణీయమన్నారు. సమావేశంలో ఆకుల వెంకటేశ్వరరావు, బొద్దులూరి రంగారావు, షేక్ సైఫుల్లా, కందుల వెంకట సుబ్బారావు, వట్టిప్రోలు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి

### -మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు

**పొన్నూరు, అక్టోబరు 19,ప్రభాతవార్త:** మనబడి నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు ఆదేశించారు. మండల పరిధిలోని దొప్పలపూడి గ్రామంలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. పనులను నాణ్యతతో, వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి కేంద్రం ద్వారాఅందిస్తున్న సేవలను అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వం రూపొందించిన మెనూ ప్రకారం చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీస్త్రీలకు పౌష్టికాహారం అందుతుందా..?లేదా..? అనే విషయాలను పరిశీలించారు. అదేవిధంగా సచివాలయాన్ని పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా??లేదా? ప్రజలకు జవాబుదారీగా ఉన్నారా?లేరా? అనే విషయాలను పరిశీలన చేశారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, ఈఓపిఆర్డీ పూషడపు శివ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# కెఎన్‌పిఎస్ జిల్లా సభలను విజయవంతం చేయండి

### -రాష్ట్ర కార్యదర్శి కె.క్రిష్ణ

**పొన్నూరు, అక్టోబరు 19,ప్రభాతవార్త:** ఈ నెల 29వ తేదీన గుంటూరు పట్టణంలోని కొరటాల సత్యనారాయణ భవనంలో జరిగే కుల నిర్మూలనా పోరాట సమితి 7వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కెఎన్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.క్రిష్ణ కోరారు. స్థానిక కార్యాలయంలో బుధవారం అందుకు సంబంధించిన గోడపత్రికలను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెఎన్‌పిఎస్ సభ్యులు తోడేటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలను విభజించి పాలిస్తూ, ప్రజల మధ్య కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు పెంచి పోషించే అగ్రకుల పాలకవర్గాల కుట్రలను తిప్పి కొటాలని పిలుపునిచ్చారు. దళిత పీడిత కులాల, మతమైనార్టీ ప్రజలను ఐక్యం చేసే లక్ష్యంతో జరుగుతున్న మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మన్నెం కిషోర్, మూకిరి సునీల్, బలగాని వెంకటేశ్వరరావు, షేక్ సుబాని పాల్గొన్నారు.

# ప్రతి గడపలో సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**అచ్చంపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** ప్రతి గడపలో సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ లక్ష్యమని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మాదిపాడు సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పర్యటించారు. ఎమ్మెల్యే శంకరరావుకు పూలతో మహిళలు స్వాగతి పలికారు. మాదిపాడు గ్రామంతో పాటు జడపల్లి మోటు తండాలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్ళి



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన కరపత్రాలు ప్రజలకు ఇచ్చి ప్రభుత్వ లబ్దిని వివరించారు. సంక్షేమ పథకాలు సరిగా అమలవుతున్నాయా, వాలంటీర్ల తీరు ఎలా ఉంది అంటూ స్దానికులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తేవాలని సూచించారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ మూడున్నరేళ్ళలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. కృష్ణానదిపై వంతెనకు మార్గం సుగమమైందని, అలాగే మాదిపాడు నుంచి జడపల్లి తండా, కంచుమ=బోడు తండా మీదుగా పులిచింతల ప్రాజెక్ట్ వరకు రూ.72 కోట్లతో రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. త్వరలో అనుమతులు రానున్నాయని చెప్పారు. వీటికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శంఖుస్ధాపన చేయిస్తామని తెలిపారు. మాదిపాడు పరిసర ప్రాంతాల ఆరాధ్యదైవమైన సత్తెమ్మతల్లి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆలయానికి వెళ్ళే రహదారి బాగు చేశామని, ఆలయ పరిసరాల్లో అటవీశాఖ అనుమతులతో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. మూడున్నరేళ్ళ పాలనలో మాదిపాడు సచివాలయ పరిధిలో సుమారు రూ.12 కోట్లతో సంక్షేమాభివృద్ధి చేశామన్నారు. పేదల ఆర్ధిక ఎదుగుదల కోసం సంక్షేమ పాలన అందిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు.

# ఉద్యోగులు ఐక్యమత్యంతో సమస్యలను పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలి

**పెదకూరపాడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** ఉద్యోగులు ఐక్యమత్యంతో కలిసిమెలిసి తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలని ఏపిఎన్‌జిఓస్ గుంటూరు జిల్లా



శాఖ పిలుపునిచ్చింది. తమ సమస్యలు త్వరితగతిన పరిష్కరించుకునేందుకు ఉద్యోగుల వెంట నిరంతరం పోరాడుతున్న సంఘం ఏపిఎన్‌జిఓస్ మాత్రమే అని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. అందులో భాగంగా ఉద్యోగులందరూ సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. బుధవారం స్ధానిక పెదకూరపాడు మండల కేంద్రంలో జరిగిన ఏపిఎన్‌జిఓస్ పెదకూరపాడు తాలూకా యూనిట్ మీటింగ్ నిర్వహించారు. స్ధానిక ఉద్యోగులు వివిధశాఖల నుంచి హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్.సతీష్‌కుమార్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సత్తెనపల్లి తాలూకా అధ్యక్షులు పి.మణిరావు, మాచర్ల తాలూకా అధ్యక్షులు ఎస్.పి.ఎస్.సూరిబాబు, అమరావతి యూనిట్ కార్యదర్శి ఆర్.నాగేశ్వరరావు, సత్తెనపల్లి తాలూకా కార్యదర్శి కె.నరసింహారావు, షేక్.రహీమ్, కె.దిలీప్‌కుమార్, రెవిన్యూ, పంచాయితీరాజ్, ట్రెజరీ, ఐసిడిఎస్, వివిధ ప్రభుత్వశాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇడుపులపాయకు రుద్రవరం మహిళలు

- బస్సులను జెండా ఊపి ప్రారంభించిన నంబూరు వసంతకుమారి

**అచ్చంపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** దివంగత నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి దివికేగి ఏళ్ళు గడిచినా మహిళల గుండెల్లో మాత్రం ఇంకా బతికే ఉన్నారు. ఆయన మీద అభిమానంతో అచ్చంపేట మండలం రుద్రవరం గ్రామ మహిళలు ఇడుపుల పాయకు వెళ్ళి వై.ఎస్.సమాధిని దర్శించుకోవాలని భావించారు. రెండు బస్సులు ఏర్పాటు చేసుకొని రుద్రవరం నుంచి



బయల్దేరి ఇడుపులపాయ వెళ్ళారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి నంబూరు వసంతకుమారి బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. బస్సులలో వెళ్ళే మహిళలను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయడం వల్లే వై.ఎస్.రాజశేఖరరెడ్డి పేదల గుండెల్లో చిరస్ధాయిగా నిలిచిపోయారన్నారు.

# విద్యార్ధులను అభినందించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో ప్రతిభ చూపిన జట్టు సభ్యులను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అభినందించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 1,2 తేదీలలో రాజమండ్రిలో నిర్వహించిన టోర్నమెంట్‌కు వివిధ జిల్లాల నుండి పురుషుల, మహిళా టీములు పాల్గొనడం జరిగిందన్నారు. జిల్లా తరపున పాల్గొన్న మహిళా టీం మంచి ప్రతిభ చూపడం సంతోషమన్నారు. క్రీడాకారులు మాట్లాడుతూ తమ కోచ్‌తో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉందన్నారు. అదే విధంగా ఎమ్మెల్యేగోపిరెడ్డి ఆటలలో ఎదిగేందుకు సహాయ సహకారాలు అందిస్తానని ఇచ్చిన హామీ ఎంతో సంతోషంగా ఉందని క్రీడాకారులు తెలిపారు.

# అక్రమ బియ్యం పట్టివేత

**రొంపిచర్ల, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** రొంపిచర్ల మండలంలోని సంతగుడిపాడు గ్రామంలో లలితా పరమేశ్వరి రైస్‌మిల్ నందు రేషన్ బియ్యాన్ని సేకరించి అక్రమ మార్గంలో రవాణా చేస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు అధికారులు దాడులు నిర్వహించారు. మాచవరం గ్రామంలోని రేషన్ దుకాణం నుండి ఒక వాహనంలో వచ్చిన బియ్యాన్ని అధికారులు గుర్తించి తనిఖీ చేశారు. వాహనంలో 50 బ్యాగుల రైస్‌తో పాటు, మిల్లులో 433 క్వింటాళ్ళ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తాన్ని స్టాక్ పాయింట్‌కు తరలించారు. మిల్లు నిర్వాహకులు బాషా, యజమాని సుబ్బారెడ్డి, డ్రైవర్లు శ్రీను, రేషన్ డీలర్లపై రొంపిచర్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టారు. దాడులలో విజిలెన్స్ డిఎస్పీ సి.హెచ్.శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మారెడ్డి, విజిలెన్స్ తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు, సిఎస్‌డిటి కొండారెడ్డి పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి.

# పోలీస్ అమరవీరుల దినోత్సవం

**నరసరావుపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలిపారు. ఈ నెల



21న నిర్వహించే కార్యక్రమానికి సంబంధించి స్ధానిక సత్తెనపల్లిరోడ్డులోని స్టేడియంలో ఏర్పాట్లను వారు పరిశీలించారు. అదనపు ఎస్పీ రామచంద్రరాజు పర్యవేక్షణలో డిఎస్పీ చిన్నకృష్ణ, ఆర్.ఐ.రమణారెడ్డి రిహార్సులను పరిశీలించారు. అనంతరం అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ స్ధూపానికి గౌరవ వందనాన్ని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమర్పించారు.

# ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో క్లీన్ ఇండియా

**నరసరావుపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి శుభ్రం చేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం.ఆర్.శేషగిరిరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను దశలవారీగా తొలగించాలని ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపుకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ ఆజాదీకా అమృత్ మహోత్సవ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్త చెత్తాచెదారం, నిర్వహణలో లేని ప్లాస్టిక్ వ్యర్థాలను గుర్తించి దూరంగా ఉంచాలని ఎంఆర్ శేషగిరిరావు సూచించారు. ప్రిన్సిపాల్ ఎం.ప్రసాదరావు, ప్రోగ్రాం ఆఫీసర్ పి.లక్ష్మణ్, ఎ.నాగరాజా, కార్తిక్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జండర్స్‌కు న్యాయ విజ్ఞాన సదస్సు

**నరసరావుపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** నరసరావుపేట హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. న్యాయాధికారి మహబూబ్ సుభాని కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వారి హక్కులను ఉచిత న్యాయ సహాయం పొందేందుకు తమను సంప్రదించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. మత్తు పానియాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ నిర్వాహకులు పి.ఆనంద్‌బెంజిమెన్, సన్నీ, న్యాయవాదులు చంద్రశేఖర్, హుస్సేన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడులో మాతా శ్రీ హాస్పటల్ ప్రథమ వార్షికోత్సవం

**నరసరావుపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో స్ధానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన మాతా శ్రీ హాస్పటల్ ప్రథమ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి బుధవారం తెలియజేశారు. హాస్పటల్‌లో అందిస్తున్న సేవలను బుధవారం విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. అడ్వాన్స్‌డ్ ల్యాపరో స్కోపి ద్వారా ఎటువంటి గ్యాస్ట్రో, జనరల్ సర్జరీలకైనా కేవలం ఒక్క రోజులోనే అడ్మిషన్, సర్జరీ, డిశ్చార్జి సేవలు ఉంటాయని ఆయన తెలిపారు. పెద్ద నగరాలకు మాత్రమే పరిమితమైన అధునాతన పరికరాలైన వలంపస్ ఎండోస్కోపి, ల్యాపరోస్కోపి, లేజర్ మిషన్, అల్ట్రా సౌండ్ మిషన్ అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే పిత్తాశయంతో రాళ్ళు, 24 గంటల గడుపు నొప్పి, గర్భసంచి ఆపరేషన్‌లు, పేగు జారడం, కడుపులో మంట, గ్యాస్ ట్రుబుల్, ఛాతినొప్పి, ఆకలి లేకపోవడం, రక్తపు విరోచనాలు, మలబద్ధకం వంటి సమస్యలకు వైద్యసేవలను అందిస్తున్నట్లు ఛైర్మన్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి తెలియజేశారు. అదే విధంగా డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో సాధారణ జ్వరాలు, విష జ్వరాలు, బిపి, షుగర్, థైరాయిడ్, కడుపు నొప్పి, దగ్గు, ఆయాసం, పాము కాటు, పేను కాటు, పాయిజన్ కేసులకు అత్యవసర సేవలు అందిస్తామని హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి తెలియజేశారు.



# 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్

**నరసరావుపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ఉపాధ్యాయుల శిక్షణా కార యక్రమం ఎస్ఎస్ఎన్ కళాశాలలో బుధవారం జరిగింది. డిఈఓ వెంకటప్పయ్య మాట్లాడారు. కొన్ని పాఠశాలల నుండి విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలలో పాల్గొనాలని కోరారు. మీ పర్యావరణ వ్యవస్థ గురించి తెలుసుకో, ఆరోగ్యం, పోషణ తెలుసుకో, సామాజిక సాంస్కృతిక పద్ధతులు, స్వీయ విశ్వాసం కోసం పర్యావరణ వ్యవస్థ, సాంకేతిక ఆవిష్కరణ అనే అంశాలకు సంబంధించి పాఠశాల స్థాయి గ్రామీణ, పట్టణ స్థాయిలలో ప్రయోగాల ద్వారా విద్యార్థులు పోటీలో పాల్గొనాలని జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏఏ మధుకుమార్ సూచించారు.కార్యక్రమంలో షేక్.మహ్మద్ గౌస్, రీసోర్స్‌పర్సన్‌లు వీరప్పయ్య, అప్పారావు, మస్తాన్, శివనాగేశ్వరరావు,సీతారామయ్య, హనుమంతరావు, మద్దుకూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చీమలమర్రిలో భూరక్ష పథకం పరిశీలన

**నకరికల్లు, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** మండలంలోని చీమలమర్రి గ్రామంలో జగనన్న శాశ్విత భూ హక్కు, భూరక్ష పథకంలో భాగంగా రీ సర్వేను తహశీల్దార్ ఎస్.సురేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో డ్రోన్ పరికరం ద్వారా గ్రౌండ్ కంట్రోల్ పాయింట్లు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొద్ది రోజుల్లో పూర్తిస్థాయి రీ సర్వే ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. భూ యజమానులందరూ భూమి హక్కు పత్రాలతో సర్వే చేసే సమయంలో పాల్గొని సర్వే సిబ్బందికి సహకరించాలని తహశీల్దార్ సురేష్ కోరారు. కార్యక్రమంలో చంద్రబాబు, విజయ్‌కుమార్, రమణారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బిసి వెల్ఫేర్ జేఏసి ఆధ్వర్యంలో సమావేశం

**నరసరావుపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** స్థానిక ఎన్‌జిఓహోంలో బిసి వెల్ఫేర్ జేఏసి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బొందిలి శ్రీనివాససింగ్, బత్తుల వెంకటేష్, డి.వెంకటేశ్వరరావు, షేక్.ఖాశింపీరా, మాడిశెట్టి మోహన్, పి.వీరాంజనేయులు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పల్నాడు జిల్లాకు సంబంధించి, ఉద్యోగుల రిజర్వేషన్లకు సంబంధించి పదోన్నతులలో అవకాశం కల్పించాలని తీర్మానం చేశారు. అదే విధంగా రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు, జగన్‌మోహన్‌రావుల దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్తామన్నారు. అదే విధంగా బిసి హాస్టల్స్‌ను సందర్శించి ఆయా సమస్యలను ఎమ్మెల్యే గోపిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# సాయి తిరుమల ఎన్‌విఆర్ కళాశాలలో క్లీన్ ఇండియా కార్యక్రమం

**నరసరావుపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** సాయి తిరుమల ఎన్‌విఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా కార్యక్రమం జరిగింది. ప్రత్యేక శ్రమదాన కార్యక్రమాన్ని విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుధీర్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదులకు పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. డైరెక్టర్ బి.శౌరిరాజు మాట్లాడుతూ తమ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు జొన్నలగడ్డ గ్రామంలో గతంలోనూ వనం - మనం కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో తమ విద్యార్థులు భాగస్వాములు అవుతున్నారని డైరెక్టర్ శౌరిరాజు తెలియజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ అప్పిరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హరికృష్ణ పాల్గొన్నారు.

# చేతుల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

**వినుకొండ, అక్టోబర్19, ప్రభాతవార్త:** గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే వారోత్సవాల్లో భాగంగా చేతుల పరిశుభ్రతపై పట్టణంలోని లవోలా పాఠశాల విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల్లో సాగింది. చేయి చేయి కలుపుదాం ఆరోగ్యాన్ని పరిరక్షిద్దాం, ఆరోగ్యమే మహాభాగ్యం, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది అంటూ నినాదాలు చేస్తూ పుర ప్రజలకు అవగాహన కల్పించాలి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం రవి, స్వచ్ఛంద సేవా సంస్థ ఫెసిలిటెటర్ హెమీమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నేడు శావల్యాపురంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

**శావల్యాపురం, అక్టోబర్19, ప్రభాతవార్త:** నేడు మండలకేంద్రమైన శావల్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని వైద్యాధికారి సయ్యద్ ఇబ్రహీం బుధవారం తెలిపారు. అమెరికన్ అంకాలజి ఇనిస్టిట్యూట్ సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శిబిరానికి హాజరయ్యే వారు తమ పరిధిలోని ఏఎన్ఎంల వద్ద పేర్లు నమోదు చేయించుకోవాలని చెప్పారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు క్యాప్ ఉంటుందని ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆరు డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు అనుమతులు

**శావల్యాపురం, అక్టోబర్19, ప్రభాతవార్త:** మండలంలోని వేల్పూరు, పోట్లూరు, శావల్యాపురం, కనమర్లపూడి, మతుకుమల్లి, కారుమంచి గ్రామాల్లో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చినట్లు తహశీల్ధార్ జాన్ సైదులు తెలిపారు. లైబ్రరీ ఏర్పాటుకు 5సెంట్ల స్థలం అవసరం ఉందని పరిశీలించి నిర్మాణాలు ప్రారంభిస్తామని చెప్పారు.

# విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించాలి

**శావల్యాపురం, అక్టోబర్19, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన శావల్యాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రథమ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు బుధవారం జరిగాయి. కార్యక్రమంలో హెచ్ఎం పులిపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. రిసోర్స్ పర్సన్ బిళ్ళా రాజా రమేష్, సీఆర్పిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అమూల్ పాల సేకరణ పెంపుకు కృషి చేయాలి

**శావల్యాపురం, అక్టోబర్19, ప్రభాతవార్త:** అమూల్ పాల ఉత్పత్తిదారులకు ప్రభుత్వం వివిధ రాయితీలను, ఉచిత పశు వైద్య సేవలను రుణాలను అందజేస్తుందని అమూల్ మెంటార్ గణేష్ కుమార్ అన్నారు. మండలంలోని వేల్పూరు, పోట్లూరు గ్రామాల్లోని అమూల్ పాల సేకరణ కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం సచివాలయాల్లో సీసీలు, వీవోఏలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో సమావేశమై మాట్లాడారు. పాల సేకరణ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను డ్వాక్రా మహిళలకు, ప్రజలకు వివరించి పాల సేకరణ పెంపుకు కృషి చేయాలని తెలియజేశారు.



# చినకంచర్లలో సిమెంటురోడ్డు, సైడు డ్రైన్ పనులు ప్రారంభం

**వినుకొండ, అక్టోబర్19, ప్రభాతవార్త:** మండలంలోని చినకంచర్ల గ్రామంలో రూ. 20లక్షలు నిధులతో సైడు డ్రైయిన్, సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు సర్పంచ్ పూరేటి నాగేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ ఏఈ వెంకటేశ్వరస్వామి, కార్యదర్శి సి. శ్రీనివాసరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సైదారావు తదితరులు పాల్గొన్నారు.



# కరెంటు బిల్లుల చెల్లింపుకు పాత విధానమే కొనసాగించాలి

**శావల్యాపురం, అక్టోబర్19, ప్రభాతవార్త:** శివారు గ్రామాల్లో కరెంటు బిల్లుల చెల్లింపు పాత విధానంలోనే కొనసాగించాలని మండల టీడీపీ నాయకులు గుంటూరు సాంబశివరావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ బిల్లులను సచివాలయాల్లో చెల్లించాలని అధికారులు చెబుతున్నారన్నారు. అయితే శివారు గ్రామాల్లో ఉండే ప్రజలు రెండు, మూడు కిలో మీటర్ల మేర నడిచి రావాల్సి ఉంటుందని కాబట్టి పాత పద్ధతే కొనసాగించాలన్నారు. లేదంటే ప్రజలు ఇబ్బందులు పడాల్సి ఉంటుందని తెలియజేశారు.


# జగనన్న గోరుముద్ద ప్రారంభం

**పెదకూరపాడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గారపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్దను అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కొండమీద వెంకటేశ్వర్లు పున: ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద ద్వారా మెనూ ప్రకారమే భోజనం వండి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతకు అండగా రైతు పరామర్శ యాత్ర

**పెదకూరపాడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** అకాల వర్షాలకు అతలాకుతలమైన పంట పొలాలను పరిశీలించి రైతుకు అండగా నిలిచేందుకు తలపెట్టిన అన్నదాతకు అండగా పరామర్శ యాత్రకు మద్దతుగా పల్నాడు జిల్లా తెదేపా రైతు సంఘం కార్యదర్శి భాష్యం ఆంజనేయులు పాల్గొని రైతులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెదేపా గ్రామ పార్టీ అధ్యక్షులు భావన రాంబాబు, రైతులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం

**పెదకూరపాడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెదకూరపాడు నందు బుధవారం టీచింగ్ ఎట్ ది రైట్ లెవెల్ 3,4,5 తరగతులు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వై.ప్రసాద్‌రావు కోర్సు డైరెక్టర్ గా వ్యవహరించారు. కరోనా రెండు సంవత్సరాల కారణంగా విద్యాస్థాయి, అభ్యసన ప్రక్రియ గణనీయంగా పడిపోయిందన్నారు. విద్యార్థి వయస్సుకు తగిన స్థాయిలో విద్యా బోధన ఉండాలన్నారు. విద్యార్థులు కృత్యాలు సంభాషణ, చదవడం, రాయడం అనేవి టిఏఆర్ఎల్ యొక్క ప్రధానమైన అంశమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రదం స్వచ్ఛంద సంస్థ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో మండలస్థాయి రిసోర్స్‌పర్సన్స్ ఎం.చెంచురెడ్డి, బాజే షాహిద్‌బాబా, వి.శివ వ్యవహరించారు. ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, సిఆర్‌పి జ్యోతి పాల్గొన్నారు.

# అందరికీ నచ్చే పవర్‌ఫుల్ ఎంటర్‌టైనర్

## -'ప్రిన్స్' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో యూనిట్


ప్రముఖ హీరో శివకార్తికేయన్ హీరోగా అనుదీప్ కెవి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ప్రిన్స్'. తెలుగు, తమిళ, భాషల్లో ఏకకాలంలో తెరకెక్కిన చిత్రమిది.. ఈచిత్రంలో మారియా ర్యాబోషప్క హీరోయిన్‌గా నటిస్తోంది.. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో సునీల్‌నారంగ్, డి.సురేష్‌బాబు, పుస్కూర్ రామ్మోహన్‌రావు కలిసి శ్రీ వెంకటేశ్వర సినిమాస్




ఎల్ఎల్‌పి , సురేష్ ప్రొడక్షన్స్, శాంతి టాకీస్ బ్యానర్లపై నిర్మించారు. అక్టోబర్ 21న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. పాన్‌ఇండియా స్టార్ హీరో విజయ్ దేవరకొండ, స్టార్ డైరెక్టర్ హరీశ్‌శంకర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. శివకార్తికేయన్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని గొప్పగా నిర్మించి దీపావళికి విడుదల చేస్తున్నామని తెలిపారు.. ప్రేక్షకులకు మంచి వినోదం అందిస్తుందని అన్నారు.. నిర్మాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. దర్శకుడు తన స్టయిల్‌లో ప్రిన్స్ అందిరికీ నచ్చేలా తీర్చిదిద్దారని అన్నారు.. బ్రిటీష్ అమ్మాయితో ప్రేమలో పడటం ఈసినిమా లైన్ అన్నారు. దీన్ని అనుదీప్ హిలేరియస్‌గా ప్రజెంట్ చేశారని అన్నారు.. అక్టోబర్ 21న థియేటర్లలో నవ్వులు కురిపించబోతోందని పేర్కొన్నారు.. ప్రేక్షకులను ఈచిత్రం ఎంటర్‌టైన్ చేస్తుందన్నారు. మంచి టీంతో కలిసి పనిచేయటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, ఈ వేడుకలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రంలో ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు.. శివకార్తికేయన్ జర్నీ తనకు చాలా బాగా నచ్చిందన్నారు.. కార్యక్రమంలో ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి వీడియో సందేశం పంపారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు హరీష్‌శంకర్, అనుదీప్, మారియా ర్యాబోషప్క, తమన్, మనోజ్ పరమహంస, ప్రేమ్‌జీ, సత్యరాజ్, రామ జోగయ్యశాస్త్రి, జాన్వి తదితరులు మాట్లాడారు.

# బర్త్‌డేకు డబుల్ ట్రీట్!

పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్ తాజాగా మూడు సినిమాలు చేస్తున్నారు. వీటిలో ముందుగా మైథలాజికల్ మూవీ 'ఆదిపురుష్' వచ్చేఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. దర్శకుడు ప్రశాంత్ నీల్




తెరకెక్కిస్తున్న 'సలార్' మూవీ సెప్టెంబర్ 28న విడుదల కాబోతోంది. మరొక సైన్స్‌ఫిక్షన్ జానర్ మూవీ ప్రాజెక్టు కె 2024 ప్రథమార్థంలో విడుదల అవుతుంది.. కాగా ప్రస్తుతం మూడు చిత్రాల షూటింగ్‌లతో ఆయన బిజీగా ఉన్నారు.. ఈనెల 23న ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా ఆయన చేస్తున్న ప్రాజెక్టుల నుంచి సర్‌ప్రైజ్‌లు ఉంటాయని అభిమానులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

# కర్నూలు కొండారెడ్డి బురుజు వేదికగా టైటిల్ లాంచ్

'నటసింహ' నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ మలినేని గోపీ చంద్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'ఎన్‌బికె 107' టైటిల్ లాంచ్ ఈనెల 21న జరగనున్న సంగతి తెలిసిందే.. ఈ వేడుక వేదికగా కర్నూలు కొండారెడ్డి బురుజును ఎంపిక చేశారు.. బాలీవుడ్‌లో తొలి సారిగా కొండా రెడ్డి బురుజు వేదికగా జరుపు కుంటున్న చిత్రం కావటం విశేషం... అక్టోబర్ 21న రాత్రి 8.15 గంటలకు టైటిల్ లాంచ్ ముహూర్తంగా ఖరారు చేశారు.. కాగా ఈచిత్రం శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇంకా దునియా విజయ్, వరలక్ష్మి శరత్‌కుమార్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు. బాలకృష్ణ, గోపీచంద్ మలినేని చిత్రాలకు బ్లాక్‌బస్టర్ ఆల్బమ్స్‌ను అందించిన థమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. స్టార్ రైటర్ సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందిస్తున్నారు.



# 'సర్దార్..అన్ని రుచులున్న విందు భోజనం

హీరో కార్తి, అభిమన్యుడు చిత్రం ఫేం దర్శకుడు పిఎస్ మిత్రన్ కాంబినేషన్‌లో ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మించిన చిత్రం సర్దార్.. ఎస్.లక్ష్మణ్‌కుమార్ నిర్మించారు. స్పై యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందుతోంది. ఈచిత్రంలో రాశీఖన్నా, రజిషా విజయన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. దీపావళి కానుకగా అక్టోబర్ 21న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రాన్ని తెలుగులో కింగ్ నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు. ఈనేపథ్యంలో దర్శకుడు పిఎస్ మిత్రన్ మీడియాతో మాట్లాడారు. నా తొలి చిత్రం అభిమన్యుడు. డబ్బింగ్ చేస్తున్నప్పుడే సర్దార్ ఐడియా వచ్చింది.. నా రచయితల్లో ఒకరితో ఆలోచన పంచుకుని దాన్ని డెవలప్ చేశాం.. నిర్మాత లక్ష్మణ్‌గారికి ఈ కథ చెప్పాను.. ఆయన కార్తిగారిని కలవమన్నారు. కార్తిగారికి సర్దార్ ఐడియా బాగా నచ్చింది.. మరో ఆలోచన లేకుండా ఈసినిమా తప్పకుండా చేస్తున్నామని అన్నారు.వర్తమాన కాలంతోపాటు 1980లో నడిచే కథ ఇది.. ఇండియన్ ఇంటలి జెన్స్ ఒక స్పై ని తయారు చేయాలని ప్రయత్నిం చింది.. అయితే సైన్యంలో పని చేసే వ్యక్తిని గూఢ చారిగా మార్చటం అంత సులువు కాదు. గూఢచారికి నటించటం రావాలి.. మారువేషాలు వేయటం తెలి యాలి.. దీనికి బదులు ఒక రంగస్థల నటుడిని గూఢ చారిగా మార్చారు. ఇది యదార్ధంగా జరిగింది.. ఈ సంఘటన సర్దార్ కథకు ఒక స్ఫూర్తి. అలాగని ఇది పూర్తిగా యదార్ధ కథ కాదు.. కొన్ని యదార్ధ సంఘటనల స్ఫూర్తితో చేసిన కథ ఇది.. ఇందులో కార్తి పాత్ర చాలా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది.. ఇందులో రెండు విభిన్న పాత్రల్లో తండ్రి కొడుకులుగా కన్పింస్తారు. ఒకరి పాత్రకు మరొకరి పాత్రకు వైవిధ్యంగా ఉంటుంది. గూఢచారి పాత్ర ఎలాంటి గుర్తింపును కోరుకోదు. తన ఉనికి గురించి బయట ప్రపంచానికి తెలియదు.. మరో పాత్ర ప్రతి చిన్న దానికి పబ్లిసిటీని కోరుకుంటుంది.. ఈ పాత్రలు రెండూ తెరపై చూడటానికి చాలా ఆసక్తికరంగా ఉంటాయి.. నేను ఇప్పటి వరకు పనిచేసిన నటుల్లో కార్తి ది బెస్ట్ . తన పాత్ర పట్ల చాలా అంకిత భావంతో పనిచేస్తారు. సినిమాకు ఉపయోగపడే చాలా ఆలోచనలను పంచుకుంటారు. ఆయన తాజా చిత్రం పిఎస్1 ఘన విజయం సాధించింది.. సర్దార్ ఈ విజయాన్ని కొనసాగిస్తుందని నమ్ముతున్నాను.. సర్దార్ చిత్రం అన్ని రుచులు గల ఫుల్ మీల్స్ లాంటి సినిమా.. లవ్, కామెడీ, యాక్షన్ బలమైన ఎమోషన్, సోషల్ కాన్సెప్ట్ ఉన్న సినిమా ఇది.. అన్నివర్గాల ప్రేక్షకులను అలరిస్తుంది.. రాశీఖన్నా, రజిషా విజయన్ పాత్రలు కథలో చాలా కీలకంగా ఉంటా యి. వారి పాత్రలను అద్భుతంగా చేశారు.. అలాగే ఈచిత్రంలో లైలా పాత్ర కూడ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. దీపావళికి వస్తున్న అన్ని సినిమాలు బ్లాక్‌బస్టర్స్ కావాలని కోరుకుంటున్నానను.. అన్నపూర్ణ స్టూడి యోస్ నా ఫేవరేట్ ప్రొడక్షన్ హౌస్.. నాగార్జునగారి అతిథ్యం అద్భుతంగా ఉంటుంది.. ఆయకు కార్తికి మంచి అనుబంధం ఉంది.. వారిద్దరూ కలిసి ఊపిరి లాంటి సినిమా చేశారు.. అన్నపూర్ణ స్టూడియోస్ సర్దార్‌ను తెలుగులో విడుదల చేయటం గొప్పగా, ఆనందంగా ఉంది.. కొత్తగా చేయబోతున్న ప్రాజెక్టుల విషయానికొస్తే. అఖిల్‌తో ఒక సినిమా చేసే ఆలోచన ఎప్పటి నుంచో ఉంది.. అయితే ప్రస్తుతం నా దృష్టి అంతా సర్దార్ విడుదలపైనే ఉంది.



# 'తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు'



హోంబలే ఫిలింస్ పతాకంపై విజయ్ కిరగందూర్ నిర్మించిన తాజా చిత్రం 'కాంతార'. రిషబ్ శెట్టి హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించారు. ఈచిత్రం కన్నడ వెర్షన్‌లో సెప్టెంబర్ 30న విడుదలై సంచలనం సృష్టించింది. తాజాగా తెలుగు, మలయాళ, హిందీ భాషల్లో ఈనెల 15న విడుదలైంది.. భారీ కలెక్షన్లు రాబడుతోంది.. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ గీతా ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తెలుగులోరిలీజ్ చేశారు. ఈసందర్భంగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది. అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ఆదరించిన తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు అని అన్నారు. త్వరలో రిషబ్‌శెట్టి మా బ్యానర్‌లో సినిమా చేయటానికి ఒప్పుకున్నందుకు చాలా ఆనందంగా ఉందనాన్రు. కార్యక్రమంలో చిత్ర హీరో, దర్శకుడు రిషబ్‌శెట్టి, రామారావు, ప్రమోద్‌శెట్టి, హీరోయిన్ సప్తమి గౌడ, లిరిక్ రైటర్ రాంబాబు గోశాల తదితరులు మాట్లాడారు.



లేటెస్ట్ ఫొటోషూట్ రాశీ సింగ్

# జపాన్ ఫుడ్‌తో చెర్రీ దంపతులు ఎంజాయ్



మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, ఆయన సతీమణి ప్రస్తుతం జపాన్ టూర్‌లో ఉన్న సంగతి విదితమే..ఇదిలా ఉండగా రామ్‌చరణ్, ఎన్టీఆర్ కలిసి నటించిన భారీ పాన్‌ఇండియా మూవీ ఆర్‌ఆర్‌ఆర్ విడుదలై ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే.. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా రూ.1150 కోట్ల కలెక్షన్లు రాబట్టుకుందని మేకర్స్ వెల్లడించారు కూడ.. కాగా ఈచిత్రంపై హాలీవుడ్‌కు చెందిన అనేకమంది సాంకేతిక నిపుణులు, నటులు పొగడ్తలతో ముంచెత్తారు. దర్శకుడు రాజమౌళి ప్రతిభకు గ్లోబల్‌గా భారీ రీచ్ వచ్చింది. కాగా అక్టోబర్ 21న ఆర్‌ఆర్‌ఆర్ మూవీ జపాన్‌లో విడుదల కానుంది.. ప్రమోషన్స్ నిమిత్తం రామ్‌చరణ్ ఆయన సతీమణి ఉపాసన, ఎన్టీఆర్, రాజమౌళి జపాన్‌కు చేరుకున్నారు. భార్య ఉపాసనతో రామ్‌చరణ్ అక్కడి స్థానిక స్నేహితులతో కలిసి హోటల్‌లో ఫుడ్ తింటూ హ్యాపీ గా ఎంజాయ్ చేశారు.



# హైదరాబాద్ బిర్యానీ రుచి చూశా...

టాలీవుడ్ హీరో విష్ణు మంచు, సన్నీలి యోన్, పాయల్ రాజ్‌పుత్ హీరోహీరో యిన్లుగా నటిస్తున్న తాజా చిత్రం 'జిన్నా'.. డైనమిక్ డైరెక్టర్ ఈషాన్ సూర్య దర్శకత్వం వహిస్తున్నారు.. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫిల్మ్‌ఫ్యాక్టరీ బ్యానర్లపై ఈచిత్రం కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..ప్రముఖ రచయిత కోన వెంకట్ కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం సమకూరుస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ , హిందీ భాషల్లో ఈచిత్రం ఈనెల 21న గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా స్టార్‌హీరోయిన్ సన్నీ లియోన్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే..

తెలుగులోపూర్తిస్థాయిలో నటిస్తున్న నా తొలిచిత్రమిది... లాక్‌డౌన్‌లో నాకే కథ చెప్పారు.. మోహన్‌బాబుగారి ప్రొడక్షన్ హౌస్‌లో మంచు విష్ణుతో తొలిసారిగా నటిస్తున్న సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ ఇది.. ఇలాంటి కథలు అంటే నాకు చాలా ఇష్టం.. అందుకే ఈ కథ నచ్చి సినిమా చేస్తున్నాను.. ఇందులో రేణుక అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నాను.. డెఫ్ అండ్ డమ్ పాత్రలో చాలా ఛాలెంజింగ్‌గా అన్పిస్తుంది.. ఈసినిమాలో మంచి స్టార్ క్యాస్ట్‌తో పాటు చాలా డిఫరెంట్ క్యారెక్టర్లు ఉంటాయి.. మేం కొన్నిఫన్నీ , ఫ్రాంక్ వీడియోస్ చేశాం.. అవని సన్నీ రీల్స్, విష్ణు, ఆయన టీంతో నేను విడుదల చేసిన రీల్స్‌కు సోషల్‌మీడియాలో మంచి స్పందన వచ్చింది.. విష్ణు చాలా ఎనర్జిటిక్ పర్సన్. తనతో వర్క్‌చేయటం చాలా కంఫర్ట్‌గా ఉంది. పాయల్ రాజ్‌పుత్‌తో యాక్ట్ చేయటం చాలా సంతోషంగా ఉంది. హైదరాబాద్ బిర్యానీ రుచి చూశాను.. చాలా బాగుంది.. ఇక్కడి ప్రేక్షకులు చక్కటి అభిమానం చూపుతారు.. అలాగే నాకు హైదరాబాద్, కొచ్చి, చెన్నై ఇలా దక్షిణాది ఫిల్మ్ ఇండస్ట్రీతో చాలా క్లోజ్‌నెస్ ఉంది.. ఇక్కడ నాకు విష్ణు ఫ్యామిలీ చక్కటి హాస్పిటాలిటీ కల్పించింది.. దర్శకుడు సూర్య చక్కటి ట్రాన్స్‌లేట్ చేసుకుని తనకు ఏది కావాలో అది నా నుంచిచక్కటి నటనను రాబట్టుకున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ సినిమాలు చేసినా, ప్రతి టీం డిఫరెంట్ వేలో వర్క్‌చేస్తారు.. ప్రస్తుతం నా వద్ద నాలుగు ప్రాజెక్టులు సిద్ధంగా ఉన్నాయి.. అవన్నీకూడ ఒకదానికొకటి డిఫరెంట్‌గా ఉండే ప్రాజెక్టులు. చాలా క్యూరియాసిటీ ఉంది. అలాగే డి గ్లామర్ రోల్‌లో అనురాగ్ కశ్యప్‌తో హిందీలో ప్రస్తుతం ఒక సినిమా చేస్తున్నాను.. మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న 'జిన్నా' ప్రేక్షకులందరికీ కచ్చితంగా నచ్చుతుందని భావిస్తున్నాను.

vaartha.com

# ఓటిటి రిలీజ్ డేట్

బాలీవుడ్ స్టార్ జోడీ రణబీర్ కపూర్, ఆలియా భట్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం బ్రహ్మాస్త్ర.. ఆయాన్ ముఖర్జీ తెరకెక్కించారు.. భారీ విజువల్ వండర్‌గా ఈచిత్రం ఇండియన్



సినిమా నుంచి ఒక బెస్ట్ విజువల్స్ కలిగిన సినిమాగా పాన్‌ఇండియా స్థాయిలో రిలీజై భారీ వసూళ్లు రాబట్టిన విషయం తెలిసిందే. ఇపుడు ఓటిటిలో రాబోతోంది.. ఈచిత్రాన్ని ప్రముఖ ఓటిటి హాట్‌స్టార్ భారీఎత్తున కొను గోలు చేసిన సంగతి విదితమే.. ఈచిత్రం నవంబర్ 4నుంచి స్ట్రీమింగ్‌కు రాబోతున్నట్టు సమాచారం. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# అందరినీ మెప్పించేలా 'ఓరి దేవుడా'

విశ్వక్‌సేన్, మిథిలా పాల్కర్, ఆశాభట్ హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓరి దేవుడా'.. పివిపి బ్యానర్‌పై ఈచిత్రాన్ని ప్రసాద్ వి.పొట్లూరి నిర్మించారు. అశ్వమారి ముత్తు దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రముఖ హీరో వెంకటేష్ ఈచిత్రంలో దేవుడు పాత్రలో అలరించనున్నారు. ఈసినిమాను దీపావళికానుకగా ఈనెల 21న విడుదలచేస్తున్నారు.. ఈ నేపథ్యంలో నాయికలు మిథిలా పాల్కర్, ఆశాభట్ తాజాగా మీడియాతో మాట్లాడారు. ఈసినిమాలో పాత్రలు ఎలా ఉంటాయో తెలిపారు. మాటల్లో కంటే వెండితెరపై చూస్తూనే థ్రిల్లింగ్‌గా ఉంటుందన్నారు. ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే చక్కటి రొమాంటిక్ కామెడీ మూవీ అన్నారు. విశ్వక్‌సేన్ అద్భుతంగా నటించాడని, మంచి కోస్టార్ అని అన్నారు. ఆయనతో నటించటం చాలా కంఫర్ట్‌బుల్‌గా ఉందని తెలిపారు.. ఇక దేవుడు పాత్రలో వెంకటేష్‌గారు నటించారని, కథకు, ఆయనకున్న సంబంధం ఏంటనేది చాలా ఆసక్తికరంగా ఉంటుందన్నారు. చిన్ననాటి స్నేహితురాలే భార్యగా వస్తే ఓయువకుడి జీవితంలో ఏం జరిగింది అనే విషయాన్ని దర్శకుడు అశ్వత్ అత్యద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించారిన అన్నారు. అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పించేలా ఈచిత్రం ఉంటుందని అన్నారు.



# స్కూల్లో మైదాబాల్ అనేవారు..



ఐశ్వర్యమీనన్.. సిద్ధార్థ్ అమలాపాల్ జోడీగా నటించిన 'లవ్ ఫెయిల్యూర్' చిత్రంలో నటిగా కెరీర్‌ను స్టార్ట్ చేసింది.. ఆ తర్వాత తమిళ మూవీ 'ఆపిల్ పెన్నె'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది.. ఆపై వీర, తమిళ పదం2 చిత్రాల్లో నటించిన మంచి గుర్తింపు పొం దింది. ప్రస్తుతం నిఖిల్‌తో కలిసి 'స్పై' చిత్రంలో నటిస్తోంది. ఈచిత్రంల యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రం స్పై మూవీ ఆమె నటిస్తున్న తొలి తెలుగు సినిమా కావటం విశేషం.. కాగా అయిదు భాషల్లో ఈచిత్రం రూపొందనుంటం మరో విశేషం. ఈచిత్రంతో తెలుగులో చాలా హోప్స్ పెట్టుకుందని తెలిసింది.. ఇదిలా ఉంటే అమ్మడు వెబ్‌సిరీస్‌ల్లో కూడ అరంగేట్రం చేసింది. అరుణ్ విజయ్ వాణీ భోజన్‌తో కలిసి తమిళ్ రాక్స్ అనే వెబ్ సిరీస్‌లో నటించి మంచి పేరు తెచ్చు కుంది. మరోవైపు సోషల్ మీడియాలో అమ్మడు కాస్త రచ్చచేస్తూనే ఉంటోంది.. తాజాగా సోషల్‌మీడియా వేదికగా బాక్సింగ్‌న గ్లౌవ్స్‌ను ధరించి వర్కవుట్లు చేస్తున్న ఫొటోలను అభిమానులతో పంచుకుంది.. అంతేకాదు వీటికి ఆసక్తికరమైన వ్యాఖ్యలుకూడ జతచేసింది. వ్యక్తిగత విషయాలను ప్రస్తావించింది.. చిన్నపుడు లావుగా ఉండటం వల్ల స్కూల్‌లో అందరూ మైదాబాల్ అని పిలిచేవారని అది తనను చాలా బాధించిందని పేర్కొంది. దీంతో ఫిట్నెస్‌పై ప్రత్యే శ్రద్ధపెట్టానని పేర్కొంది. ప్రస్తుతం తాజా ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఎన్నికల నిర్వహణలో అవకతవకలు
# కౌంటింగ్ వేళ శశిధరూర్ సంచలనం

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో పోలైన ఓట్ల లెక్కింపు ఢిల్లీ ఎఐసిసి కార్యాలయంలో చురుగ్గా జరుగుతోంది. ఈ సమయంలో అధ్యక్ష ఎన్నికల అభ్యర్థి శశిధరూర్ సంచలనం రేపారు. ఇప్పటి వరకూ ఎన్నికల్లో అధిష్టానం పక్షపాతం లేకుండా ఇద్దరు అభ్యర్థుల్ని సమానంగానే చూసిందని, ఎన్నికలు సజావుగానే జరిగాయని చెప్పుకుంటూ వస్తున్న థరూర్, అకస్మాత్తుగా సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి శశి థరూర్ ఎన్నికల ఏజెంట్ సల్మాన్ సోజ్ బుధవారం కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ అథారిటీ ఛైర్మన్ మధుసూధన్ మిస్త్రీకి లేఖ రాశారు. ఇందులో పలు ఆరోపణలు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో అధ్యక్ష ఎన్నికల నిర్వహణలో చాలా తీవ్రమైన అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. యూపిలో పోలైన ఓట్లు చెల్లనివిగా ప్రకటించాలని ఆయన కోరారు. దీంతో ఈ వ్యవహారం కౌంటింగ్ వేళ కలకలం రేపుతోంది. కౌంటింగ్ ప్రారంభమైన వెంటనే థరూర్ టీమ్ ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు చేసింది. తాము నిరంతరం ఎన్నికల అథారిటీ ఛైర్మన్ మధుసూదన్ మిస్త్రీ ఆఫీసుతో నిరంతరం టచ్‌లో ఉన్నట్లు తెలిపింది. ఎన్నికల్లో పలు సమస్యలపై ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు వెల్లడించింది.



తాజాగా మిస్త్రీకి రాసిన లేఖలో థరూర్ ఎన్నికల బృందం యుపిలో ఎన్నికల నిర్వహణలో చాలా తీవ్రమైన అవకతవకలను మీ దృష్టికి తీసుకురావాలని భావిస్తున్నట్లు తెలిపింది. యుపిలో జరిగిన ఎన్నికల పోలింగ్‌లో విశ్వసనీయత, సమగ్రత లేదని తెలిపింది. అయితే మల్లికార్జున ఖర్గే, ఆయన మద్దతుదారులు యుపిలో ఎన్నికల అక్రమాలకు పాల్పడిన అంశంపై తమ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని కూడా థరూర్ టీమ్ వెల్లడించింది. ఈ విషయం కూడా ఖర్గేకు తెలియదని, తెలిస్తే ఆయన అనుమతించబోరని కూడా థరూర్ బృందం పేర్కొంది. కాంగ్రెస్‌కు చాలా ముఖ్యమైన ఈ అధ్యక్ష ఎన్నికలను కలుషితం చేసేందుకు ఖర్గే ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరని, కానీ ఆయన అనుచరులు మాత్రం ఇలా చేశారని తెలిపింది.

# బాణాసంచాలపై ఢిల్లీలో నిషేధం
## ఉల్లంఘనులకు జరిమానా, జైలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఢిల్లీప్రభుత్వం దీపావళి సందర్భంగా బాణాసంచా పేలుళ్లపై నిషేధంప్రకటించింది. పర్యావరణ శాఖ మంత్రి గోపాల్‌రాయ్ ఇందుకు సంబంధించి వివరాలను వెల్లడిస్తూ ఆరునెలలపాటు జైలు, 200 జరిమానా కూడా ఉల్లంఘనులకు విధిస్తారని తెలిపారు. బాణాసంచాల ఉత్పత్తి, నిల్వ, విక్రయాలు కూడా ఢిల్లీలో శిక్షార్హమైన నేరంగాపరిగణిస్తామన్నారు. ఐదువేల రూపాయలవరకూ జరిమానా విధించే అవకాశాలునానయి, విచారణజరిగితే పేలుడు సామగ్రి చట్టం సెక్షన్ 9బి ప్రకారం మూడేళ్ల జైలుశిక్షకూడా విదిస్తారని అన్నారు. గత సెప్టెంబరులో ఢిల్లీప్రభుత్వం తయారీపై పూర్తి నిషేధం ప్రకటించింది. అన్ని రకాల దీపావళి సామగ్రిపై జనవరి ఒకటవ తేదీ వరకూ పూర్తిస్థాయిలో నిషేధం ప్రకటించింది. దీపావళి పండుగ క్రాకర్లపై ప్రత్యేక బ్యాన్‌ప్రకటించింది. గడచిన రెండేళ్లుగా ఇది కొనసాగుతూనే ఉంది. పటాకులు కాదు దీపాలు వెలిగించండి అన్న నినాదంతోప్రచారం కల్పిస్తున్నట్లు మంత్రి గోపాల్‌రాయ్ వెల్లడించారు. 21వ తేదీనుంచే ఈప్రచారంజరుగుతుందని, ఢిల్లీప్రభుత్వం ఇందుకు సంబంధించి కానట్‌ప్లేస్‌లోని సెంట్రల్ పార్కులో 51వేల దీపాలు వెలిగించనున్నట్లు తెలిపారు. ఐపిసి ప్రకారం అయితే 200 జరిమానా ఆ3రునెల లజైలు ఉంటుందని, పేలుడుసామగ్రి చట్టంప్రకకారం అయితే మూడేళ్ల జైలు ఐదువేలవరకూ జరిమానా కూడా ఉంటుందని హెచ్చరించారు. మొత్తం 408 బృందాలు ఇందుకు సబంధించి తనిఖీలు చేస్తాయన్నారు. ఢిల్లీపోలీసులు 210 బృందాలను ఎసిపిల నేతృత్వంలో ఏర్పాటుచేస్తే రెవెన్యూవిభాగం 165 బృందాలను ఏర్పాటుచేసింది. ఢిల్లీ వాతావరణ కాల్యునివారణకమిటీ 33 టీమ్‌లను ఏర్పాటుచేసింది. ఇప్పటివరకూ ఉత్తర్వులు ఉల్లంఘించిన కేసులు 188 వరకూ వచ్చాయని, 2917 కిలోల బాణాసంచా సామగ్రిని స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. అలాగే వేరువేరు సంఘటనల్లో ఢిల్లీపోలీసులు దీపావళి సామగ్రి కింద 1400 కిలోల సామగ్రిని స్వాధీనంచేసుకుని ఐదుగురిని అరెస్టుచేసారు. వాయవ్య పోలీస్, అగ్నేయపోలీస్, దక్షిణ జిల్లాల్లో మరింత పర్యవేక్షణ చేస్తున్నట్లు మంత్రి గోపాల్‌రాయ్ వివరించారు. కన్హయ్యనగర్‌నుంచి కూడా సమాచారం అందడంతో దాడులునిర్వహించారన్నారు. ఈకేసులో మోహిత్ గుప్తా అనే 22 ఏళ్ల యువయుడిని త్రినగర్‌నుంచి అదుపులోకి తీసుకున్నారు.

## దేశ రక్షణలో దీసా స్థావరం కీలకం: ప్రధాని మోడీ


**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** భారత్–పాక్ సరిహద్దులకు సమీపంలోని దీసా వద్ద త్వరలో ఏర్పాటుకానున్న వాయుసేన స్థావరం దేశ రక్షణలో కీలకంగా మారుతుందని ప్రధాని మోడీ అన్నారు. ఆయన బుధవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో డిఫెన్స్ ఎక్స్ పో–2022ను ప్రారంభించారు.



భారతీయుల వ్యాపార నైపుణ్యాలపై ప్రపంచవానికి ఉన్న నమ్మకాన్ని ఇది బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. భారత్–ఆఫ్రికా దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా మిషన్ డిఫ్‌స్పేస్ అనే కార్యక్రమాన్ని కూడా ఆయన ప్రారంభించారు. అంతరిక్షానికి సంబంధించిన రక్షణ ఏర్పాట్ల కోసం దీనిని మొదలుపెట్టారు. అంతరిక్ష విభాగంలో మన రక్షణ దళాలకు అవసరాలను తీర్చేందుకు సృజనాత్మక పరిష్కారాలు కనుగొనేందుకు దీనిని ఏర్పాటు చేశారు. బుధవారం అక్టోబరు 19 నుంచి గాంధీనగర్లఓ మొదలైన డిఫెన్స్ ఎక్స్‌పో అక్టోబరు 22వ తేదీ వరకు కొనసాగనుంది. దాదాపు రూ.వెయ్యి కోట్ల ఖర్చుతో ఉత్తర గుజరాత్‌లోని బనాసకంత జిల్లాలో దీసా వద్ద వాయుసేన నిర్మిస్తున్న స్థావరానికి ప్రధాని వర్చ్యువల్ విధానంలో భూమిపూజ చేశారు. భారత దళాలు సమాంతరంగా గగనత, సముద్ర ఆపరేషన్లు నిర్వహించేందుకు ఈ స్థావరం అవకాశం కల్పిస్తుంది. విదేశీదాడులకు వేగంగా స్పందించడానికి వీలు కలుగుతుంది. ఈ ప్రాజెక్టు 21 నెలలో పూర్తికానుంది. ఈ కార్యక్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా పాల్గొన్నారు.

## ఆక్రమిత ప్రాంతాల్లో రష్యా సైనికచట్టాల అమలు

**మాస్కో, అక్టోబరు 19:** ఉక్రెయిన్‌నుంచి స్వాదీనంచేసుకున్న ప్రాంతాల్లో రష్యా అధ్యక్షుడు సైనిక శాసనాలను అమలుచేస్తున్నట్లుప్రకటించారు. మాస్కో దండయాత్రలో ఇటీవల స్వాధీనంచేసున్న నాలుగు నగరాల్లో సైనిక చర్యలు అమలవుతాయని ఇవన్నీ కూడా రష్యా పరిధిలోనే ఉంటాయని పుతిన్ ప్రకటించారు.



సైనిక చట్టాల ప్రకారం చేపట్టే చర్యలను ఆయన స్పష్టంచేయకపోయినప్పటికీ గురువారంనుంచి ఈ చట్టాలు ఈప్రాంతాల్లో అమలవుతాయన్నారు. దీన్నిబట్టిచూస్తే ఈప్రాంతాల్లో శాంతిభద్రతల నిర్వహణకు అధికారులకు తగు ప్రతిపాదనలు పంపించేందుకు సంబంధిత ఏజెన్సీలకు మూడు రోజులు గడువు ఇచ్చారు. అలాగే ప్రాదేశిక రక్షణ విభాగాలను కూడా ఈ నాలుగు ఆక్రమిత ప్రాంతాల్లోను ఏర్పాటుచేస్తారు. సురక్షిత భవిష్యత్తు, రష్యా సెక్యూరిటీ భద్రతపై విస్తృత కార్యాచరణ అమలుచేస్తున్నామని, మా ప్రజలను రక్షించుకునే కార్యాచరణ మాకు ముఖ్యమని పుతిన్ పేర్కొన్నారు. భద్రతా మండలిసమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సైనిక శిక్షణ కేంద్రాల్లో ఉన్న వారంతా ఇపుడు తమకు రష్యా మద్దతు ఉందన్న భావనతో కొనసాగాలని సూచించారు. రష్యా పార్లమెంటు ఎగువసభ పుతిన్ నిర్ణయాన్ని వెంటనే ఆమోదించింది. డోనెట్స్క్, ఖెర్సన్, లుహాన్స్క్, ఝుపోరిఝుజియా ప్రాంతాల్లో ఈ సైనిక చట్టాలు అమలవుతాయి. ముసాయిదా చట్టం ప్రకారంచూస్తే ప్రయాణాలు, జనసమూహాలుపై ఆంక్షలు ఎక్కువ ఉంటాయి. శాంతిభద్రతల అధికారులకు సెన్సారింగ్ అధికారాలు ఎక్కువ ఉంటాయి.
పుతిన్ ఇందుకు సంబంధించి రష్యా పరిధిలో ఉన్న ఈ ప్రాంతాలకు ప్రత్యేక అధికారాలు ఇచ్చినట్లు కూడా ఎక్కడా చెప్పలేదు. ఈ ఆంక్షలుసైనికచట్టాలతో రష్యా ప్రజల్లో కూడా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇపుడు ఆక్రమిత ప్రాంతాల్లో విధించే చర్యలు ఇకపై రష్యాలో ఉండవన్న గ్యారంటీలేదని ప్రజల్లో వినిపిస్తోంది.

# నరమాంసం తిని 73 రోజులు బతికిన విమాన ప్రయాణికులు
### 50 ఏళ్లనాటి ఉరుగ్వే విమాన ప్రమాదంలో బతికి బైటపడిన తీరు

**మాంటేవిడో(ఉరుగ్వే), అక్టోబరు 19:** ఆండీస్‌పర్వతశ్రేణుల్లో కూలిపోయిన ఆండీస్ విమాన ప్రమాదంలో బతికి బయటపడిన ప్రయాణీకులు తాము నరమాంసం తిని కాలం వెళ్లబుచ్చామని పేర్కొనడం గగుర్పాటుకు గురిచేసింది. 1972 అక్టోబరు 13న జరిగిన ఈ విమానప్రమాదం జరిగి 50 ఏళ్లపూర్తయిన సందర్భంగా ఆఘటనలో ప్రాణాలతో బయటపడిన 16 మంది ఇటీవల కలుసుకన్నారు. విమానప్రమాదంజరిగిన తర్వాత 72 రోజులపాటు బాధితులుఅక్కడే చిక్కుకుపోయిన వీళ్లు నిజంగామృత్యుంజయులే. తమ ప్రాణాలను నిలుపుకోడానికి నరమాంసం తిన్నామని ఆనాటిఘటనను గుర్తుచేసుకున్నారు.




నరమాంసబక్షణకు తాము విచారించలేదన్నారు. 1972 అక్టోబరు 13న ఉరుగ్వే ఎయిర్‌ఫోర్స్‌కి చెందిన ప్రత్యేక విమానం 571లో రగ్బీ ఆటగాళ్లు, వారి కుటుంబసభ్యులు, స్నేహితులు చిలీకి వెళుతుండగాప్రతికూల వాతావరణం వల్ల ఆండీస్‌పర్వతశ్రేణుల్లో కూలిపోయింది. ఈప్రమాదంజరిగిన వెంటనే 29 మందిప్రనాణాలు కోల్పోయారు. ఘటన రిగిన మూడు వారాల తర్వాత మంచుచరియలు విరిగిపడి గాయాలతో ఊపిరాడక మరో 13 మంది చనిపోయారు. చకానీ మరో 16 మందిమాత్రంమృత్యువుజయించారు. 72 రోజులతర్వాత 1972 డిసెంబరు 23న రక్షణ సిబ్బంది అక్కడకు చేరుకుని ఆ ప్రాంతంనుంచి వీరిని తరలించారు. ఆసమయంలో వీరంతా చనిపోయిన వ్యక్తుల మృతదేహాలనుంచి మాంసం తీసుకుని భుజించినట్లు ఇండిపెడండెంటఫత్రిక కథనం వెలుగులోకి వచ్చింది. నిజానికి నరమాంసాన్ని తినాలనే ఆలోచనే భయంకరమైనదని, అసహ్యకరమైనదని, ప్రమాదంనుంచి బయటపడిన 70 ఏళ్ల రామన్ సబెల్లా అనే బాధితుడు వెల్లడించాడు. నోటిలో పెట్టడం కష్టంగా ఉండేది. కానీ మేం అలవాటుచేసుకున్నామని చెప్పాడు. ఆ విమానంలోప్రయాణించిన రాబర్టో కెనెస్సా అనే వైద్యవిద్యార్థిమనం బతకాలంటేమృతదేహాలను తినాలని సూచించడంతో ఇలాచేసామని చెప్పారు. గాజుముక్కను ఉపయోగించి తమ స్నేహితుల మృతదేహాలను కోసిన మొదటి వ్యక్తి అతడేనని అన్నాడు. ఒకరకంగాచెప్పాలంటే మాస్నేహితులు ప్రపంచంలోని మొదటి అవయవదాతల్లో ఒకరని, వారుచనిపోయి మాకు ఆహారంగా సాయపడ్డారని, మమ్మల్ని సజీవంగా ఉంచారని పేర్కొనడం మరింత వింతగొలిపే అంశం.

## స్వీడన్ కొత్త కేబినెట్‌లో అతి పిన్నవయసు మంత్రి

**స్టాక్‌హోమ్,అక్టోబరు 19:** అతిపిన్నవయసులోనే ఆదేశానికి ఒక యువతి మంత్రి అయింది. స్వీడన్‌లో కొలువు తీరిన కొత్తప్రభుత్వంలో రొమినా పూర్మోఖ్తారీ అనే 26 ఏళ్ల యువతి పర్యావరణశాఖమంత్రిగా నియమితులయ్యారు. కొత్త ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ రోమినాను పర్యావరణశాఖకు మంత్రిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. రోమినా పర్యావరణ కార్యకర్త. అదే ఆమెకు పదవిని తెచ్చిపెట్టింది. ఆమె ఇప్పటి వరకూ లిబరల్‌పార్టీ యువజన విభాగానికి అధిపతిగా ఉన్నారు. రాజకీయాల్లో చాలా చురుకుగా ఉన్నారు. ఇంకో ఆసక్తికరమైన విశేషం ఏమిటంటే ప్రస్తుతప్రధాని క్రిస్టర్సన్‌పై ఎన్నో విమర్శలు చేసారు. సోషల్‌మీడియాలో బహిరంగంగానే విమర్శించేది. అయితే రోమినా పార్టీ క్రిస్టర్సన్ పార్టీతోపొత్తుపెట్టుకున్నప్పటినుంచి రోమినా ఆతనికి మద్దతుదారుగా మారింది. స్టాక్‌హోం శివార్లలో ఇరానియన్ సంతతికిచెందిన కుటుంబంలో పుట్టింది. చిన్నప్పటినుంచే చదువుల్లో ఆటపాటల్లోముందుండేది. పర్యావరణరక్షణ కోసం నడుం బిగించింది. తన పట్టుదలతో పర్యావరణం కోసం లక్షలాదిమంది యువతతో



ఉద్యమాన్ని ప్రారంభించింది. పర్యావరణ నష్టాలపై ప్రమాదాలపై పెద్ద ఎత్తున చర్చ రేకెత్తించింది. అనతికాలంలోనే టీనేజ్‌పర్యావరణ వేత్తగా రోమినా గుర్తింపు తెచ్చుకున్నారు. స్వీడన్‌లో సోమవారమే కొత్తపార్టీ ప్రభుత్వం ఏర్పడింది. రైట్‌వింగ్‌పార్టీ, ఇమ్మిగ్రేషన్ వ్యతిరేక పార్టీ డెమొక్రాట్‌లమద్య ఒప్పందం కుదిరింది.
దాంతో ఈ ఎన్నికల్లో డెమొక్రటిక్‌పార్టీఆఫ్ స్వీడన్‌భారీ విజయం సాధించి రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. క్రిస్టర్‌సన్‌ప్రధానిగా ఎన్నికయ్యారు. వెనువెంటనే మంత్రివర్గం కూడా ఏర్పాటుచేసారు.

### స్వరం మార్చిన బ్రిటన్ హోంశాఖ మంత్రి బ్రేవర్మన్
## భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు బ్రిటన్ ఆతృతతో ఉందంటూ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఇటీవల భారత్‌ను కించపరిచేలా మాట్లాడిన బ్రిటన్ హోంశాఖ మంత్రి సుయేలా బ్రేవర్మన్ స్వరం మార్చారు. గతంలో తాను చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చుకొనే యత్నం చేశారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకొనేందుకు బ్రిటన్ ఆతృతతో ఉందని పేర్కొన్నారు. యూకెలోని ఇండియా గ్లోబల్ ఫోరం నిర్వహించిన దీపావళి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను హోంశాఖ మంత్రిగా రెండు దేశాల మధ్య భద్రతా పరమైన సహకారానికి విలువ ఇస్తానని తెలిపారు. ఇరు దేశాల్లో దేశీయంగా ఇది కీలకమైన అంశం. అంతేకాదు అంతర్జాతీయంగా ఇండో పసిఫిక్‌లో చాలా ముఖ్యమైందని వెల్లడించారు. బ్రెగ్జిట్ అంటే వీసాలు, వాణిజ్యం విషయంలో యూరోసెంట్రిక్ ఆలోచనా విధానంలో ఉండటం కాదని పేర్కొన్నారు. తాను బ్రిటిష్ ఇండియన్ వర్గానికి చెందినందుకు గర్వపడుతున్నాని చెప్పారు. భారతీయసంతతి వారు బ్రిటన్‌కు చేసిన కృషిని కొనియాడారు. బ్రిటన్ గ్రామాలు, పట్టణాలు,



నగరాలు భారతీయుల వలసలతో సుసంపన్నమయ్యాయని పొగడ్తలతో ముంచెత్తారు. ఆర్థికంగా ఇరుదేశాలు కలిసి పనిచేయాల్సిన ఆవశ్యకత ఉండటంతో వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి ఆతృతతో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. దీపావళి కార్యక్రమంలో బ్రేర్మన్ పూర్తిగా సంప్రదాయ కట్టుబొట్టుతో హాజర య్యారు. భారత్ నా హృదయంలో ఉంది. నా ఆత్మలో ఉంది. నా రక్తంలో ఉంది. నా తండ్రి మూలాలు అక్కడే ఉన్న గోవాలో ఉన్నాయి. నా తల్లి మూలాలు మద్రాస్‌లో ఉన్నాయి అని ఆమె వ్యాఖ్యానించారు.

# అన్నాడిఎంకెలో డిప్యూటీ చిచ్చు



**చెన్నై, అక్టోబరు 19:** తమిళనాడు అసెంబ్లీ వద్ద బుధవారం ఉదయం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతిపక్ష నేత ఎడప్పాడి కె పళనిస్వామి (ఇపిఎస్), అన్నాడిఎంకెలో ఆయన అనుకూల వర్గీయులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వాళ్లను రాజారత్నం మైదానంలో నిర్బంధించారు. నల్ల చొక్కాలతో అసెంబ్లీ ఎదుట నిరహార దీక్షకు ఆయన సిద్ధపడిన క్రమంలోనే ఈ పరిణామం చోటు చేసుకుంది. అన్నాడిఎంకె వర్గపోరులో డిప్యూటీ చిచ్చు రాజుకుంది. అన్నాడిఎంకెలోని ఒక వర్గ నేత అయిన పళనిస్వామి, పార్టీ తరపున డిప్యూటీ నేతగా తాజాగా ఆర్బీ ఉదయకుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ క్రమంలో ఓ పన్నీర్ సెల్వం (ఒపిఎస్)ను డిప్యూటీ లీడర్‌గా తొలగించాలని, అసెంబ్లీలో ఓపిఎస్ సీటును తన పక్క నుంచి వేరే చోటుకి మార్చాలని స్పీకర్‌కు లేఖలు రాశాలు పళనిస్వామి. అయినా చర్యలు లేకపోవడంతో స్పీకర్ చర్యను నిరసిస్తూ పళనిస్వామి నిరహార దీక్షకు దిగారు. దీంతో ఇపిఎస్ వర్గీయుల నినాదాల హోరుతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తతకు తెరలేపింది. ఈ క్రమంలోనే శాంతి భద్రతల పరిరక్షణకు పళనిని, ఆయన వర్గీయులను పోలీసులు అదుపులోకి ప్రత్యేక వాహనంలో తీసుకున్నారు. పళనిస్వామి వర్గంలోని ఉదయ్‌కుమార్‌ను తాజాగా అన్నా డిఎంకె ఉప నేతగా కార్యవర్గం ఎన్నుకుంది. మరోవైపు అసెంబ్లీలో తన పక్కన సీటులో పన్నీర్ సెల్వంను కూర్చోనివొద్దంటూ స్పీకర్‌కు లేఖలు రాశారు పళనిస్వామి. ఈ విషయమై అసెంబ్లీలో వాగ్వాదం చెలరేగగా, మార్షల్స్ సాయంతో ఇపిఎస్‌ను ఆయన ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి స్పీకర్ బయటకు పంపించేశారు. ఇక సీటింగ్ విషయమై తన దృష్టికి ఎవరూ తీసుకురాలేదని, ఆ అంశాన్ని పరిశీలిస్తామని స్పీకర్ చెబుతున్నారు. అయితే పళనిస్వామి మాత్రం అధికార పార్టీ ఆదేశాలతోనే పన్నీర్ సెల్వం వర్గానికి స్పీకర్ అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందని ఆరోపిస్తున్నారు.


# 63.10 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా కేసులు
## 65.74 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, అక్టోబరు 19:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు మళ్లీపెరుగుతూ వస్తున్నాయి. బుధవారం నాటికి 63.10కోట్లమందికిపైగా బాధితులున్నట్లు తేలింది. వారిలో చికిత్సపొందుతూ 65.74 లక్షల మంది చనిపోయారు. మరో 38,563 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.01 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.21కోట్లకు పైగా కేసులు వచ్చాయి. 1931 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 22.44 కోట్లవరకూ ఉంటే మరో 57.03 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.73 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 15.47 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 11.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.11 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.22 కోట్లకుపైగా కరోనా బాధిత లుంటే వారిలో 14.84 లక్షలమంది చని పోయారు. రికవరీలు 18.61 లక్షలవరకూ ఉంటే మరో 45.73 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.43 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.31 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.26 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 3.59 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడు తున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికిపైగా కరోనాసోకి 2,57,749 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 4,04,963 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,355 మంది చనిపోయారు. రికవరీలు 1.23కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,80,536 మంది వైరస్‌తో సతమతం అవుతున్నారు.

## విమానం బిజినెస్ క్లాస్‌లో పాము

**వాషింగ్టన్, అక్టోబరు 19:** ఇంకొద్దిసేపట్లో విమానం ఎయిర్‌పోర్టులో దిగబోతోంది, ప్రయాణికులను త్వరగా సీట్ బెల్ట్ పెట్టుకోమని సిబ్బంది హెచ్చరిస్తున్నారు. ఓ వైపు ఈ హడావుడి కొనసాగుతుండగా, బిజినెస్ క్లాస్‌లో కలకలం రేగింది. అందులో కూర్చున్న ప్రయాణికులు భయంతో కేకలు వేస్తున్నారు. ఏం జరిగిందని సిబ్బంది వెళ్లి చూడగా, అక్కడ పాము కనిపించిందని చెప్పారు. దీంతో విమానం అంతటా భయాందోళన నెలకొంది. అమెరికాలోని యునైటెడ్ ఎయిర్‌లైన్స్ కంపెనీ విమానంలో చోటు చేసుకుందీ ఘటన. అయితే విమానం ల్యాండ్ అయ్యాక తమ సిబ్బంది వెళ్లి పామును పట్టుకున్నారని, ఆ తర్వాతే ప్రయాణికులను కిందకి దించామని, అందరూ క్షేమంగా ఉన్నారని ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. అనంతరం విమానంలో క్షుణ్ణంగా తనిఖీ చేశామని అధికారులు వెల్లడించారు. యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం ఫ్లోరిడా రాష్ట్రంలోని తంపా నగరం నుంచి న్యూజెర్సీకి బయలుదేరింది. బిజినెస్ క్లాస్‌లో కూర్చున్న ఓ ప్రయాణికుడికి చిన్న పాము కనిపించడంతో భయంతో కేకలు వేశాడు. దీంతో విమానంలో గందరగోళం నెలకొంది. దీనిపై ఎయిర్‌పోర్టు అధికారులకు సమాచారమిచ్చిన పైలట్, విమానాన్ని జాగ్రత్తగా ల్యాండ్ చేశారు. ఇక అప్పటికే ఎయిర్‌పోర్టులో సిద్ధంగా ఉన్న జూ సిబ్బంది విమానంలోకి వెళ్లి పామును పట్టుకున్నారు.

# పరిస్థితులు డిమాండ్‌చేస్తే నితీష్‌కుమార్ బిజెపితో మళ్లీ టైఅప్
## వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ అంచనా



**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌పై సంచలన వ్యాఖ్యలుచేసారు. బిజెపితో నితీష్ ఇప్పటికీ టచ్‌లోనే ఉన్నారని, పరిస్థితులు డిమాండ్‌చేస్తే మళ్లీ బిజెపితో టైఅప్ పెట్టుకోవచ్చని వెల్లడించారు. అయితే కిశోర్ వ్యాఖ్యలను జెడియు మాత్రం ఖండించింది. నేతల్లో సందేహాలు రేకెత్తించేందుకే ప్రశాంత్‌కిశోర్ మైండ్‌గేమ్‌ప్రారంభించారని ఆరోపించారు. బీహార్‌లో కిశోర్ పాదయాత్రనునిర్వహిస్తునన సంగతి తెలిసిందే. క్రియాశీల రాజకీయాల్లో పాల్గొనేందుకు ప్రశాంత్‌కిశోర్ బీహార్‌మొత్తం పాదయాత్ర నిర్వహిస్తున్నారు. నితీష్‌కుమార్ ఇప్పటికీ బిజెపితో సమాచార వ్యవస్థ నడుపుతూనే ఉన్నారని, జెడియు ఎంపి రాజ్యసభ డిప్యూటి ఛైర్‌పర్సన్ హరివంశ్‌తో కీలక టచ్‌లో ఉన్నారని ఆయన అన్నారు. అయితే జెడియు నేతలు మాత్రం నితీష్ ఇకపై ఎన్నటికీ బిజెపితో చేతులు కలపరని స్పష్టంచేసారు. బిజెపికి వ్యతిరేకంగా నితీష్‌కుమార్ ఒక జాతీయ కూటమిని నిర్మిస్తున్నారన్న అపోహల్లో ప్రజలున్నారని అయితే వాస్తవానికి బీహార్‌సిఎం ఇప్పటికీ బిజెపితో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారని అన్నారు. తమ ముఖ్యమంత్రి ఇప్పటికే స్పష్టంగాచెప్పారని, మరోసారి బిజెపితో చేతులు కలిపేదిలేనేలేదని తెగేసి చెప్పారని జెడియు ప్రతినిధి కెసి త్యాగి అన్నారు. నితీస్‌కుమార్‌క్రియాశీలరాజకీయాల్లో 50 ఏళ్లుగా ఉన్నారని, ప్రశాంత్‌కిషోర్ కేవలం ఆరునెలలు క్రితమే రాజకీయాల్లోకి వచ్చారని ఆయన ఇలాంటి తప్పుదోవ పట్టించేప్రకటనలు, వ్యాఖ్యలుచేయడం కేవలం నేతల్లో అపోహలు సృష్టించడానికేనని అన్నారు. అక్టోబరు 2వ తేదీనుంచి కిశోర్ రాష్ట్రంలో పాదయాత్రను ప్రారంభించారు. పశ్చిమచంపారన్‌లో ఉన్న గాంధీ ఆశ్రమ్‌నుంచి ఆయన యాత్రనుప్రారంభించారు. వచ్చే 12 పదిహేనుమాసాల్లో బీహార్‌మొత్తం పాదయాత్రతో చుట్టివస్తానని ఆయన చెప్పారు.

## అధ్యక్షునికి సంపూర్ణసహకారం అందిస్తా: ఖర్గే ప్రత్యర్థి శశిథరూర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లిఖార్జున్‌ఖర్గేను అభినందించిన ప్రత్యర్థి ప్రస్తుత ఎంపి శశిథరూర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునరుద్ధరణ నేటినుంచే ప్రారంభం అయిందన ఇభావిస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్త పార్టీ అధ్యక్షుడు అందరికంటే సీనియర్, ఎంతో అనుభవజ్ఞులని, నాయకత్వ లక్షణాలు పుష్కలంగ ఆఉన్నాయని, అపారమైన అనుభవశాలి అని పేర్కొన్నారు. ఖర్గే నాయకత్వంలో మేం అంతా కూడా సమిష్టిగా పనిచేసి పార్టీని కొత్తశిఖరాలకు చేరుస్తామని అన్నారు. సుదీర్ఘకాలంపాటు పార్టీ అధ్యక్షురాలిగాపనిచేసిన సోనియా గాంధీకి కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఖర్గేను అభినందించడంతోపాటు ప్రియాంక గాంధీ, రాహుల్‌గాంధీలకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెల్లడయిన వెంటనే థరూర్ ఖర్గే నివాసానికి వెళ్లి ఆయన్ను అభినందించారు. అంతేకాకుండా పార్టీపరంగా అధ్యక్షునికి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ఎన్నికలప్రచారంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చితనకు తోడుగా నిలిచి ప్రచారంచేసిన తన టీమ్ సభ్యులందరికీ థరూర్‌పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. దుస్సాధ్యమైన అంశాలు ఎదురయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో తనకోసం ప్రచారంలో ముందుండి నడిచారని థరూర్ వారిని అభినందించారు.

## యుపిలో నిర్భయ తరహా ఘటన

**లక్నో, అక్టోబరు 19:** ఉత్తరప్రదేశ్‌లో నిర్భయ తరహా సామూహిక అత్యాచారం జరిగింది. 38యేళ్ల మహిళపై ఘజియాబాద్‌లో సామూహిక అత్యాచారం కలకలం రేపింది. ఈ ఘటనలో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఢిల్లీ మహిళా కమిషన్ ఘజియాబాద్ పోలీసులకు నోటీసులు జారీచేసింది. ఎఫ్ఐఆర్ కాపీతో పాటు అరెస్టు చేసిన నిందితుల వివరాలను ఈ నెల 21లోగా సమర్పించాలని ఆదేశించింది. మహిళను కిడ్నాప్ చేసిన నిందితులు రెండు రోజులుగా గ్యాంగ్ రేప్ చేసినట్లు, రక్తపు మడుగులో మహిళ దొరికినట్లు ఢిల్లీ మహిళా కమిషన్ తెలిపింది. ప్రైవేట్ పార్ట్‌లలో రాడ్లతో గాయపర్చారని కమిషన్ పేర్కొంది. పరిచయస్తులే మహిళను రేప్ చేసినట్లు, నిందితులలో ఇద్దరితో మహిళకు భూతగదాలు ఉన్నాయని ఘజియాబాద్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నిపున్ అగర్వాల్ తెలిపారు. ఢిల్లీకి చెందిన బాధితురాలు నంద్ గ్రామ్‌లో ఉంటున్న తన సోదరుని దగ్గరికి వచ్చినట్లు ఆయన తెలిపారు. నంద్ గ్రామ్ ఆశ్రమం వద్ద మహిళ పడి ఉన్నట్లు సమాచారం రావడంతో హాస్పిటల్‌లో చేర్చినట్లు ఎస్పీ తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1940, నలుగురు మృతి
## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,34,376

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1940 కేసులు నమోదయ్యాయి. నలుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,34,376కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,79,485 మంది కోలుకోగా 25,968మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,923కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,28,258కి చేరగా,79,77,096మంది వరకు కోలుకున్నారు.1,48,374మంది ప్రాణాలు కోల్పోయారు.

# చంద్రబాబు ఆడించినట్లు ఆడటమే పవన్ పని

- మంత్రి బొత్స సత్యనారాయణ



**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ఒక విధానమంటూ లేదని,చంద్రబాబు ఆడించినట్లు ఆడతారని ఏపీ విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు.ఆయనను ఫ్యాకేజీ నేతంటే ఊడుక్కున్నారన్నారు.ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని మండిపడ్డారు.మంత్రి బొత్స మీడియాతో మాట్లా ్లడుతూ చంద్రబాబును చూస్తే సహజ సిద్ధంగా రంగులు మార్చే ఊసరవెల్లి సిగ్గ ్గపడుతుందన్నారు.పవన్ తన పార్టీ నేతలు చంద్రబాబు దత్తపుత్రుడంటే తప్పులేదన్నారు పవన్ కల్యాణ్ ఉక్రోశంతో తమ పార్టీ నేతలను ఇష్టం వచ్చినట్లు మాట్లా ్లడారన్నారు.నోరుంది కదా అని ఏది పడితే అది మాట్లాడితే వ్యవస్థలు సహించవన్నారు.అందరు చెప్పులు చూపిస్తే పవన్ ఎమవుతారో ఆలోచించుకోవాలన్నారు.విలువలులేని టీడీపీతో టైఆప్ అయ్యారు కాబట్టే పవన్‌ను ప్యారేజీ స్టార్ అంటున్నారన్నారు.తాను ప్యాకేజ్ స్టార్‌ని కాదని ఆయన నిరూపించుకోవాలన్నారు.టీడీపీకి జనసేన బీ పార్టీ అని,అది రాజకీయ పార్టీ కాదన్నారు.సెలిబ్రిటీ సంస్థ అన్నారు.పవన్ లాంటి వాళ్ళ వలనే రాజకీయ నాయకులు పలచనైపోతున్నారన్నారు.పవన్ అన్నయ్య చిరంజీవి ఎంత గౌరవంగా ఉన్నారన్నారు.అవినీతి,దోపిడీలకు ఒక చిహ్నంగా ఉన్న చంద్రబాబు రకరకాలుగా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాడన్నారు.రాజధాని రైతుల ముసుగులో వస్తున్న వారిని సమర్ధించమన్నారు.వాటర్ బాటిళ్ళు,మా వాళ్ళు వేయలేదన్నారు.వాటర్ బాటిళ్ళు వాళ్ళ వైపు నుంచే వచ్చాయన్నారు.జరుగుతున్నది టీడీపీ పాదయాత్ర,రైతుల పాదయాత్ర కాదన్నారు.వాళ్ళంతా రియల్ ఎస్టేట్ వ్యాపారులని బొత్స వ్యాఖ్యానించారు.నిలబడటానికి వీలు లేని రీతిలో జోరు వాన కురుస్తున్నా విశాఖ గర్జనకు భారీగా జనం వచ్చారన్నారు.రాజధాని ఉత్తరాంధ్ర హక్కు అని నినాదాలు చేసారన్నారు.అంత అంకితభావంతో జనం వస్తే రాలేదని టీడీపీ,విపక్షాలు వాధించడం చూస్తుంటే వాళ్ళ నీచత్వం బయట పడుతుందన్నారు.

# చంద్రబాబు, బాలకృష్ణలిద్దరూ చరిత్రహీనులే!

## ● ఎటువంటి లంచాలు, వివక్షకు తావులేకుండా లబ్ధిదారులకు ఫలాలు ● రాహుల్ భారత్ జోడోయాత్ర ఎపిలో పూర్తిగా విఫలం ● భూ వివాదాల్లేని గ్రామాల సాక్షాత్కారమే జగనన్న లక్ష్యం ● ట్విట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి వెల్లడి



**విశాఖపట్నం, అక్టోబరు 19, ప్రభాతవార్త :** అధికారం కోసం పిల్లనిచ్చిన మామకు వెన్నుపోటు పొడిచిన చరిత్ర టిడిపి అధినేత చంద్రబాబుదైతే.. కన్న తండ్రికే ద్రోహం తలపెట్టిన చరిత్ర బాలకృష్ణ దని, ఇద్దరూ చరిత్రహీనులుగా మిగిలారని వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ట్వీట్టర్ వేదికగా ఆయన పలు అంశాలను వెల్లడించారు. చరిత్రలోకి తొంగి చూసే 1296లో జలాలుద్దీన్ ఖిల్జీని విందుకు పిలిచి అల్లుడు అల్లాఉద్దీన్ ఖిల్జీ హత్య చేసి తనను ఢిల్లీ సుల్తానుగా ప్రకటించుకున్నా దన్నారు. అలాగే 1657లో ఔరంగ్‌జేబు తన తండ్రి, మొఘల్ చక్రవర్తి షాజహానును నిర్దాక్షిణ్యంగా సింహాసనం నుంచి కూలదోసి, చనిపోయే వరకు జైల్లో బంధించాడని వివరించారు. ఈ సంఘటనలతో పోల్చిచూస్తే ఎవరిని ఎవరితో పోల్చవచ్చో ప్రజలు ఇట్టే నిర్ణయించుకోగలరని ఆయన పేర్కొన్నారు.

**ఎటువంటి లంచాలు, వివక్షకు తావులేకుండా లబ్దిదారులకు ఫలాలు**

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మూడేళ్ల నాలుగు నెలల కాలంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.1,74,931 కోట్లు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసిందని రాజ్యసభ సభ్యులు విజయ సాయి వివరించారు. ఎటువంటి లంచాలు, వివక్షకు తావు లేకుండా ఫలాలు లబ్దిదారులకు నేరుగా అందించేందుకు డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్) అమలుచేస్తే, గత టీడీపీ ప్రభుత్వం అమలుచేసింది డీపీటీ అంటే.. దోచుకో, పంచుకో, తినుకో అన్నట్టు వ్యవహరించారని ఆయన పేర్కొన్నారు.

**రాహుల్ భారత్ జోడో విఫలయాత్ర ఎపిలో పూర్తిగా విఫలం**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో విఫలయాత్ర రాష్ట్రంలో పూర్తిగా విఫలమైందని విజయసాయిరెడ్డి స్పష్టంచేశారు. గతంలో రాష్ట్ర విభజనకు చంద్రబాబు.. కాంగ్రెస్ పార్టీకి సహకరించినప్పటికీ, చంద్రబాబు చేపట్టిన అభివృద్ధి కేంద్రీకరణ ఉద్యమం 'అమరావతి'కి సహకరించేందుకు రాహుల్ గాంధీ కనీసం ఒక్క కారణమైనా చూపగలరా? అని ప్రశ్నించారు.

**భూ వివాదాల్లేని గ్రామాల సాక్షాత్కారమే జగనన్న లక్ష్యం**

భూ వివాదాలు, భూ తగాదాలు లేని గ్రామాల సాక్షాత్కారమే లక్ష్యంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం 'జగనన్న శాశ్వత భూ హక్కు భూరక్ష' పేరుతో వందేళ్ల తర్వాత సమగ్ర భూ సర్వే చేపట్టిందని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంపై సమీక్షించిన ముఖ్యమంత్రి సమగ్ర భూ సర్వే ఫలాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందించాలని అధికారులను ఆదేశించారని అని వివరించారు. వందేళ్ల తరువాత సంపూర్ణంగా సమగ్ర భూసర్వే చేపడుతున్నట్టు వివరించారు.

# మెట్లదారిలో మోకాళ్లపై నడిచిన నటి నందినిరాయ్



**తిరుమల,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటి నందినిరాయ్ బుధవారం సాయంత్రం తిరుమల మెట్లదారిలో మోకాలిపై నడుస్తూ కొండెక్కారు. బలమైన కోరిక ఉండటంతో సంకల్పంతో ఆమె అలిపిరి మెట్ల దారిలో మోకాళ్ళపై నడిచి కొండెక్కారు. తొలినుంచి ఆధ్యాత్మిక భావంతో ఆమె కష్టపడి మెట్లు ఎక్కి చాలా అద్భుత అనుభూతి పొందినట్లు తెలిపారు. గురువారం ఉదయం నందినిరాయ్ వెంకన్న సేవలో పాల్గొంటున్నారు. బిగ్‌బాస్ 2, సిల్లోపెలోస్,మోసగాళ్ళకు మోసగాడు చిత్రాల్లో ఆమె నటించింది.

# వరసిద్ధుని సేవలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్



కేంద్ర మంత్రికి స్వామివారి శేషవస్త్రసాలను అందజేస్తున్న ఎంపీ రెడ్డెప్ప,ఎమ్మెల్యే బాబు, ఆలయ ఛైర్మన్, ఇఒలు

**కాణిపాకం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక శాఖ మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం సాయంత్రం కుటుంబ సమేతంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డితో కలసి కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం కాణిపాకం చేరుకున్న వారికి ఆలయం ముందు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, ఎస్పీ రిషాంత్‌రెడ్డి, పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌లు పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాజగోపురం వద్ద ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎస్.రాణాప్రతాప్, అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం మంత్రి స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి ఆలయ విశిష్టత గురించి వివరించారు. వారికి వేదమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేయగా స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ రాణాప్రతాప్‌లు స్వామివారి ప్రసాదాలను, శేషవస్త్రాలను, చిత్రపటాన్ని అందజేశారు. అలాగే మంత్రి నిర్మలా సీతారామన్ శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయం, షోడశ గణపతి ఆలయంలలో కూడా ప్రత్యేకపూజలు నిర్వహించారు. మంత్రి వెంట చిత్తూరు, తిరుపతి ఎంపీలు గురుమూర్తి, రెడ్డెప్ప, మాజీ రాజ్యసభ సభ్యురాలు దుర్గా రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర చౌదరి, చిత్తూరు ఆర్డీఓ రేణుక, మాజీ టీటీడీ బోర్డు పభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, తహశీల్దార్ సుశీల, ఐరాల మండల వైకాపా కన్వీనర్ బుజ్జిరెడ్డి, స్థానిక సర్పంచ్ కెఎస్.శాంతిసాగర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రవిప్రసాద్, ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్ కోదండపాణి తదితరులు పాల్గొన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ కాణిపాకం పర్యటన సందర్భంగా పోలీసు యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది.



# వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన జగన్: మంత్రి రోజా

**పుత్తూరు, అక్టోబరు 19 ప్రభాతవార్త :** రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైద్య రంగానికి సంబంధించి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. చంద్రబాబునాయుడు 14 ఏళ్లలో చేయలేనిది, జగన్మోహనరెడ్డి మూడేళ్లలో చేసి చూపించారన్నారు. ఆరోగ్యశ్రీని 2,440 శస్త్రచికిత్సలకు విస్తరించారని, త్వరలోనే 3,300కు పెంచుతారని తెలిపారు. బుధవారం నగరి మునిసిపాలిటీ పరిధిలోని సత్రవాడలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ నుంచి ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించనున్నట్టు తెలిపారు. యూరప్ దేశాల్లో మాత్రమే వున్న ఈ విధానాన్ని ఎపిలో అమలు చేస్తున్న ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. చంద్రబాబు హయాంలో ప్రభుత్వాస్పత్రులు దయనీయంగా వుండేవని, గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో ఎలుకలు కొరికి పసిపిల్లాడి ప్రాణం పోయిందని గుర్తు చేశారు. నాడు - నేడు ద్వారా రాష్ట్రంలో 1125 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రూ. 661 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కొత్తగా మరో 176 పిహెచ్‌సిల నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 10,032 కుగ్రామాల్లో రూ.1692 కోట్లతో వైఎస్సా ఆర్ విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కొత్తగా 16 మెడికల్ కాలేజీలను రూ. 12,268 కోట్లతో ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**చంద్రబాబు, పవన్ కలిసే వున్నారు... కొత్తగా కలవలేదు**

చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కొత్తగా కలిసిపోయారని అందరూ అంటున్నారని, వాళ్లు కొత్తగా కలిసేదేమీ లేదని ఎప్పటి నుంచో కలిసే వున్నారని మంత్రి తెలిపారు. పరిపాలనలో జగన్మోహనరెడ్డి కమిట్‌మెంట్‌ను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ముసుగులు తీసి ఒక్కటవుతున్నారన్నారు. గతంలో 22 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి, రాజీనామాలు చేయించకుండానే అందులో నలుగురిని మంత్రులు చేసి చంద్రబాబునాయుడు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తానని చెప్పడం హాస్యాస్పదంగా వుందని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఎన్టీఆర్‌ని వెన్నుపోటు పొడిచి దించేసిన వ్యక్తి ప్రజాస్వామ్యం అంటూ గగ్గోలు పెడుతున్నారని తెలిపారు. ముద్రగడ పద్మనాభం కుటుంబాన్ని బూతులు తిట్టి, మహిళలను ఈడ్చుకెళ్లినపుడు ఈ ప్రజాస్వామ్య పరిరక్షకులు ఎక్కడకు వెళ్లారని ప్రశ్నించారు.

చంద్రబాబు, పవన్ కలిసిపోతారని జగన్మోహనరెడ్డి ఎపుడో చెప్పారని, ఎన్ని కుట్రలు, డ్రామాలు చేసినా జగన్‌ను అంగుళం కూడా కదిలించలేరన్నారు. కార్యక్రమంలో నగరి మునిసిపల్ ఛైర్మన్ నీలమేఘం, జిల్లా ఇమ్యూనిటీ అధికారి డాక్టర్ రవిరాజు, డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరి, పలువురు వైకాపా ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా విజయశేఖర్



జగ్గయ్యపేట యార్డు కమిటి నియామక ఉత్తర్వును కాబోవు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్‌కు అందజేస్తున్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటిని మార్కెట్ యార్డు శాఖ నియమిస్తూ జారీచేసిన ఉత్తర్వులను ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను కాబోవు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్‌కు అందజేశారు. మండల కేంద్రమైన చిల్లకల్లు పాలశీతల కేంద్రంలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఈఉత్తర్వులను అందజేశారు. చిల్లకల్లు మాజీ సర్పంచ్, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు విజయశేఖర్‌ను చైర్మన్‌గా, జగ్గయ్యపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ సీనియర్ నాయకులు మానేపల్లి నాగబ్రహ్మంను వైస్‌చైర్మన్‌గా నియమించటం జరిగిందని త్వరలోనే ప్రమాణస్వీకారోత్సవం జరుగుతుందని ఉదయభాను పేర్కొన్నారు. యార్డు నూతన కమిటి: జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డు గౌరవాధ్యక్షులుగా ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, చైర్మన్‌గా ముత్తినేని విజయశేఖర్, ప్రధాన కార్యదర్శిగా మానేపల్లి నాగబ్రహ్మం, సభ్యులుగా లాహోరి బాలమ్మ, గడ్డిపర్తి చిన్ని, మైలా సీతమ్మ, వడ్డెంపూడి ధనలక్ష్మి, పింగళి వెంకటరమణ, కనకబోయిన పాండురంగారావు, కామిశెట్టి అమర్‌నాథ్, వేముల అలివేలుమంగ, తమ్మిశెట్టి సోమయ్య, నూతలపాటి రాంబాబు, పోతనబోయిన నాగమణి, గోలి రామేశ్వరి, షేక్ జీనత్, డబ్బాకుపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు, జిల్లా అగ్రి ట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి, జగ్గయ్యపేట సహాయ వ్యవసాయ సంచాలకులు, మున్సిపల్ చైర్మన రంగాపురం రాఘవేంద్రలను నియమిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవ్ చౌదరి ఉత్తర్వులు జారీచేశారు.

సంక్షేమ పథకాలు ఇంటి ముంగిటకే: ప్రభుత్వం లబ్ధిదారుల ఇండ్ల ముంగిటకే వచ్చి సంక్షేమ పథకాలు అందిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధిచేకూర్చటమే లక్ష్యంగా ప్రభుత్వ పరిపాలన కొనసాగుతుందని ప్రభుత్వవిప్ ఉదయభాను అన్నారు. బుధవారం జగ్గయ్యపేట పట్టణంలోని 14వ వార్డు 8వ సచివాలయం పరిధిలోగల విలియంపేట, సాయంత్రం 13వ వార్డు పరిధిలోని రంగనాయకస్వామి దేవాలయ వీధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఉదయభాను పాల్గొన్నారు. కాగా పట్టణంలోని 4, 5, వార్డులలో వైఎస్ఆర్‌సిపి పట్టణ వార్డు కమిటీలను ఎన్నిక చేసినట్లు నియోజకవర్గ వైసిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు ప్రకటించారు. కౌన్సిలర్ వి మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో పాల్గొన్న నాయకులు 2024 ఎన్నికల్లో పార్టీని గెలిపించే లక్ష్యంగా కృషిచెయ్యాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమాల్లో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, వైసిపి అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.



## తిరుమలలో కేంద్రమంత్రి నిర్మల

**తిరుమల,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వెంకన్న దర్శనార్థమ్ బుధవారం రాత్రి కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ తిరుమలకు చేరుకున్నారు. తిరుమలలో కేంద్రమంత్రికి టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.అనంతరం ఆమెతో కొద్దిసేపు అతిధిగృహంలో ఇఓ వసతి, దర్శనం గురించి చర్చించారు. అంతకు ముందు సాయంత్రం ఆమె శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

# బెంగ్లూర్‌లో జరిగిన రాకెట్‌బాల్ టోర్నమెంట్స్‌లో ఆంధ్రాకు విన్నర్స్‌కప్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** బెంగ్లూర్‌లో ఈనెల 15, 16 తేదీల్లో జరిగిన రాకెట్‌బాల్ టోర్నమెంట్స్‌లో కర్నాటక జట్టును చిత్తుచేసి ఆంధ్రా జట్టు విన్నర్స్ కప్‌ను కైవశం చేసుకోవటంలో విశేష ప్రతిభ కనపర్చిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఏపిఎస్ ఆర్టీసి బస్సు డ్రైవర్, కొనకంచి గ్రామానికి చెందిన పాలంకి హోత్రను ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అభినందించారు. బుధవారం డిపో మేనేజర్ ప్రసాదుతో కలిసి విజేత హోత్ర ఉదయభానును కలుసుకున్నారు. ఈసందర్భంగా ఉదయభాను ప్రశంసిస్తూ హోత్రా జగ్గయ్యపేటకు ఖ్యాతిని సమపార్జించారని భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో కూడా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్టీసి బస్‌డిపో మేనేజర్ ఎంవి ప్రసాదు, ఆర్టీసి కార్యాలయ సూపరింటెండెంట్ బి నాగేశ్వరరావు, సిబ్బంది హనుమంతరావు, లీడింగ్ హ్యాండ్ సుబ్బారావు, రిటైర్డు ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు కఠారి హరిబాబు (ఆర్యా) తదితరులు పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జివిజె జెడ్‌పి బాలుర హైస్కూలులోని 250 మంది పేద విద్యార్థులకు సంవత్సరంపాటు ఉచితంగా ఏర్పాటుచేసిన ఆర్టీసి బస్సుపాసులను ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సతీమణి, విమలాభాను ఫౌండేషన్ అధ్యక్షురాలు విమలాభాను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలను చదివించుకునే తలిదండ్రులకు ఆర్థికభారం పడకూడదని నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల నుండి బస్సు ప్రయాణంచేస్తున్న పేద విద్యార్థుల కోసం ఉచిత పాసులను తమ ఫౌండేషన్ ద్వారా అందించటం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు ఏ మాధవీలత,
విశ్వభారతి కళాశాల ప్రిన్సిపాల్ కెటి పద్మశేఖర్, ఆర్టీసి బస్‌డిపో మేనేజర్ ఎంవి ప్రసాదు, ఆర్టీసి కార్యాలయ సూపరింటెండెంట్ బి నాగేశ్వరరావు, సిబ్బంది రామకృష్ణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బెంగ్లూర్‌లో జరిగిన రాకెట్‌బాల్ టోర్నమెంట్స్‌లో విన్నర్స్‌కప్ సాధించిన ఆర్టీసి బస్సు డ్రైవర్ పాలంకి హోత్రను అభినందిస్తున్న ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

## డివిజనల్ రైల్వే యాజమాన్యం వైఖరిని నిరసిస్తూ

# రైల్వే ఎంప్లాయీస్ సంగ్ మాస్ ధర్నా

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ యాజమాన్యం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఎంప్లాయీస్ సంఘ్ మాస్ మాస్ ధర్నాను నిర్వహించింది. ఈ సందర్భంగా బుధవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో ఎంప్లాయీస్ సంఘ్ డివిజనల్ అధ్యక్ష, కార్యదర్శిలు బాబు, ప్రభాకర్ తదితరులు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద రవాణా వ్యవస్థగా ఖ్యాతిగడిస్తున్న భారతీయ రైల్వే అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రైల్వే కార్మికుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందన్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో రైల్వే ఆర్థిక వ్యవస్థ పట్టాలు తప్పిన తరుణంలో రైల్వే కార్మికులు తమ ప్రాణాలను, కుటుంబాలను సైతం లెక్క చేయకుండా నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ రైల్వే ఆర్థిక వ్యవస్థను ప్రమాదం నుంచి పట్టాలెక్కించి రక్షించారన్నారు. జాతీయస్థాయిలో కోవిడ్ భారిన పడిన దాదాపు 3వేల మంది రైల్వే కార్మికులు ప్రాణాలో కోల్పోయారన్నారు. ఇటీవల కాలంలో గుంతకల్లు రైల్వే డివిజనల్ యాజమాన్యం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు ఆందోళనలు కలిగిస్తున్నాయన్నారు. డివిజన్ పరిధిలో విధులు నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన దాదాపు 15 కార్మికుల కుటుంబాలకు సంబంధించిన కారుణ్య నియామకాలను, అర్థం పర్థం లేని కుంటిసాకులు, కారణాలు చూపి నిలిపివేయడం గర్హనీయమన్నారు. బదిలీల ప్రక్రియను సైతం సజావుగా నిర్వహించకుండా సమస్యలను సృష్టిస్తున్నారని ఆరోపించారు. డివిజనల్ రైల్వే యాజమాన్యం ఇప్పటికైనా సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించని పక్షంలోఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యులు కుళ్లాయప్ప, డిప్యూటీ డివిజనల్ కార్యదర్శి మల్లికార్జున, కమర్షియల్, మెడికల్ బ్రాంచ్ కార్యదర్శి లక్ష్మినారాయణ, ఆపరేటింగ్, మెకానికల్ బ్రాంచ్ కార్యదర్శి సుభానుల్లా ఆయా బ్రాంచిల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# ఎఎన్‌యులో ఒప్పంద అధ్యాపకుని తొలగింపు

## క్రమశిక్షణా కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు19 ,ప్రభాతవార్త:** వర్సిటీలోని సైన్స్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఒప్పంద (కాంట్రాక్ట్) అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డా॥పి.శ్రీరామ చంద్రమూర్తిని విధుల నుంచి తొలగించారు. అతనిపై 2021 సెప్టెంబరులో క్రమశిక్షణా కమిటీ నివేదిక ఇచ్చింది. అలాగే ఈనెల 17వ తేదీన సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కూడా నివేదిక ఇవ్వడంతో వాటి ఆధారంగా బుధవారం శ్రీరామ చంద్ర మూర్తిని విధుల నుంచి తొలగిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ ఆదేశాలు జారీచేశారు. అంతకుముందు ఒప్పంద అధ్యాపకులతో వీసీ ప్రొఫెసర్ రాజశేఖర్ ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో వీసి మాట్లాడుతూ ప్రతీ అధ్యాపకుడు బోదనపై దృష్టిసారించాలన్నారు. విద్యార్థులతో మమేకం అయ్యి వారిలో నైపుణ్యాలు పెంచేలా విధులు నిర్వహించాలని సూచించారు. పరిశోధనా పబ్లికేషన్స్‌లో నూతన ఒరవడి తీసుకురావాలని, ఇప్పటికే వర్సిటీకి తగు గుర్తింపు ఉందని దానిని బలోపేతం చేసేందుకు నాణ్యమైన పరిశోధనలు చేయాలని సూచించారు. కొన్ని విభాగాల్లో ఒప్పంద అధ్యాపకులు కోఆర్డినేటర్‌లుగా ఉన్నారని వారు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై కూడా చర్యలు తీసుకోవడానికి వెనుకాడేదిలేదన్నారు. ఉద్యోగులతో జరిపై అనవసర సంభాషణలు మాని విద్యార్థులను ఉన్న తంగా తీర్చిదిద్దేలా చొరవ చూపాలని ఆదేశించారు. ఒక అధ్యాపకుడు ఎలా ఉండాలో ప్రత్యేకంగా చెప్పించుకోవద్దని హితవు పలికారు. పరిశోధనల సమయంలో పరిశోధకుల నుంచి ఏదైనా ఆశిస్తే ఖచ్చితంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. వర్సిటీలో నియమితులైన మీరు బోదన, పరిశోధన రంగాలను ఇనుమడింపచేసి వర్సిటీ ఖ్యాతిని పెంచాలన్నారు. వర్సిటీ నిబంధలకు వ్యతిరేకంగా ఎవ్వరు పనిచేసినా వారిని ఉపేక్షించేదిలేదని సున్నితంగా హెచ్చరిం చారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, పలు కళాశాలల ప్రిన్సిపాల్స్, ఒప్పంద అధ్యాపకులు పాల్గొన్నారు.



ఒప్పంద అధ్యాపకుల సమావేశంలో మాట్లాడుతున్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్

# కలిసి పనిచేస్తేనే 175 సీట్లు సాధిస్తాం

## కార్యకర్తలతో సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలు మనపట్ల నమ్మకంతో ఉన్నారు.మీరు,నేను కలిసి పనిచేస్తే స్టేట్‌లోని 175 అసెంబ్లీ సీట్లు గెలుచుకుంటామని ఏపీ సీఎం,వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు..బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గ కార్యకర్తలతో సీఎం జగన్ బుధవారం ప్రత్యేకంగా బేటీ అయ్యారు.సమావేశ ప్రాంగణంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులరి ్పంచారు.అద్దంకి నియోజకవర్గంలో పార్టీ పరిస్దితులను కార్యకర్తలనుంచి ఆరా తీసారు.నియోజకవర్గంలో టీడీపీ పూర్త వ్యతిరేకత ఉంది.అక్కడ మనకు అనుకూల పరిస్దితులున్నార్రు.డీబీటీ ద్వారా ప్రతి ఇంటికి మేలు చేసామన్నారు.రూ.1081కోట్లుతో అభివృద్ధి చేసాం.93.124 కుటుంబాలకు మేలు చేసామన్నారు.6,382 మందిరి ఇళ్ళు,9,368 మంది పట్టాలు ఇచ్చామన్నారు.47,123 కుటుంబాలకు బియ్యం కారు ్డలు అద్దంకి నుంచి వచ్చిన కార్యకర్తలను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు.నియోజకవర్గాల వారిగా ముఖ్యమైన కార్యకర్తలను కలుసుకోవాలన్నదు ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు.గడప,గడపకు కార్యక్రమాన్ని ప్రతి అసెంబ్లీ చేపడుతున్నామన్నారు. ఎమ్మెల్యేలు,మంత్రులు తమ సంబంధిత అసెంబ్లీ నియోజకవరా ్గలో గడప,గడప కార్యక్రమంలో క్రీయాశీలకంగా పాల్గొంటున్నారన్నారు.దేశంలో ఏ రాష్ట్రం చేయని రీతిలో మనం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.ప్రతి పేదవాడికి ఆర్దికంగా నిలబడే శక్తిని ఇస్తున్నామన్నారు.వీటిని ప్రజలకు వివరించడం మన బాధ్యత అన్నారు.అర ్హత ఉన్నా లబ్ది చేకూరని వారికి సంక్షేమాన్ని అందించడంతో పాటుగా, ప్రజల అవసరతలు తెలుసుకోవడం ముఖ్యమన్నారు.అందుకే ప్రజల ఇంటి ముంగిటికి వెళ్తునా ్నమన్నారు.వారికి మేలు జరిగిందా.లేదా విచారిస్తున్నామన్నారు.వారి ఆశ్శీస్సు లు తీసుకుంటున్నామన్నారు.ప్రతి సచివాలయానికి ప్రాధాన్యతా పనుల కోసం కేటాయిస్తున్నామన్నారు.

ఫలానా పరి చేయడం ద్వారా చేపడతామన్నారు. గ్రామంలో రెండు రోజుల పాటు కచ్చితంగా ఎంఎల్ఎ గడప,గడపకు కార్యక్రమం చేపడుతున్నారు. కనీసం 8గంటలు పాటు సమయం గడుపుతున్నారన్నారు.

సీఎంగా నేను ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండలేక పోవచ్చునన్నారు.అది సాధ్యం కాదు కుడా అన్నారు.కాకపోతే ప్రతి ఎమ్మెల్యే కార్యకర్తలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో రెండు రోజుల పాటు ఎంఎల్ఏలు రోజుకు 8గంటలు గడిపి వారి సాదక బాధలు తెలుసుకోవాలన్నారు.ఈ విషయంలో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం కావాలన్నారు.ప్రతి గ్రామంగా తీసుకుని అక్కడ జరిగిన 87 నుంచి 90శాతం పనులకు తోడు 100కి నూరుశాతం పనులు జరిగే విధంగా కార్యకర్తలు ప్రయత్నించాలన్నారు.

# వివేకా హత్యకేసు విచారణ వేరే రాష్ట్రానికి బదిలీ!

# సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తన తండ్రి హత్య కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలన్న వివేకానంద రెడ్డి కుమార్తె సునీతా రెడ్డి పిటిషన్‌ను విచారించిన సుప్రీం కోర్టు ఇందుకు ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను శుక్రవారం వెలువరిస్తామని సుప్రీం కోర్టు త్రిసభ్య ధర్మాసనం బుధవారం పేర్కొంది. కాగా వివేకానంద రెడ్డి హత్య కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేసేందుకు తమకు ఎలాంటి అ భ్యంతరం లేదని సిబిఐ వెల్లడించడం కోసమెరుపు. కాగా వివేకా హత్య కేసు విచారణ ఢిల్లీ లేదా కర్నాటకు బదిలీ అయ్యే అవకాశాలున్నాయి. ఉమ్మడి ఎపి దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణ ఎపి నుంచి కాకుండా మరో రాష్ట్రానికి బదిలీ చేయా లన్న సునితా రెడ్డి డిమాండ్ ఎట్టకేలకు నెరవేరింది. తన తండ్రి హత్య కేసు విచారణ సిబిఐ నిర్వహిస్తున్నా ఎపిలో భిన్నమైన పరిస్థితులు వున్నాయని, సాక్షులను బె దిరిస్తున్నారని సునితా రెడ్డి వాదిస్తుండడం తెలిసిందే. ఈ కేసును విచారిస్తున్న ఎపి సిబిఐ అధికారులకు కూడా అక్కడ బెదిరింపులు వస్తుండడంతో పాటు మొదట ఈ కేసును విచారించిన ఎపి పోలీసులు నిందితులతో కుమ్మక్కయ్యారని ఆమె ఆరోపించడం విదితమే. ఏకంగా సిబిఐ అధికారులపైనే నిందితులు కేసులు బనాయించడం, ఈ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్న ఎపికి చెందిన ఓ అధికారికి పదోన్నతి లభించడంపైనా ఆమె అభ్యంతరం తెలిపింది. తన తండ్రి హత్య కేసు విచారణ మూడేళ్లుగా ఎలాంటి ముందడుగు వేయలేక పో యిందని ఆమె చెప్పారు. ఈ విషయాలను పొందుపరుస్తూ సునితా రెడ్డి కొన్ని రోజుల క్రితం సుప్రీం కోర్టులో పిటిషన్ దా ఖలు చేయగా దీనిని ధర్మాసనం మంగళవారం విచారించింది. ఇదే సమయంలో సునితారెడ్డి వాదనలను సిబిఐ సమర్థించడంతో పాటు వివేకా హత్య కేసు విచారణలో ఎపి పోలీసులు సహకరించడం లేదని చెప్పడం విశేషం. ఈ నేపథ్యంలోనే తన తండ్రి హత్య కేసు విచారణను మరో రాష్ట్రానికి బ దిలీ చేయాలని సునితా రెడ్డి సుప్రీం కోర్టును కోరగా అందుకు ధర్మాసనం బుధవారం ఆమోదం తెలిపింది. వివేకా హత్య కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేసేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని సిబిఐ కూడా చెప్పడం గమనార్హం. అయితే తెలంగాణ రాష్ట్రానికి మాత్రం బదిలీ చేయవద్దని, కర్నాటకు బదిలీ చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని సిబిఐ పేర్కొంది. కా గా ఈ కేసులో సిబిఐ విచారణపైనా సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఆరు నెలల్లో విచారణ పూర్తి చేస్తామని మొదట చెప్పగా ఇప్పుడు మూడేళ్లయినా ఎందుకు పూర్తి చేయలేదని పేర్కొంది. దీనికి సిబిఐ తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ తమకు ఎపి పోలీసులు సహకరించలేదని, అందుకే విచారణ ఆలస్యం అయ్యిం దని వారు తెలిపారు. కాగా ఇదే కేసులో నిందితులు శివశంకర్ రెడ్డి, ఉమాశంకర్ రెడ్డిల తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ సునితా రెడ్డి, సిబిఐ చెబు తున్నట్లు తాము సాక్షులను బెదిరించడం లేదని తెలిపారు. ఈ కేసు విచారణ త్వరగా జరగాలనే తాము కోరుకున్నట్లు వారు వెల్లడించారు. ఈ కేసులో అందరి వాదన లు విన్న తరువాత వివేకా హత్య కేసును ఎపి నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేసేందుకు సుప్రీం కోర్టు త్రిసభ్య ధర్మాసనం అంగీకారం తెలిపింది.

## 9, 10 తరగతుల విద్యార్థులకు 11 పేపర్లతో ఎస్‌ఏ-1

### రివైజ్డ్ షెడ్యూల్ జారీ చేసిన పాఠశాల విద్య డైరక్టర్

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 9, 10 తరగతుల విద్యా ర్థులకు నవంబర్ 1 నుంచి జరగాల్సిన సమ్మేటీవ్ అసెస్‌మెంట్(ఎస్‌ఏ)-1 పరీక్షలను 11 పేపర్లకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన రివైజ్డ్ షెడ్యూల్‌ను బుధవారం పాఠశాల విద్య డైరక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఎస్‌ఏ-1కు సంబంధించి 6 పేపర్లతోనే పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించారు. అయితే పాఠశాల విద్య డైరక్టర్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం ఎస్‌ఏ-1 పరీక్షలను 6 పేపర్లకే నిర్వహించాలని సూచించారు. కానీ అప్పటికే చాలా జిల్లాల్లో డీఈవోలు 11 పేపర్లకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను రూపొం దించుకోవడం కొన్ని జిల్లాల్లో ప్రశ్నాపత్రాల ముద్రకు ఆర్డర్ ఇచ్చారు.

దీంతో తిరిగి 6 పేపర్లకు పరీక్షలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకోవడా నికి సమయం పడుతుంది కాబట్టి ఎస్‌ఏ-1 పరీక్షలను 11 పేపర్లతో నిర్వహించుకోవడానికి అనుమతి ఇవ్వాలని డీఈవోలు పాఠశాల విద్య డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేయగా అందుకు పాఠశాల విద్య డైరక్టర్ రివైజ్డ్ షెడ్యూల్‌ను జారీ చేశారు. నవంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే ఎస్‌ఏ-1 పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి 12.45 గంటల వరకు పేపర్-1ను.. మధ్యాహ్నాం 2 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పేపర్-2ను నిర్వహిం చాలని సూచిస్తూ ఉత్తర్వులిచ్చారు.

## జనసేనతో భారతీయ జనతాపార్టీ పొత్తు కొనసాగుతుంది :

## రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు



**విజయవాడ, అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేనతో భారతీయ జనతా పార్టీ పొత్తు కొనసాగుతుందని ఏపీ బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు స్పష్టం చేసారు. తమ పార్టీ అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రంలో వైకాంగ్రెస్ పార్టీ,తెలుగుదేశం పార్టీలకు సమదూరంలో ఉంటామని వివరించారు. ఓ ప్రముఖ పార్టీ నాయకున్ని ఆయా ప్రత్యేక పరిస్ది ్ధతుల్లో ఇతర రాజకీయ పార్టీల నాయకులు కలుస్తారన్నారు.పవన్ కల్యాణ్‌ను టీడీపీ అధినేత చంద్రబాబు కలుసుకోవడం అటువంటిదేనన్నారు.రాష్ట్రంలో ప్రజా స్వామ్య పరిరక్షణకు వివిధ కలిసి ఉద్యమించాలనే ఆలోచన ఎప్పటి నుంచో ఉందన్నారు.విజయవాడ నోవాటెల్ హోటల్‌లో బస చేసిన పవన్ కల్యాణ్‌ను టీడీపీ అధినేత,రాష్ట్ర అసెంబ్లీలో విపక్షనేత చంద్రబాబు నాయుడు నిన్న కలుసుకున్నారు.విశాఖ పరిణామాల అనంతరం ఆయన చేపడుతున్న కార్యక్రమాలపై సంఘీభావం వ్యక్తం చేసారు.అనంతరం పవన్ కల్యాణ్,చంద్రబాబులు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అప్రజాస్వామిక వ్యవహరిస్తోందని ఆరోపించారు.ఈ పరిసి ్ధతుల నడుమ ఇరు పార్టీలు ప్రజా స్వామ్యం.రాజ్యాంగం రక్షణ కోసం కలిసి ఉద్యమిస్తామని,ఇందుకు ఇతర రాజకీయ పార్టీల సహకారం తీసుకుంటామని వెల్లడించారు.పవన్ కల్యాణ్ తమ పార్టీ కార్యకర్తల సమావేశంలో తాము బిజెపితో పొత్తు కలిగి వున్నా,సరైన రీతిలో కలసిముందుకు సాగలేక పోతున్నామని వ్యాఖ్యానించారు.తమను రూట్ మ్యాప్ బిజపి రూట్ మ్యాప్ అడిగిందన్నారు.ఆ పార్టీ అన్న,ప్రధాని అన్న గౌరవం ఉన్నా ఊడిగం చేయలేమన్నారు.అంతే కాకుండా అధికారపార్టీ నేతలను చెప్పుతో కొడతామన్నారు.అనుచిత వ్యాఖ్యానం చేసారు.ఈ నేపథ్యంలో చంద్రబాబు పవన్‌ను కలవడం,ఇద్దరు కలిసి ఉద్య మిస్తామని మీడియా ముందు వ్యాఖ్యానించారు.ఈ సందర్భంలోనే చంద్రబాబు ఇప్పుడు ఎన్నికలో కలిసి పోటీ చేయడంపై ఆలోచించాల్సిన సమయం కాదని వ్యాఖ్యానించారు.ఈ మొత్తం పరిణామాలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పార్టీ అధిష్టానానికి నివేదికను ఇచ్చారు. ఈ విషయాన్ని తెలికగా తీసుకోవాలని అధిష్టానం తనతో వ్యాఖ్యానించినట్లు సోము వీర్రాజు మీడియాకు తెలిపారు.జనసేనతో తమ పార్టీ సంబంధాలు కొనసాగుతాయని స్పష్టం చేసారు.రెండు పార్టీల మధ్య కొన్ని విషయాల్లో సారుపత్యలేని అంశం నిన్న పవన్ ప్రకటన తరువాతనే తెలిసిందన్నారు.ఈ విషయంలో మాట్ల్లాడుకుని అన్ని అంశాలను పరిష్కరించుకుంటామన్నారు. మరో వైపు పవన్ వ్యాఖ్యలకు సోము వీర్రాజు వైఖరే కారణమని బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు.వీర్రాజు ఏ విధంగా వ్యవహరిస్తోంది అందరికి తెలుసునన్నారు.అన్ని ఏక వ్యక్తి నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. దీంతో ఆ పార్టీలో లుకలుకలు బయట పడ్డాయి.మొత్తమ్మీద పవన్‌తో సంప్రదింపులను ఆయన వ్యాఖ్యలు బయటకు వచ్చిన వెంటనే బిజెపి ప్రయత్నాలు ప్రారంభించిందంటున్నారు.అందుకే చంద్రబాబుతో కలిసి మీడియాతో మాట్లాడిన సందర్భంలో బిజెపిని తమ మిత్రపక్షమని వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు.ఈ సందర్భంలో చంద్రబాబు పార్టీ కీలక నేతలకు ఎవరికి ముందస్తు సమాచారం ఇవ్వకుండా పవన్ తాను వెళ్ళి కలవడాన్ని టీడీపీ నేతలు తీవ్రంగా తప్పు పట్టినట్లు చెబుతున్నారు.జనసేనలో సమావేశంలో పవన్ కల్యాణ్ అధికార పార్టీ కాపు నేతలను టార్గెట్ చేసి అనుచిత పదజాలం ఉపయోగించడంతో ఆయనతో నేరుగా సొంత పార్టీలోని కొందరు నాయకులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం.ఇకపై సామాజికవర్గ ప్రస్తావనను పవన్ కల్యాణ్ తీసుకుని రావడం మంచిది కాదని వారు పవన్‌తో నేరుగా చెప్పినట్లు జనసేనలో కీలక నేతలు చెబుతున్నారు.ఈ క్రమంలో పవన్,చంద్రబాబు సమావేశం, పవన్ బిజెపిపార్టీపైన,వైకాంగ్రెస్ నేతలపై తాజా రాజకీయాల్లో సంచలనంగా మారాయి.

## టిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలపై హెచ్ఆర్‌సిలో ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్‌గౌడ్ ఫిర్యాదు చేశారు. తమ నియోజకవర్గాల్లో అభి వృద్ధి కార్యక్రమాలను వదిలేసి మునుగోడు నియోజకవర్గంలో తిష్ట వేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజలకు కడుతున్న పన్నులతో జీతాలు తీసుకుం టున్న ప్రజాప్రతినిధులు తమనియోజకవర్గాల్లో సమస్యలను ఏమాత్రం పట్టిం చుకోవడంలేదన్నారు. ప్రజల హక్కులను కాలరాస్తున్న మంత్రులు, ఎమ్మె ల్యేలు తమపదవుల్లో కొనసాగేఅర్హతలేదని, వెంటనే వారిని బర్తరఫ్ చేయాలని కోరారు.ఇదేవిషయంపై గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

# కెసిఆర్ తర్వాత కెటిఆరే ముఖ్యమంత్రి

## బిజెపి ఎన్ని కుట్రలు చేసినా మునుగోడులో గెలిచేది టిఆరెస్సే

## నేతలందరూ యాత్రలో ఉంటే క్యాడర్ అమ్ముడుపోతుంది: మంత్రి శ్రీనివాస్‌గౌడ్




బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ,అక్టోబర్19:** ముఖ్యమంత్రి కెసిఆర్ తర్వాత ఎన్నేళ్లకైనా రాష్ట్రానికి కెటిఆరే సిఎం అవుతారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు.టిఆర్ఎస్‌లో కెసిఆర్ తర్వాత సిఎం అయ్యేది కెటిఆరేనని, ఈ విషయాన్ని పార్టీలో ఎవరిని అడిగినా చెబుతా రన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత సిఎం కెసిఆర్ బిజెపిని ఎదుర్కొనేందుకు జాతీయ రాజకీయాల్లోకి వెళ్తారని చెప్పారు. కెసి ఆర్ అనుకున్న స్థానంలోకి వెళితే ఆ తర్వాత కెటిఆరే సిఎం అవుతారని స్పష్టం చేశారు. టిఆర్ ఎస్ఎల్పీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే కె.మహేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ వి.గంగాధర్‌గౌడ్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తెలం గాణకు కాబోయే ముఖ్యమంత్రి కేటిఆరే, అయన సిఎం అయ్యేందుకు అన్ని అర్హతలున్నాయని చెప్పారు. వందకు వంద శాతం రాష్ట్రానికి తర్వాత సిఎం కెటిఆరే అని, అదే విషయాన్ని తాను చండూరులో చెప్పానన్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి నేతలు మాట్లాడుతున్న తీరు సరిగ్గా లేదని, ప్రజలకు మాయ మాటలు చెబుతూ అబద్ధపు హామీలు ఇస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల కమిషన్,కేంద్రం తమ చేతుల్లో ఉందని బిజెపి నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కారును పోలిన గుర్తులు వద్దంటున్నా... అవే కేటా యించేలా చేసి బిజెపి తొలి కుట్రకు తెరలేపిం దన్నారు. మునుగోడులో బిజెపి ఎన్ని కుట్రలు చేసినా... గెలిచేది టిఆర్ఎస్సే అన్నారు. అంబానీ, ఆదానీల డబ్బులతో బిజెపి గెలుద్దామ నుకుంటోందని, ఉప ఎన్నిక ఎందుకు తెచ్చారనే దానిపై బిజెపి నేతలు సరైన కారణం చెప్పలేక పోతున్నారన్నారు. మునుగోడు ప్రజలు బీజెపిని ఛీ కొడుతున్నా ఆ పార్టీ నేతలకు బుద్ధి రావడం లేదన్నారు.8 ఏండ్ల బిజెపి పాలనలో ప్రజలకు తాగునీరు కూడా ఇవ్వలేదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. దుబ్బాక,హుజురాబాద్ ఉప ఎన్నికల్లోనూ బిజెపి అబద్ధపు హామీలు ఇచ్చిందని మండిపడ్డారు. అవే హామీలను ఇప్పుడు మును గోడులో ఇస్తోందన్నారు. తెలంగాణలో మత కల్లోలాలు రేపేందుకు బిజెపి కుట్ర చేస్తుందని ఆరోపించారు. మత ఘర్షణలతో ఓట్లు దండుకోవ డం తప్ప బిజెపికి ఏమీ చేతకాదన్నారు. బిజెపి కేంద్రంలో చేసింది చెప్పుకోవడం చేతకాకనే కెసిఆర్, కెటిఆర్‌ల మీద విమర్శలు చేస్తోందని, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అడ్డగోలుగా మాట్లాడు తున్నారన్నారు. కెసిఆర్ నల్లగొండ నుంచి ఫ్లోరోసిస్‌ను తరిమారని, సొరియాసిస్ లాంటి బిజెపిని కూడా సాగనంపుతారన్నారు. ధర్మం టిఆర్ఎస్ వైపు ఉందని, అధర్మం బిజెపి వైపు ఉందని, మునుగోడులో ధర్మమే గెలుస్తుందన్నారు. కాంగ్రెస్ కు తెలంగాణలో భారత్ జోడో యాత్ర ముఖ్యమా, మునుగోడు ఉప ఎన్నికముఖ్యమా అన్ని ప్రశ్నిం చారు. అందరూ భారత్ జోడో యాత్రలో ఉంటే మునుగోడులో కాంగ్రెస్‌కు పనిచేసేదెవరు.

# కుప్పకూలిన అందవెల్లి వంతెన

## ఇబ్బందుల్లో ప్రయాణికులు

**కుమ్రం భీం జిల్లా ప్రతినిధి ,ప్రభాతవార్త :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని అందవెల్లి వంతెన బుధవారం తెల్లవారు జామున కూలిపోయింది. ప్రజలు ఎవరు లేని సమయంలో వంతెన కూలిపోవడంతో ఎంతో ప్రాణ పాయం తప్పిపోయింది. భారీ వర్షాల కారణంగా కుంగిపోయి ఉన్న వంతెనకు ముందస్తుగా అధికారులు వంతెనపై నుండి ప్రజలు ఎవరు వెళ్లకుండా రెండు దిక్కుల గోడకట్టి ప్రయాణాలను నిలిపివేశారు. అప్పటి నుండి ప్రజలు, విద్యార్థులు, రైతులు వారి అవసరాలకు వాగు దాటాలంటే ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. 2003-04 సంవత్సరంలో ఈ వం తెన నిర్మించి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. 20 సంవత్సరాలు కూడా పూర్తి కాకుండానే ఇట్టి వంతెన కూలిపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఇటీవల వాగును నాటు పడవ సహాయంతో దాటుతున్న క్రమంలో అది బోల్తాపడి విద్యార్థులు, ప్రయాణికులు వరద ప్రవాహం ఎక్కువగా లేకపోడంతో ప్రాణాలతో బయట పడ్డారు. ప్రతీనిత్యం ఈ మార్గం గుండా దహెగాం, భీమిని మండలాల నుండి కాగజ్‌నగర్‌కు ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు ప్రయా ణిస్తుంటారు. వంతెన తెగిపోవడంతో కాగజ్‌నగర్‌కు వెళ్లాలంటే వీరికి తిప్పలు తప్పడం లేదు. దహెగాం మండల ప్రజలు కాగజ్‌నగర్‌కు వెళ్లాలంటే పెంచికల్‌పేట్ మీదుగా వెళ్లాల్సి వస్తుంది. వీరికి ఈ ప్రయాణం దూరభారం, ప్రయాసతో కూడు కున్నప్పటికి తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లకతప్పడం లేదు. కూలిపోయిన వంతెనను బుధవారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, ఆర్అండ్‌బి అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అధికారులు త్వరగా టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి వంతెన నిర్మించి తమ కష్టాలు తీర్చాలని ఆయా మండలాల ప్రయాణికులు కోరుతున్నారు.



కూలిన వంతెన, పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

### బంజారాహిల్స్‌లో చిన్నారిపై లైంగికదాడి

## నిందితుడిపై అత్యాచారం, పోక్సోచట్టం కింద కేసులు

### స్కూల్ ప్రిన్సిపాల్‌పైనా చర్యలు : ఏసిపి సుదర్శన్

**హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త:** పాఠశాలలో నాలుగేళ్ల చిన్నారిపై లైంగికదాడి కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు బంజారాహిల్స్ ఎసిపి సుదర్శన్ తెలిపారు. బాధిత బాలికను భరోసా కేంద్రానికి తరలించి నిందితుడిపై అత్యాచారం, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామన్నారు. పాఠశాలలో ఘటన జరగడంతో ప్రిన్సిపల్‌పైనా కేసు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు. ఈమేరకు బుధవారం బంజారాహిల్స్ పిఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసిపి సుదర్శన్ మాట్లాడుతూ పాఠశాలలో నాలుగేళ్ల బాలికపై ఆ పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ డ్రైవర్‌గా పనిచేస్తున్న రజనీకుమార్ అత్యాచారానికి పాల్పడినట్లు ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదు అనంతరం పాఠశాలకు వెళ్ళి నిందితుడు రంజిత్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. నేరం రుజువైతే నిందితుడికి 20ఏళ్ల జైలుశిక్షతోపాటు మరణశిక్ష పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు బంజారాహిల్స్ పిఎస్ అవరణలో బాధిత బాలిక కుటుంబసభ్యులు ఆందోళన చేపట్టారు. నిందితుడిని తమకు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఈఘటనపై పిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డి స్పందించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని,భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. **అసలేం జరిగిందంటే:** బంజారాహిల్స్‌లోని ఓ పాఠశాలలో నాలుగేళ్ల చిన్నారి ఎల్‌కెజీ చదువుతుంది. కొన్నాళ్లుగా నిరసంగా ఉంటున్న బాలిక సోమ వారం పాఠశాల నుంచి ఇంటికి వచ్చాక ఏడుస్తుండటంతో తల్లి బిడ్డను ఎత్తుకుని ఆరా తీసింది. పాఠశాల ప్రిన్సిపాల్ వద్ద పదేళ్లకుపైగా డ్రైవర్‌గా పనిచేస్తున్న వ్యక్తి చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడినట్లు, రెండు నెలలుగా ఇదేతరహాలో ఆమెను వేధిస్తున్నట్లు తెలుసుకున్నారు.దీంతో మంగళవారం నేరుగా తమ స్నేహితులు, బంధువులతో కలిసి పాఠశాలకు వెళ్లిన తల్లిదండ్రులు అక్కడే ఉన్న డ్రైవర్‌ను చితకబాదారు. ఒకదశలో పాఠశాల ప్రిన్సిపల్‌పైకి దూసుకెళ్లే ప్రయత్నం చేయడంతో సిబ్బంది సర్దిచెప్పడంతో శాంతించారు. డిజిటల్ క్లాస్‌రూంలో పిల్లలతో డ్రైవర్ అసభ్యంగా ప్రవర్తిస్తున్నా పట్టించుకోలేదని మండిపడ్డారు. సమాచారం అందుకున్న బంజారాహిల్స్ ఎస్సైలు అంబిక, మనోజ్‌కుమార్‌లు అక్కడికి చేరుకుని డ్రైవర్ రజనీకుమార్‌ను అరెస్ట్ చేశారు.



చిన్నారిపై లైంగికదాడికి పాల్పడిన డ్రైవర్ రజనీకుమార్‌ను అరెస్టు చేసిన పోలీసులు

# పెంచిన ఫీజులపై విద్యార్థి, అధ్యాపక సంఘాల ఆగ్రహం

**ఫీజుల జీవోలను వెనక్కి తీసుకోవాలి, లేకపోతే పోరాటం తప్పదని సంఘాల హెచ్చరిక**

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ ఇతర వృత్తివిద్య కోర్సుల ఫీజులను పెంచడాన్ని విద్యార్థి, అధ్యాపక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. రాష్ట్రంలోని ఇంజనీరింగ్ బీటెక్, ఎంటెక్‌తోపాటు, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు ఫీజులను పెంచుతూ ప్రభుత్వం బుధవారం మూడు జీవోలను జారీ చేసింది. ఫీజులను పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను వెంటనే వెనక్కి తీసుకోవాలని.. పెంచిన ఫీజులను తగ్గించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐ ఎస్ఎఫ్) విద్యార్థి సంఘాలతోపాటు తెలంగాణ స్కూల్ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్ చేశాయి. జీవోలను వెనక్కి తీసుకోకపోతే పోరాటం తప్పదని సంఘాల నేతలు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ ఫీజులను గత ఫీజుల కంటే భారీ పెంచి విద్యార్థులపై మోయలేని భారం మోపిందని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు విమర్శించారు. కరోనా తరువాత ఇప్పుడు ఫీజులను పెంచడంతో తమ పిల్లలను ఉన్నత విద్యను చదివించలేమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పెంచిన ఫీజుల జీవోలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజుల పెంపు ప్రైవేటు కాలేజీలకు కొమ్ముకాసేదిగా ఉందని మండిపడ్డారు. రాష్ట్రంలోని 159 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో టీఏఎఫ్ఆర్‌సీ సిఫారసులతో ప్రభుత్వం ఫీజులు పెంచడం సరికాదని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. కనీసం ఫీజులను సైతం రూ. 35,000 నుంచి రూ. 45,000లకు పెంచారని.. పెంచిన ఫీజులతో రాష్ట్రంలోని 40 కాలేజీల్లో ఫీజు రూ. లక్ష దాటిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజులను పెంచడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీవోలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా రాష్ట్రంలో కరోనా పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కాలేజీలకు ఖర్చులే లేవని.. కానీ ఇప్పుడు ఇంజనీరింగ్ కాలేజీలకు ఫీజులను ఎలా పెంచుతారని తెలంగాణ స్కూల్ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం జారీ చేసిన ఫీజుల పెంపు జీవోల మూలంగా పేద, మధ్యతరగతి కుటుంబాలపై పెనుభారం పడుతుందన్నారు. కనీస వసతులు లేకుండా.. ఉద్యోగులు, సిబ్బందికి కనీస వేతనాలు చెల్లించని కాలేజీలకు లక్షల రూపాయాల ఫీజులను ఎలా నిర్ణయిస్తారన్నారు. వెంటనే పెంచిన ఫీజుల జీవోలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

